జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 16 మే 2026 | సంపుటి: 19 | సంచిక: 69 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , జ్యేష్ఠ మాసము , తిథి: అష్టమి - 15:09:36 వరకు నక్షత్రంధనిశ్ఠ - 24:50:46 వరకు కరణంకౌలవ - 15:09:36 వరకు, తైతిల - 27:24:43 వరకు పక్షంకృష్ణ యోగంబ్రహ్మ - 26:07:47 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


### కేరళకు ముందస్తుగానే నైరుతి రాక

**26న కేరళ తీరాన్ని తాకుతాయన్న ఐఎండి**

న్యూఢిల్లీ,మే15(ప్రజాజ్యోతి): ఈయేడు రుతుపవనాలు కాస్తా ముందుగానే రానున్నాయి. ఈ మేరకు దేశ ప్రజలకు వాతావరణ విభాగం చల్లని కబురు వినిపించింది. దేశ వ్యవసాయ ఆధారిత ఆర్థికవ్యవస్థకు జీవనాడి అయిన నైరుతి రుతుపవనాలు మే 26న కేరళను తాకనున్నాయి. సాధారణంగా జూన్ 1 నాటికి రుతుపవనాలు


మిగతా1 2లో..

### తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు

**కేశవరావు ఛైర్మన్‌గా కమిటీ ఏర్పాటు**

హైదరాబాద్,మే15(ప్రజాజ్యోతి): ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను గుర్తించి, వారి సేవలు,త్యాగాలను గౌరవించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ శుక్రవారం జీఓ ఆర్టీ నం.679 జారీ చేసింది. ఉద్యమంలో

మిగతా 2లో..



# పెట్రో, డీజిల్ ధరల పెరుగుదల

లీటర్‌పై కనీసంగా రూ.3 పెంపు

**ధరలు పెంచుతూ ఆయిల్ కంపెనీల నిర్ణయం**

న్యూఢిల్లీ,మే15(ప్రజాజ్యోతి): ఊహించినట్లుగానే.. దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి. లీటరు పెట్రోల్‌పై సగటున రూ.3, డీజిల్‌పై రూ.3 పెంచుతూ ఆయిల్ కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి. పెరిగిన ధరలు శుక్రవారం ఉదయం 6 గంటల నుంచే అమల్లోకి వచ్చాయి. పశ్చిమాసియాలో కొనసాగుతోన్న సంక్షోభం నేపథ్యంలో..

మిగతా 12లో..

### ధరల పెంపుపై భగ్గుమన్న కాంగ్రెస్

ఇక సైకిలే దిక్కన్న అఖిలేశ్ యాదవ్

న్యూఢిల్లీ, మే15(ప్రజాజ్యోతి): దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలను లీటర్‌కు రూ.3 చొప్పున పెంచుతూ ఆయిల్ కంపెనీలు కీలక నిర్ణయం తీసుకోవడంపై ప్రతిపక్షాలు తీవ్రంగా తప్పుబట్టాయి. ఈ క్రమంలో ప్రధాని మోదీపై కాంగ్రెస్ ఘాటు విమర్శలు చేసింది. 'ద్రవ్యోల్బణ వ్యక్తి మోదీ. మరోసారి ప్రజలపై కొరడా ఝుళిపించారు' అంటూ కాంగ్రెస్ తన అధికారిక ఎక్స్ ఖాతా వేదికగా విమర్శలు

మిగతా 12లో..

# నేనే సీఎం

గాంధీ కుటుంబానికి దేశంపై విశ్వాసం ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ దగ్గర తనకు చాలా చొరవ ఉందని పేర్కొన్నారు.

- 2034 వరకు నేనే ముఖ్యమంత్రిని
- ఆ తరువాత జాతీయ రాజకీయాల్లోకి వెళతా
- రాహుల్‌ను ప్రధానిని చేయడమే లక్ష్యంగా పనిచేస్తా
- రాహుల్ తరవాత సెకండ్ ప్లేస్ ఆక్రమిస్తా
- సీఎం రేవంత్ రెడ్డి మరోమార్ సంచలన వ్యాఖ్యలు
- బండి సంజయ్ కుమారుడిని అప్పగించాలి
- నైతికత నిరూపణలకు ఇదే సమయం: రేవంత్



హైదరాబాద్,మే15(ప్రజాజ్యోతి): తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. 2034లో రాష్ట్రంలో కాంగ్రెస్‌ను గెలిపించి జాతీయ రాజకీయాల్లోకి వెళ్తానని చెప్పారు. అప్పటి వరకు తానే సీఎంగా ఉంటానన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే తన లక్ష్యమని చెప్పారు. జాతీయ రాజకీయాల్లోకి వెళ్లి రాహుల్ తర్వాతి స్థానంలో ఉంటానని వ్యాఖ్యానించారు. దేశంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడమే రాహుల్ గాంధీ లక్ష్యమన్నారు. ఆయనకు ప్రధాని కావాలనే కోరిక లేదని.. ఆ పదవికి పోటీ పడాలని తాను ఒప్పించానని రేవంత్ చెప్పారు. గాంధీ

మిగతా 2లో..

# నీట్ పరీక్ష కొత్త షెడ్యూల్ విడుదల

- జూన్ 21న ఎగ్జామ్ నిర్వహణ
- వివరాలు వెల్లడించిన ఎన్‌టిఎ
- వచ్చే ఏడాది నీట్ ఆన్‌లైన్ పరీక్ష
- లీకేజీని అరికట్టేందుకు చర్యలు

**కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్**



న్యూఢిల్లీ,మే15(ప్రజాజ్యోతి): ప్రశ్నపత్రం లీక్ ఆరోపణలతో రద్దయిన నీట్ యూజీ 2026 పరీక్షను మళ్లీ నిర్వహించేందుకు షెడ్యూల్ ఖరారైంది. జూన్ 21న, ఆదివారం ఈ పరీక్ష జరగనున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ శుక్రవారం వెల్లడించింది. ఈ మేరకు ఎన్‌టీఏ తమ ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. రీఎగ్జామ్‌కు సంబంధించి

మిగతా 12లో..

### ఆత్మహత్యలు కావు.. వ్యవస్థలు చేసిన హత్యలు

నీట్ విద్యార్థుల ఆత్మహత్యపై రాహుల్ ఆందోళన

ప్రభుత్వం ఎప్పుడు కళ్లు తెరుస్తుందని ప్రశ్న

న్యూఢిల్లీ,మే15(ప్రజాజ్యోతి): నీట్ పరీక్షల రద్దుతో ఆత్మహత్యలు చేసుకున్న విద్యార్థులవి వ్యవస్థలు చేసిన హత్యలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నీట్ పరీక్షలకు సంబంధించిన ఆత్మహత్య ఘటనలపై తీవ్ర ఆవేదన వ్యక్తం

మిగతా 12లో..

# తెలంగాణ క్యాన్సర్‌పై అట్లాస్

సిఎం రేవంత్‌కు అందించిన నోరి

**ఎంతో ఉపయుక్తమైన సమాచారమని సీఎం కితాబు**



హైదరాబాద్,మే15: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ నివాసంలో కలిసి క్యాన్సర్ అట్లాస్ ఆఫ్ తెలంగాణ ను అందజేసిన ప్రభుత్వ సలహాదారు , ప్రముఖ క్యాన్సర్ వైద్యనిపుణులు నోరి దత్రాత్రేడు.. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, సీఎంవో ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాస రాజు, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టియానా జెడ్ చోంగ్తూ . పాల్గొన్నారు. తెలంగాణలో క్యాన్సర్ వ్యాధిపై సమగ్ర నివేదికను అందజేసిన నోరి దత్తాత్రేయుడిని అభినందించిన ముఖ్యమంత్రి. క్యాన్సర్‌పై పోరాటంలో నోరి దత్తాత్రేయుడు రూపొందించిన అట్లాస్ ఎంతో ఉపయోగకరమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. క్యాన్సర్ అధికంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, వాటి కారణాలను అన్వేషించే అవకాశం ఈ నివేదిక ద్వారా లభిస్తుందన్నారు. నివేదికలో అందించిన డేటా ఆధారంగా క్యాన్సర్ అధికంగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక స్క్రీనింగ్ సెంటర్లు ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉంటుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.
హైదరాబాద్‌కే పరిమితం కాకుండా, క్యాన్సర్ బాధితులు అధికంగా ఉన్న ప్రాంతాల్లో కూడా ప్రత్యేక ఆస్పత్రులు ఏర్పాటు చేస్తామని అన్నారు.

# జహీరాబాద్‌లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్




**రూ.650 కోట్ల పెట్టుబడితో భారీ ఫుడ్ ఇండస్ట్రీ**

**దామోదరతో కలసి ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు**

**త్రీ ట్రిలియన్ ఎకానమీ లక్ష్యం అని వెల్లడి**

12 లో

### బండి భగీరథ ఫోక్సో కేసు

**సోషల్ మీడియాలో బాధిత బాలిక వివరాల ప్రచారం**


**గోప్యతకు భంగం కలిగించడంపై పోలీసుల కేసులు**

హైదరాబాద్,మే15(ప్రజాజ్యోతి): బండి భగీరథ్ పోక్సో కేసు మరో కీలక మలుపు తిరిగింది. ఈ కేసులో బాధిత బాలిక, ఆమె తల్లిదండ్రుల ఫోటోలు, వీడియోలు వైరల్ చేసిన సోషల్ మీడియా నిర్వాహకులపై కేసులు నమోదు చేశారు. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, యూట్యూబ్‌లోని కొన్ని ఛానళ్లు బాధిత కుటుంబం వివరాలు బహిర్గతమయ్యేలా ఫోటోలు, వీడియోలు ప్రసారం చేశాయి. ఇవి వైరల్‌గా మారడంతో

మిగతా 12లో..

### నీట్ పేపర్ లీక్ సూత్రధారి కులకర్ణి

ప్రొఫెసర్‌ను అరెస్ట్ చేసిన సీబీఐ



**న్యూఢిల్లీ,మే15(ప్రజాజ్యోతి):** నీట్ యూజీ 2026 పరీక్ష పేపర్ లీక్ ప్రధాన సూత్రధారిగా భావిస్తున్న ప్రొఫెసర్ పి.వి. కులకర్ణిని సీబీఐ అరెస్టు చేసింది. నిందితుడిని పుణెకు చెందిన రసాయన శాస్త్ర అధ్యాపకుడిగా గుర్తించిన అధికారులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) తరఫున పరీక్ష ప్రక్రియలో కొన్నేళ్లుగా కులకర్ణి పాల్గొంటున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రశ్నపత్రాలను పొందే అవకాశం అతనికి దొరికింది. ఏప్రిల్ చివరి వారంలో మరో నిందితురాలైన మనీషా వాఘ్మారే సహాయంతో

మిగతా 12లో..

### హైస్పీడ్ రైలు కారిడార్ ప్రాజెక్టులు

- రైల్వేశాఖతో కలసి ప్రతిపాదనలు సిద్ధం చేయండి
- అధికారులను ఆదేశించిన సీఎస్ రామకృష్ణారావు



హైదరాబాద్,మే15(ప్రజాజ్యోతి): హైదరాబాద్ కేంద్రంగా ప్రతిపాదిత హైస్పీడ్ రైలు కారిడార్ ప్రాజెక్టులపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమీక్షించారు. తెలంగాణ ప్రభుత్వం, కేంద్ర రైల్వే శాఖ భాగస్వామ్యంతో ప్రతిపాదనలు సిద్ధం

మిగతా 2లో..

# తెలంగాణలో ఇప్పట్లో ఎన్నికలు లేవు

సర్ ప్రక్రియను హడావిడిగా అమలు చేయడం తగదు

రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషన్‌కు పిసిసి వినతి

హైదరాబాద్,మే15(ప్రజాజ్యోతి): ఎస్ఐఆర్‌ను హడావిడిగా చేయాల్సిన అవసరం లేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. సర్ అంశంపై పీసీసీ బృదం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించింది. అనంతరం మహేశ్‌గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ వల్లే బెంగాల్‌లో రాజకీయ సమీకరణలు మారాయన్నారు. గెలవాల్సిన పార్టీలు ఓడిపోయాయి. తెలంగాణలో వచ్చే రెండేళ్లలో ఎలాంటి ఎన్నికలు లేవు. ఎస్ఐఆర్‌ను హడావిడిగా చేయాల్సిన అవసరం లేదు. ఆ ప్రక్రియను ఏడాదిన్నరపాటు జాగ్రత్తగా చేయాలని ఇసిని కోరామని వెల్లడించారు.జనగణన ప్రక్రియ ఇప్పటికే జరుగుతోంది. జనగణనతో పాటే ఎస్ఐఆర్ నిర్వహిస్తే సిబ్బందిపై ఒత్తిడి పెరుగుతుంది. ఎస్ఐఆర్‌లో ఓటు తొలగిస్తే దరఖాస్తు చేసుకునే గడువు 3 నెలలకు పెంచాలన్నారు. ప్రత్యక్షంగా 3-4 సార్లు బీఎల్‌వోలు ప్రతి ఇంటికీ వెళ్లి ఓటు తనిఖీ చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఈసీని కలిసిన వారిలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, చామల కిరణ్ కుమార్‌రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు ఉన్నారు.



### ప్రధాని పొదుపు సూత్రంలో సుప్రీం

**వారానికి రెండు రోజులు వర్చువల్ విచారణ**

న్యూఢిల్లీ,మే15(ప్రజాజ్యోతి): పశ్చిమాసియాలో సంక్షోభం కారణంగా ఇంధనం వాడకాన్ని తగ్గించుకోవాలని దేశ ప్రజలకు ప్రధాని మోదీ సూచించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో సుప్రీం కోర్టు కూడా పొదుపు చర్యలు చేపట్టింది. వారానికి రెండు రోజులు సోమ, శుక్రవారం పూర్తి స్థాయిలో వర్చువల్ విధానంలో విచారణ జరపాలని నిర్ణయించింది. అంతేకాదు, మంగళవారం నుంచి గురువారం వరకు హైబ్రిడ్ విధానంలో విచారణ చేపడతామని, కక్షిదారులు

మిగతా 12లో..

# సంపాదకీయం

## ట్రంప్ కుంపటితో ఆర్థిక రంగం కుదేలు !

ఇరాన్‌పై దాడితో ప్రపంచ దేశాలను ప్రమాదంలో పడేసిన ట్రంప్ ఇంకా మేల్కొనలేదు. తనవల్ల ప్రపంచం అతలాకుతలం అయ్యిందే అన్న కించిత్ చింతన కూడా కానరావడం లేదు. పైపచ్చు..ఇరాన్‌ను భూమండలం మీద లేకుండా చేస్తామని కూడా ప్రకటించారు. ఇరాన్ సంగతి ఎలా ఉన్నా...భారత్ లాంటి దేశాలు చమరు ధరలతో విలవిల్లాడుతున్నాయి. ఆర్థిక సంక్షోభం తప్పేట్లుగా లేదు. చమురు రవాణా ఆగిపోవడంతో పాటు, ముడి చమురు ధరలు పెరగడంతో నానాయాతన పడాల్సి వస్తోంది. తాజాగా భారత్‌లో పెట్రీ, డీజిల్ దలరు పెరిగాయి. ఈ పెరుగుదల ఒక్క ఇంధనంపైనే ఉండదు. ఇకనుంచి అన్నిరంగాల పై దీని ప్రభావం పడుతుంది. నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతాయి. విమానయాన రంగం ఇప్పటికే గగనకుసుమమైంది. ఇది మరింత ప్రమాదంలో పడనుంది. వెరసి సామాన్యుల బతుకులు భారం కానున్నాయి. పొదుపు మంత్రం ప్రకటించిన ప్రధాని మోడీ కాన్వాయ్‌లను తగ్గించారే తప్ప, అసలు పొందుపు విషయంలో మాట్లాడడం లేదు. దేశంలో ప్రజాప్రతినిధుల దుబారాను తగ్గించే ప్రయత్నాలపై ఎవ్వరు కూడా మాట్లాడడం లేదు. దీనికితో తోడు ఈ సంక్షోభం దృష్ట్యా ఐటి కంపెనీల్లో ఉద్యోగాల కోతలు మొదలయ్యాయి. రిక్రూట్‌మెంట్లు తగ్గాయి. ప్రధాని మోడీ ఇచ్చిన వర్క్‌ఫ్రమ్ హోమ్ విధానం అమలు సాధ్యమయ్యేలా కనిపించడం లేదు. కరోనా సమయంలో విధిలేక ఆఫీసులు మూసుకున్న ఐటి కంపెనీలు ఇప్పుడు ఉద్యోగులను వర్క్‌ఫ్రమ్ హోమ్‌కు పరిమితం చేయదల్చుకోలేదు. దేశంలో పెరుగుతున్న ఇంధన వినియోగాన్ని తగ్గించి, ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఒక కీలక ప్రతిపాదనను ముందుకు తీసుకువచ్చారు. ఉద్యోగులు వీలైనంత వరకు ఇంటి నుండే పని చేసే విధానాన్ని పాటించాలని ఆయన సూచించారు. ఈ నేపథ్యంలో, దేశీయ ఐటీ హబ్‌లలో ఒకటైన హైదరాబాద్‌పై ఈ నిర్ణయం ఎలాంటి ప్రభావం చూపుతుందనే అంశంపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. హైదరాబాద్ నగరంలో ప్రస్తుతం సుమారు 9 లక్షల మంది ఐటీ ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీరిలో మెజారిటీ ఉద్యోగులు తమ కార్యాలయాలకు చేరుకోవడానికి ప్రతిరోజూ సగటున 50 కిలోమీటర్ల మేర ప్రయాణిస్తున్నారు. ఈ సుదీర్ఘ ప్రయాణం వల్ల అటు ట్రాఫిక్ సమస్యలు పెరగడమే కాకుండా, భారీగా ఇంధనం ఖర్చవుతోంది. ప్రధాని సూచన మేరకు వర్క్ ఫ్రమ్ హోమ్ విధానాన్ని అమలు చేస్తే ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. హైదరాబాద్ ఐటీ రంగంలో ఈ విధానం వల్ల కలిగే ఆర్థిక ప్రయోజనాలపై ప్రాథమిక అంచనాలు వెలువడ్డాయి. నగరంలోని మొత్తం ఐటీ ఉద్యోగులలో కనీసం సగం మంది, అంటే సుమారు 4.5 లక్షల మంది వారానికి కేవలం మూడు రోజులు ఇంటి నుండి పని చేసినా అద్భుతమైన ఫలితాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇలా చేయడం వల్ల నెలకు దాదాపు 140 కోట్ల రూపాయల విలువైన ఇంధనం ఆదా అయ్యే అవకాశం ఉందని అంచనా. ఇది దేశీయ ఆర్థిక వ్యవస్థకు పెద్ద ఊరటనిస్తుందని భావిస్తున్నారు. ఇలా ఒక్కో నగరాన్ని తీసుకుంటే గణనీయమైన మార్పులు ఉంటాయని అంటున్నారు. కోవిడ్ సమయంలో వర్క్ ఫ్రమ్ హోమ్ విధానం విజయవంతంగా అమలు జరిగినప్పటికీ, ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఐటీ కంపెనీలు ఈ విషయంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నాయి. పెద్ద కంపెనీలు ప్రభుత్వ నిర్ణయం కోసం వేచి చూస్తుండగా, కొన్ని చిన్న స్థాయి సంస్థలు మాత్రం ఈ విధానం వల్ల తమ ఉత్పాదకత దెబ్బతింటుందని లేదా ఇతర నష్టాలు వస్తాయని ఆందోళన చెందుతున్నాయి. ప్రభుత్వం నుండి స్పష్టమైన మార్గదర్శకాలు వస్తే తప్ప ఈ విషయంలో క్లారిటీ వచ్చేలా లేదు. కేవలం వర్క్ ఫ్రమ్ హోమ్ మాత్రమే కాకుండా, పెట్రోల్ , డీజిల్ వాహనాల స్థానంలో ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించడం కూడా అత్యవసరమని నిపుణులు సూచిస్తున్నారు. ఇంటి నుండే పని చేయడం వల్ల ఇంధన దిగుమతులు తగ్గి, అంతర్జాతీయ మార్కెట్‌లో భారత రూపాయి విలువ పెరగడానికి తోడ్పడుతుందని వారు అభిప్రాయపడుతున్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు దేశ ఆర్థిక భవిష్యత్తుకు ఈ 'వర్క్ ఫ్రమ్ హోమ్' విధానం ఒక కీలక మలుపు కానుంది. ఇకపోతే ఆర్థిక సంక్షోభం కారణంగా అనేక ఐటి కంపెనీలు కుదింపు మోజులో పడ్డాయి. ఎడాపెడా ఉద్యోగులను తొలగిస్తున్నాయి. గత నెలలో ప్రపంచవ్యాప్తంగా 30,000 మంది ఉద్యోగులను తొలగించిన అంతర్జాతీయ టెక్నాలజీ కంపెనీ ఒరాకిల్.. తాజాగా మరో షాకిచ్చింది. నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) వంటి పలు ప్రముఖ ఇంజనీరింగ్ కాలేజీల్లో క్యాంపస్ ప్లేస్‌మెంట్ ప్రక్రియ ద్వారా విద్యార్థులకు జారీ చేసిన జాబ్ ఆఫర్ లెటర్లను, ప్రీ-ప్లేస్‌మెంట్ ఆఫర్ల (పీపీఓ)ను కంపెనీ రద్దు చేసింది. ఒరాకిల్ తాజా నిర్ణయంతో ప్రభావితమైన కాలేజీల్లో ఎన్ఐటీ వరంగల్, వీఎన్ఐటీ నాగ్‌పూర్, ఐఐటీ హైదరాబాద్, ఐఐటీ రూర్కీ, ఐఐటీ బీహెచ్‌యూ కూడా ఉన్నాయి. ఆఫర్ లెటర్ల రద్దు విషయాన్ని కంపెనీ ఈ వారంలోనే విద్యార్థులకు వెల్లడించింది. దాంతో వారు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. ఎందుకంటే, చాలావరకు ఇంజనీరింగ్ కాలేజీలు ప్రాంగణ నియామకాల విషయంలో ఒక విద్యార్థి- ఒక ఉద్యోగం విధానాన్ని అనుసరిస్తున్నాయి. అంటే, క్యాంపస్ రిక్రూట్‌మెంట్ ప్రక్రియలో ఒక కంపెనీ నుంచి జాబ్ ఆఫర్ అందుకున్న విద్యార్థికి ఇతర కంపెనీల ఆఫర్లను దక్కించుకునే అవకాశం ఉండదు. దాంతో ఒరాకిల్ ఆఫర్ కోల్పోయిన వారిప్పుడు కొత్త ఉద్యోగం కోసం అన్వేషించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అమెరికన్ టెక్నాలజీ దిగ్గజాల్లో ఒకటైన సిస్కో కూడా భారీగా ఉద్యోగాల కోతకు సిద్ధమైంది. వ్యాపార పునర్వ్యవస్థీకరణలో భాగంగా సిబ్బంది సంఖ్యను దాదాపు 4,000 మేర తగ్గించుకునే ఆలోచనలో ఉన్నట్లు సంస్థ ప్రకటించింది. ఈ విషయాన్ని ప్రభావిత సిబ్బందికి నేరుగా తెలియజేయడం జరుగుతుందని కంపెనీ పేర్కొంది. సిస్కో కూడా తన పెట్టుబడులను కృత్రిమ మేధ (ఏఐ)తో పాటు వేగంగా వృద్ధి చెందుతున్న ఇతర విభాగాల వైపు పెట్టుబడులను మళ్లించే ప్రయత్నాల్లో ఉంది. మైక్రోసాఫ్ట్‌పరమైన వృత్తి నిపుణుల సోషల్ నెట్‌వర్కింగ్ ఎ÷-లాట్‌ఫామ్ లింక్డ్‌ఇన్ సైతం ఉద్యోగులను తగ్గించుకునే ప్రయత్నాల్లో ఉన్నట్లు తెలిసింది. వృద్ధి చెందుతున్న విభాగాలపై దృష్టిపెట్టేందుకు సిబ్బంది పునర్వ్యవస్థీకరించాలను కుంటున్న కంపెనీ.. అందులో భాగంగా 5 శాతం ఉద్యోగాలకు కోత పెట్టాలనుకుంటోందని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. లింక్డ్‌ఇన్‌లో ప్రపంచవ్యాప్తంగా 17,500 ఉద్యోగులు పనిచేస్తున్నారు. మొత్తంగా ట్రంప్ పెట్టిన కుంపటి ఇప్పట్లో చల్లారేలా లేదు. ప్రపంచ ఆర్థిక స్థితిని ఎంతగా దిగజారుస్తుందో ఇప్పుడే చెప్పలేం. భారత్ ఆర్థిక వ్యవస్థపై మాత్రం తీవ్ర ప్రభావం పడడం ఖాయమని చెప్పవచ్చు.

## హైస్పీడ్ రైలు కారిడార్ ప్రాజెక్టులు

మొదటిపేజీ తరువాయి..

చేయాలని సి.ఎస్ అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టు రిపోర్టులు, ప్రాజెక్టు అమలులో అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో కలసి పనిచేయాలని, ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ, కనెక్టివిటీ, మౌలిక వసతుల అభివృద్ధి, ఇతర అంశాలపై తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. హైదరాబాద్ నుండి ముంబై, చెన్నై, బెంగళూరు ప్రధాన నగరాలకు అనుసంధానించే హై స్పీడ్ రైల్ ప్రాజెక్టు వలన తెలంగాణ రైజింగ్ 2047 ఎకనామిక్ గ్రోత్ కారిడార్ గా అభివృద్ధి చెందే అవకాశం ఉందని సి.ఎస్ పేర్కొన్నారు. దేశంలో వేగవంతమైన రవాణా వ్యవస్థకు హై స్పీడ్ రైలు ప్రాజెక్టు నిలుస్తుందని, ప్రజల భవిష్యత్ అవసరాలకు, పారిశ్రామిక, ఐటి, పర్యాటక రంగాలలో అభివృద్ధికి ఈ ప్రాజెక్ట్ ఉపకరిస్తుందని సి.ఎస్ తెలిపారు. హైదరాబాద్, పూనే,ముంబై హై స్పీడ్ రైల్ మార్గానికి సంబంధించి డి.పి.ఆర్ సిద్ధం అయ్యిందని రైల్వే అధికారులు తెలిపారు. సూమారు 671 కి. మీటర్ల మార్గానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని, తెలంగాణ రాష్ట్రంలో 93 కి. మీటర్ల మేరకు భూసేకరణ అవసరం ఉంటుందని, అదేవిధంగా హైదరాబాద్ - బెంగళూరు కారిడార్, హైదరాబాద్- చెన్నై కారిడార్ లో సూమారు 123 కి.మీటర్ల నిడివిలో భూసేకరణ అవసరమని, కోకాపేట, శంషాబాద్ ప్రాంతాలలో రైల్వే డిపోలకు కొంత భూసేకరణ చేయాలని అధికారులు పేర్కొన్నారు. వీటికి సంబంధించి రోడ్లు, భవనాల శాఖ, హెచ్.యం.డి.ఎ, జీఎంఆర్ ఎయిర్ పోర్టు అధికారులు కేంద్ర రైల్వే ప్రాజెక్టు అధికారులతో సమన్వయం చేసుకొని హై స్పీడ్ రైలు ప్రాజెక్ట్ కు సహకరించాలని సి.ఎస్ అన్నారు. ఈ సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు వికాస్ రాజ్, నవీన్ మిట్టల్, ఊఓఆం మెట్రోపాలిటన్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, కేంద్ర రైల్వే శాఖ అధికారులు, జీఎంఆర్ ఎయిర్ పోర్టు అధికారులు పాల్గొన్నారు.

# నేనే సీఎం




మొదటిపేజీ తరువాయి..

తన లక్ష్యమని చెప్పారు. జాతీయ రాజకీయాల్లోకి వెళ్లి రాహుల్ తర్వాతి స్థానంలో ఉంటానని వ్యాఖ్యానించారు. దేశంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడమే రాహుల్ గాంధీ లక్ష్యమన్నారు. ఆయనకు ప్రధాని కావాలనే కోరిక లేదని.. ఆ పదవికి పోటీ పడాలని తాను ఒప్పించానని రేవంత్ చెప్పారు. గాంధీ కుటుంబానికి దేశం పట్ల విశ్వాసం ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తనకు చాలా చొరవ ఉందని పేర్కొన్నారు. తన గీత తాను దాటనని స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్ వేదికగా సీఎం మాట్లాడారు. టీడీపీలో పదేళ్లు పనిచేశానని.. సీఎం చంద్రబాబు ఇప్పటికి తనను గౌరవిస్తారని ప్రస్తావించారు. పార్టీని వదిలిపెట్టిన తర్వాత నాయకుల మధ్య మంచి సంబంధాలు ఉండటం చాలా అరుదని తెలిపారు.. పార్టీని వదిలిపెట్టే సమయంలో విజయవాడకు వెళ్లి చంద్రబాబుకు చెప్పి వచ్చానని గుర్తుచేశారు.. కాంగ్రెస్‌ను దేశంలో అధికారంలోకి తేవాలని రాహుల్ గాంధీకి లక్ష్యం ఉందని...కాని ప్రధాని కావాలన్న లక్ష్యం లేదని స్పష్ట చేశారు. వికారాబాద్‌లో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో ప్రధాని పదవి తీసుకోవాలని తానే రాహుల్ గాంధీకి చెప్పి ఒప్పించానని ప్రస్తావించారు. ఇప్పుడు జనం స్విగ్గి పాలిటిక్స్ కోరుకుంటున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఇండియా కూటమి నుంచి ప్రధాని అభ్యర్థి రాహుల్ గాంధీనే అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ముందు ప్రకటించి తర్వాత ఇండియా కూటమిని ఒప్పిస్తామని తెలిపారు. ఇండియా కూటమి తరుపున ఒక పాలసీ డాక్యుమెంటును తీసుకువచ్చి ప్రజలను తీర్పు ఇవ్వమని కోరతామని అన్నారు. 2024 నుంచి 2034 వరకు కాంగ్రెస్‌కు అధికారం ఇస్తారని చెప్పుకొచ్చారు.. 2034 వరకు తాను తెలంగాణలోనే ఉంటానని.. ఈ ప్రజల కోసమే పనిచేస్తానని తెలిపారు. పదిశాతం జీడీపీని తెలంగాణ దేశానికి ఇచ్చేలా పనిచేస్తానని స్పష్టం చేశారు. 2034 వరకు తానే ముఖ్యమంత్రినని చెప్పుకొచ్చారు. 2034 తర్వాత తాను ముఖ్యమంత్రిగా ఉండనని.. తర్వాత తరానికి అవకాశం ఇస్తానని తెలిపారు. దేశానికి కూడా సేవలందిస్తా అని.. తన అనుభవాన్ని దేశం కోసం పంచుతానని చెప్పుకొచ్చారు. రాహుల్ గాంధీని ప్రధానిని చేసిన తర్వాత.. ఆయన ఏ బాధ్యతలు అప్పగించిన తీసుకుంటానని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.పోక్సో కేసు నిందితుడు బండి భగీరథ్ పారిపోవడం తప్పు అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ నైతిక బాధ్యత తీసుకుని కుమారుడిని అప్పగించాలని.. అలా చేస్తే ఆయన గౌరవం పెరుగుతుందని తెలిపారు. ఎలాంటి కేసులనైనా ధైర్యంగా ఎదుర్కోవాలని.. పారిపోతే సమస్యలకు పరిష్కారం దొరకదని చెప్పారు. బండి సంజయ్ కింది నుంచి కష్టపడి పైస్థాయికి వచ్చారని.. కుమారుడి కారణంగా ఆయనకు తలవంపులు వచ్చాయని సీఎం అన్నారు. తప్పయినా.. ఒప్పయినా ఆయన నిలబడి సమాధానం చెప్పాలన్నారు. తక్షణమే కుమారుడిని పీఎస్‌లో అప్పగించాలని రేవంత్‌రెడ్డి సూచించారు. ఈ కేసులో ఎవరిది తప్పనే విషయాన్ని విచారణ అధికారులు తేలుస్తారన్నారు.

## పెట్రో ధరల పెంపు అనివార్యం

### కాంగ్రెస్, బిఆర్ఎస్‌లవి పనీపాటలేని విమర్శలు మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్,మే15(ప్రజాజ్యోతి): పెట్రోల్, డీజిల్ ధరల పెంపును అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు రాజకీయంగా వాడుకొంటున్నాయని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఈ రెండు పార్టీలకు పనీపాట లేదని.. అందువల్లే ఈ తరహా ఆరోపణలు చేస్తున్నాయంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దయచేసి ఆ యా పార్టీల నేతల మాటలు విని మోసపోవద్దంటూ ప్రజలకు స్పష్టం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో పెట్రోల్, డీజిల్ ధరలు పెంపుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. దేశవ్యాప్తంగా పెట్రోలు ధరలు పెరిగాయన్నారు. ఈ పెంచిన ధరలు శుక్రవారం ఉదయం నుంచి అమల్లోకి వచ్చాయని చెప్పారు. అమెరికా, ఇరాన్ యుద్ధ ప్రభావంతోనే పెట్రోల్, డీజిల్ ధరలు పెంపు అనివార్య మైందన్నారు. అంతేకానీ ఇది ప్రజల మీద భారం వేసేందుకు కాదన్నారు. క్రూడాయిల్ దిగుమతికి భారీగా ఖర్చు అవుతుందని వివరించారు. అందుకోసమే కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందని ఆయన వివరించారు. అంతర్జాతీయ స్థాయిలో అమెరికా, జర్మనీ, జపాన్ తదితర దేశాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సోదాహరణగా వివరించారు. పెట్రోల్, డీజిల్ లీటర్ ధరలు రూ.3కు పైగా పెంచుతూ ఆయిల్ కంపెనీలు నిర్ణయం తీసుకున్నాయి. వీటి ధరలు పెంచడం వల్ల ప్రజలపై అదనపు భారం పడుతుందంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు విమర్శలు గుప్పిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పైవిధంగా స్పందించారు.



## కేరళకు ముందస్తుగానే నైరుతి రాక

మొదటిపేజీ తరువాయి..

పలకరిస్తుంటాయి. కానీ ఈసారి ఐదు రోజుల ముందే కేరళను తాకే అవకాశం ఉన్నట్లు ఐఎండీ శుక్రవారం వెల్లడించింది. భారత ఆహార భద్రత, ఆర్థిక స్థిరత్వంలో నైరుతి రుతు పవనాలు కీలక పాత్ర పోషిస్తాయి. అయితే ఈసారి ఎల్‌నినో భయాలు ఉన్నాయి. తూర్పు, మధ్య పసిఫిక్ మహా సముద్రం ఉపరితల ఉష్ణోగ్రతల్లో మార్పుల నేపథ్యంలో ఎల్‌నినో ప్రారంభమైందని ఇప్పటికే ఇన్‌కాయిస్ ప్రకటించింది. ఈ ఏడాది ఏప్రిల్ వరకు తటస్థ పరిస్థితులు ఉండగా తాజాగా ఎల్‌నినోగా మారిందని వెల్లడించింది. ప్రస్తుత మే నుంచి 2027 జనవరి వరకు ఈ పరిస్థితులు కొనసాగుతాయని తెలిపింది. రుతుపవనాలు మొదటి దశలో అంటే జూన్ నుంచి జులై ప్రారంభంలో స్థిరమైన వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ సంస్థలు అంచనా వేశాయి. అయితే ఆగస్టు, సెప్టెంబర్‌లలో ఎల్‌నినో బలపడి, దేశవ్యాప్తంగా వర్షపాతంపై ప్రభావం చూపొచ్చని పేర్కొన్నాయి.

## తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు

మొదటిపేజీ తరువాయి..

కొందరు ప్రాణత్యాగం చేయగా, మరికొందరు శారీరక వైకల్యానికి గురయ్యారు. పలువురిపై కేసులు నమోదై జైలు జీవితం గడిపిన నేపథ్యంలో, వారి సేవలను అధికారికంగా గుర్తించాలనే చాలాకాలంగా ఉన్న డిమాండ్‌పై ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. కమిటీకి ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె. కేశవరావు చైర్మన్‌గా వ్యవహరించనున్నారు. సభ్యులుగా మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, ఎమ్మెల్సీ విప్ అద్దంకి దయాకర్, మాజీ ఎమ్మెల్సీ ఎస్. రాములు నాయక్, మోతె శోభన్ రెడ్డి నియమితులయ్యారు. సాధారణ పరిపాలన శాఖ పొలిటికల్ సెక్రటరీ ఈ కమిటీకి కన్వీనర్‌గా ఉంటారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించేందుకు ముందుగా స్పష్టమైన ప్రమాణాలను రూపొందించడం ఈ కమిటీ ప్రధాన బాధ్యత. ఆ ప్రమాణాల ఆధారంగా ఉద్యమకారుల జాబితాను సిద్ధం చేస్తుంది. అనంతరం వారికి ఎలాంటి గుర్తింపు, గౌరవం, సౌకర్యాలు కల్పించాలనే అంశాలపై ప్రభుత్వానికి సిఫారసులు చేస్తుంది. కమిటీ అవసరమైతే అధికారులను పిలిపించుకోవచ్చు. సమాచారం సేకరించవచ్చు. సమావేశాలు నిర్వహించవచ్చు. అవసరమైన ఇతర వ్యక్తులు, అధికారులను కూడా సంప్రదించవచ్చు. కమిటీ తన నివేదికను ప్రభుత్వానికి వీలైనంత త్వరగా సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు, కార్యదర్శులు కమిటీకి అవసరమైన సహకారం అందించాలని ప్రభుత్వం ఆదేశించింది.



# పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ పూర్తి చేయాల్సిందే

### ఆందోళనలకు సిద్ధం అవుతున్న బిఆర్ఎస్ నేతలు

### నర్లపూర్ నుంచి ఉదండాపూర్ వరకు పాదయాత్ర

### బీఆర్ఎస్ మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్

మహబూబ్‌నగర్,మే15(ప్రజాజ్యోతి): పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బీఆర్ఎస్ నాయకులు పాదయాత్రకు సిద్ధమవుతున్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి రైతాంగాన్ని, జిల్లా ప్రజలను ఆదుకోవాలనే సంకల్పంతో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ నివాసంలో శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. మహబూబ్ నగర్ జిల్లా అత్యధికంగా వలస పోయిన జిల్లా. సాగునీరు ఇస్తే వలసలు తగ్గుతాయాని భావించి బీఆర్ఎస్ హయాంలో పాలమూరు ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి 90 శాతం పనులు పూర్తి చేశాం. పది శాతం పనులు పూర్తి చేస్తే రైతులకు సాగునీరు అందుతుంది. కానీ ఇప్పటికి మోటార్లు ఆన్ చేయడం లేదు. పాలమూరు ప్రాజెక్ట్ పూర్తి చేయాలని నర్లపూర్ నుంచి ఉదండాపూర్ వరకు పాదయాత్ర చేసి ప్రభుత్వం మెడలు వంచుతామని వెల్లడించారు. కేసీఆర్‌ను కలిసి పాదయాత్ర పై చర్చించి కార్యాచరణ ప్రకటిస్తామని, జూన్ నెలలోనే పాదయాత్ర ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు నరేందర్ రెడ్డి, చిట్టెం రామ్మోహన్ రెడ్డి, అంజయ్య యాదవ్, మర్రి జనార్ధన్ రెడ్డి, బీరం హర్షవర్ధన్ రెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి, బీఅర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్, ఎమ్మెల్సీలు నవీన్ కుమార్ రెడ్డి, వాణి దేవి, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు ఆంజనేయులు గౌడ్, వాల్యా నాయక్, వెంకటేశ్వర్ రెడ్డి, ఇంతియాజ్, బీఆర్ఎస్ గద్వాల ఇన్‌ఛార్జ్ హనుమంతు నాయుడు తదితరులు పాల్గొన్నారు.పాలమూరు వ్యక్తి ముఖ్యమంత్రి అయి జిల్లాకు ఏమైనా చేస్తారని ఎక్కువ మంది ఓట్లు వేశారు. కానీ ఇప్పుడు పాశ్చాతాపం పడుతున్నారని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. పాలమూరు ప్రాజెక్ట్ ద్వారా ఉమ్మడి జిల్లాలో 10 లక్షల ఎకరాలకు సాగునిరు ఇచ్చే అవకాశం ఉందని వివరించారు. ప్రాజెక్ట్ ను సందర్శించి పనులు పూర్తి చేసేందుకు పాలకులు దృష్టి పెట్టాలని సూచించారు. కాళేశ్వరం మీద తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. జిల్లా మంత్రులకు ప్రాజెక్ట్‌లపై అవగాహన లేదని దుయ్యబట్టారు. పాలమూరు ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి సమీక్షా చేయాలని, ప్రతిపక్ష పార్టీ నాయకుల అభిప్రాయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. వడ్లు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధి చూపడం లేదని విమర్శించారు. ÷-రభుత్వం వ్యవసాయ రంగాన్ని విస్మరించిందని, ప్రాజెక్టులను పూర్తి చేయలేదు. పండించిన పంట కొనుగోలు చేసేందుకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ఆరోపించారు. పాలమూరు ప్రాజెక్ట్ మీద కనీసం రివ్యూ చేయకపోవడం దురదృష్టకరమని అన్నారు. కాంగ్రెస్ నాయకులు కేసులు వేసి ప్రాజెక్ట్ ఆపాలని చూసినా 90 శాతం పనులు పూర్తి చేసి ఒక పంపును కేసీఆర్ ప్రారంభించారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ తిరిగి అధికారం లోకి వచ్చి ఉంటే 5 నెలల్లోనే పాలమూరును పూర్తి చేసే వాళ్లమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసి ఉంటే రిజర్వాయర్లు నింపుకునేందుకు అవకాశం ఉండేదని, పాలమూరు ప్రాజెక్ట్ పనులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకువస్తామని అన్నారు.




తెలంగాణ ప్రభుత్వం
రెవెన్యూ శాఖ

జిల్లా కలెక్టర్ కార్యాలయము, ఆదిలాబాద్

ఫారం-VII
(పబ్లికేషన్ ఆఫ్ డిక్లరేషన్)

(భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం-2013 (కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 19(1) మరియు రాష్ట్ర రూల్ 25(1) అనుసరించి)

కలెక్టర్ ఫైల్ నెం. జి1/491/2022 తేది: .05.2026
ఆర్డీఓ ఫైల్ నెం. B/64/2022 తేది: .05.2026

ఈ దిగువ నిర్దిష్ట పరిచిన ఆదిలాబాద్ జిల్లా, ఆదిలాబాద్ (అర్బన్) మండలములోని భుక్తాపూర్ (ఆదిలాబాద్ సిటీ) గ్రామములోని పట్టా భూమి/ప్రభుత్వము భూమి (PP) మొత్తం విస్తీర్ణము (108) Sq.yards లో గల నివాస గృహములు/రేకుల షెడ్లు (ఇండ్లు) ప్రజా ప్రయోజనం నిమిత్తం అనగా రైల్వే అండర్ బ్రిడ్జ్ (RUB) నిర్మాణము నిమిత్తం దిగువ చూపిన భూమి అవసరమైయున్నదని భావించినందున సెక్షన్ 6(2) క్రింద (చట్టం 30/2013)లో పేర్కొనిన ప్రకారం రోడ్లు మరియు భవనాల శాఖ ప్రాజెక్టుకు సామాజిక ప్రభావం అధ్యయన నివేదిక అవసరం ఉన్నందువలన అనుబంధంలో పేర్కొనిన భూములకై నోటీసు జారీ చేయనైనది.

ఇట్టి రైల్వే అండర్ బ్రిడ్జ్ (RUB) నిర్మాణము, రోడ్లు మరియు భవనాల శాఖ ప్రాజెక్టు ప్రభుత్వ ఉత్తర్వులు నెం. 62 ట్రాన్స్ పోర్ట్ రోడ్స్ మరియు బిల్డింగ్స్ (R-II) డిపార్ట్‌మెంట్ తేది: 14.05.2018 ననుసరించి భూసేకరణ పునరుపాధి పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 చాప్టర్-II మరియు-III పరిధి నుండి మినహాయింపు ఇవ్వబడినది.

కావున ఆదిలాబాద్ జిల్లా ఆదిలాబాద్ (అర్బన్) మండలములోని భుక్తాపూర్ మరియు భట్టి సావర్గామ్ (ఆదిలాబాద్ సిటీ) గ్రామములోని పట్టా భూమి/ప్రభుత్వము భూమి యొక్క మొత్తం (108 Sq.yards)లో గల నివాస గృహములు రేకుల షెడ్స్ (ఇండ్లు) ఈ క్రింది అనుబంధంలో చూపిన వానిని పైన చూపిన రైల్వే బ్రిడ్జ్ (RUB) నిర్మాణము నిమిత్తమునకు అవసరమైనందున భూమిని సేకరించుటకు ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది.

షెడ్యూలు

గ్రామము : భుక్తాపూర్ మండలం : ఆదిలాబాద్(U) జిల్లా : ఆదిలాబాద్

| క్రమ సంఖ్య | సర్వే నెం | విస్తీర్ణం | భూమి రకము పట్టా/ ప్రభుత్వం | రెవెన్యూ రికార్డు రికార్డు భూయ మాని | ఇల్లు యాజమాని పేరు/ తండ్రి పేరు | ఇల్లు విస్తీర్ణం స్క్వేర్ యార్డ్ | ఇల్లు నెం/ ప్లాట్ నెం | భవనము నిర్మాణ పద్ధతి | పూర్తిగా/ పాక్షికము /ఇతర ములు | చెట్లు/ బోర్‌వెల్ /పైప్‌లైన్ ఇతర ములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 |
| 1. భుక్తాపూర్ గ్రామము ఆదిలాబాద్ (U) మండలము (రైల్వే బ్రిడ్జ్ RUB) | | | | | | | | | | |
| 1 | | | | | జీనత్ కౌసర్ భర్త: సయ్యద్ ముజాహిద్ అలీ | 25 | 4-4-120/3 /C/29 | Tin Shed | Fully | లేదు |
| 2 | 31/1/1/2 | 0.02 | ప్రభుత్వం భూమి (PP) | రేకుల షెడ్స్ (టిల) | సయ్యద్ వాజీద్ అలీ జాకీర్ అలీ తండ్రి: దౌలత్ | 33 | 4-4-120/3/ C/29/1 | Tin Shed CC-GF | Fully | లేదు |
| 3 | | | | | తసలీం బేగమ్ భర్త: సయ్యద్ జాకీర్ అలీ | 25 | 4-4-120/3/ C/29/2 | Tin Shed | Fully | లేదు |
| 4 | | | | | రూహ్ అన జీనత్ భర్త: సయ్యద్ అన్వర్ అలీ | 25 | 4-4-120/3/ C/29/3 | Tin Shed | Fully | లేదు |
| మొత్తము | 0.02 గుంటలు | | | | 108 స్క్వేర్ యార్డ్స్ | | | | | |

సెక్షన్ 15 (కేంద్ర చట్టం 30/2013) క్రింద భూసేకరణ పై వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన పిదప ఇట్టి ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది. ఆదిలాబాద్ జిల్లా ఆదిలాబాద్ (అర్బన్) మండలములోని భుక్తాపూర్ (ఆదిలాబాద్ సిటీ) గ్రామములోని పట్టా భూమి/ప్రభుత్వము భూమి యొక్క మొత్తము (108Sq.yards)లో గల నివాస గృహములు రేకుల షెడ్స్ (ఇండ్లు) గుర్తించనైనది.

పైన చూపిన భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైన పని దినములలో మరియు కార్యాలయము పని వేళలలో జిల్లా కలెక్టరు ఆదిలాబాదు/రాజస్వ మండల రెవెన్యూ అధికారి ఆదిలాబాద్ గారి కార్యాలయములో పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

సం/- రాజస్వ మండలాధికారి మరియు భూసేకరణ అధికారి, ఆదిలాబాద్
సం/- అదనపు కలెక్టర్, ఆదిలాబాద్
సం/- జిల్లా కలెక్టర్, ఆదిలాబాద్

DIPR RO.NO:195/LA/PP/Advt/Pub/2026-27

## రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని వెంట వెంటనే గోదాములకు చేర్చాలి

– జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే 15, (ప్రజాజ్యోతి) :** రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని వెంట వెంటనే గోదాములకు తరలించి భద్రపరచాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సారంగాపూర్ మండలంలోని చించోలి (బి) గ్రామంలో గల గోదామును పరిశీలించారు. ధాన్యం అన్లోడ్ అవుతున్న తీరును చూశారు. అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఇప్పటివరకు గోదాములో నిల్వచేసిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. తగినంత మంది హమాలీలతో అన్లోడింగ్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేసి, లారీలను వేగవంతంగా ఖాళీ చేయాలన్నారు. అన్లోడింగ్ పూర్తయిన వెంటనే లారీలు తిరిగి కొనుగోలు కేంద్రాలకు తిరిగి పంపాలని తెలిపారు. ఎక్కడ కూడా కొనుగోలు కేంద్రాలలో తూకం వేసిన ధాన్యం నిల్వ ఉండరాదని అన్నారు. ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని తెలిపారు. ఈ గోదాము పరిశీలన ప్రక్రియలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌరసరఫరాల అధికారులు రాజేందర్, సుధాకర్ తహసిల్దార్ విజయ కాంతారావు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గుడిహత్నూర్ ప్రభుత్వ కళాశాల..

గ్రంథాలయానికి పుస్తకాల విరాళం



**గుడుహత్నూర్ మే 15, (ప్రజా జ్యోతి) :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా తెలంగా ణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వ హిస్తున్న విద్యా వారోత్స వాల నేపథ్యంలో 5వ రోజు శుక్రవారం "గ్రంథాలయాల ప్రోత్సాహం – గ్రంథాలయాలు : జ్ఞాన హృద యాలు" కార్యక్ర మాన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాల గుడి హత్నూర్‌లో ఘనంగా నిర్వహించారు. ప్రముఖ కవి, రచయిత, విశ్రాంత ఎంపీడీవో చట్ల గజ్జరామ్ రచించిన కిశోర గాంధీయం, కౌమారామృత శతకం పుస్తకాలను తెలంగా ణ గెజిటెడ్ జూనియర్ లెక్చ రర్స్ అసోసియేషన్ ఆదిలా బాద్ జిల్లా అధ్యక్షులు, ప్రభు త్వ జూనియర్ కళాశాల గుడి హత్నూర్ ఆంగ్ల అధ్యాప కులు చట్ల ప్రవీణ్ కుమార్ తరుపున కళాశాల గ్రంథాల యానికి ఉచితంగా అందజే శారు. ఈ సందర్భంగా అధ్యా పకులు చట్ల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, కిశోర గాంధీ యం, కౌమారామృత శతకం వంటి గ్రంథాలు విద్యార్థుల్లో నైతిక విలువలు, వ్యక్తిత్వ వికాసం, సమాజంపై అవగా హన పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. పుస్తక పఠనం ద్వారా విద్యార్థులు విజ్ఞానా న్ని విస్తరించుకోవడంతో పాటు మంచి భావజాలాన్ని అలవరు చుకోవచ్చని ఆయన అన్నారు. పుస్తకాల విరాళా న్ని అభినందిస్తూ, గ్రంథాలయాల అభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని కళాశాల ప్రిన్సిపాల్ దెబ్బడి శ్రీనివాస్ అభిప్రా య పడ్డారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మంత్రి రాజే శ్వర్, గైక్వాడ్ జ్ఞానేశ్వర్, గ్రంథపాలకులు నాగరాజు, కార్యాలయ సిబ్బంది రవి కుమార్ తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## సైకిల్ యాత్ర చేపట్టిన సాయిరాంకు - ఎమ్మెల్యే సన్మానం





**నేరడిగొండ మే 15 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలో ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను చూసి చలించి, తిరిగి కేసీఆర్ ప్రభుత్వం రావాలని ఆకాంక్షిస్తూ ఆదిలాబాద్ నుండి హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ వరకు సైకిల్ యాత్ర చేపట్టిన ఓరగంటి సాయిరాంను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఘనంగా సన్మానించారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సాయిరాంను ప్రత్యేకంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే, ఆయన చేసిన సాహసోపేత యాత్రను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. ప్రస్తుత ప్రభుత్వ పాలనలో ఆటో కార్మికుల బతుకులు ఛిద్రమవుతున్నాయని, వారి గోడును వినిపించేందుకు సాయిరాం ఆదిలాబాద్ నుండి హైదరాబాద్ వరకు సైకిల్ యాత్ర చేపట్టడం అభినందనీయమని కొనియాడారు. ఆటో కార్మికుల సంక్షేమం కోసం సాయిరాం చూపిస్తున్న పట్టుదల, వారి పట్ల ఆయనకున్న అంకితభావం స్ఫూర్తిదాయకమని పేర్కొంటూ, సాయిరాంను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వికసించిన మే' పుష్పం



**జన్నారం, మే 15 (ప్రజాజ్యోతి) :** ప్రతి వేసవిలో వచ్చే మే నెలలో వికసించడం మే పుష్పం ప్రత్యేకత. జన్నారం మండలం పొనకల్ పంచాయతీలోని అక్క పెల్లిగూడ లో గాజుల లింగన్న గౌడ్ ఇంటి ఆవరణలో వికసించిన మే పుష్పం చూపరులను ఎంతగానో ఆకట్టుకుంటుంది. మే నెలలో మాత్రమే వికసించే పుష్పం జూన్ నెల నుండి దానికదే అంతరించిపోతుంది. మళ్లీ మే నెల రాగానే మెల్లమెల్లగా దానికదే పెరిగి పుష్పం వికసిస్తుంది.

# రేపటి నుంచి 36 రోజులపాటు శుభకార్యాలకు బ్రేక్!!









– అధిక జ్యేష్ఠ మాసం (పురుషోత్తమ మాసం) ప్రధాన కారణం
– స్థానిక జ్యోతీష్యులు ఇందూర్తి ఆచార్య కళ్యాణ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే 15, (ప్రజాజ్యోతి) :** ఈనెల 17నుండి అదిక జ్యేష్ఠ మాసం ప్రారంభం కావటంతో ఎలాంటి శుభకార్యాలు చేసుకోరాదని పండితులు చెప్పటంతో శుభకార్యాలకు 36రోజుల పాటు బ్రేక్ పడనుంది. ఈనెల 13నుంచి వచ్చే నెల జూన్ 18వరకు అధిక జ్యేష్ఠ మాసం కావటంతో వివాహాది శుభకార్యాలకు బ్రేక్ పడనుంది. ఈ సందర్భంగా స్థానిక జ్యోతీష్యపండితులు ఆచార్య కళ్యాణ్ అధిక మాసాన్ని గూర్చి వివరిస్తు

అధిక మాసం అనేది చాంద్రమాన--సౌరమాన గణనల మధ్య వచ్చే తేడాను సరిచేయడానికి సుమారు మూడు సంవత్సరాలకు ఒకసారి వచ్చే అదనపు నెల అనీ ఈ మాసంలో సాధారణంగా వివాహం, గృహప్రవేశం, ఉపనయనం వంటి శుభకార్యాలు చేయరాదని ఆచారంలో ఉందని ఆయన అన్నారు. ముఖ్యంగా ఈసారి వచ్చిన అధిక జ్యేష్ఠ మాసం విషయంలో కూడా అదే నియమం పాటించాలని ఆచార్య కళ్యాణ్ తెలిపారు.

ధర్మశాస్త్రాలు, ముహూర్త గ్రంథాల ప్రకారం అధిక మాసం "నిత్య--నైమిత్తిక కర్మలకు" అనుకూలమైనది, కానీ "కామ్య శుభకార్యాలకు" అనుకూలం కాదు అని పేర్కొన్నారు. అంటే జపం, తపస్సు, దానం, పారాయణం, వ్రతాలు ఇవన్నీ చేయడం అత్యంత పుణ్యప్రదమని అన్నారు.కానీ వివాహం వంటి కొత్త గృహస్థాశ్రమ ఆరంభక శుభకార్యాలు సాధారణంగా నివారిస్తారని సూచించారు. పూర్వకాలంలో ఈ మాసానికి "మలమాసం" అనే పేరు ఉండేదనీ. "మల" అంటే వ్యర్థం అని చెబుతూ "అధికంగా చేరిన" అని భావమని తెలిపారు. తరువాత ఈ మాసాన్ని శ్రీమహావిష్ణువు స్వీకరించాడని పురాణ కథనం ఉందని. అందుకే దీనిని "పురుషోత్తమ మాసం" అని కూడా పిలుస్తారని ఆయన వివరించారు. అయితే ఈ మాసం చెడ్డదా? అన్న ప్రశ్నకు ఆయన బదులిస్తు ఈమాసం చెడ్డది అసలు కాదని వివరిస్తూ ఈ మాసం భక్తి, ఆధ్యాత్మిక సాధనలకు అత్యంత శ్రేష్ఠమైనది అని పురాణాలు చెబుతున్నాయన్నారు. ఈ మాసంలో అత్యంత ప్రధానంగా విష్ణు సహస్రనామ పారాయణం, భగవద్గీత పఠనం,దానం, దీపారాధన, ఉపవాసం, తీర్థయాత్ర, అన్నదానం ఇలాంటివి అనేక రెట్లు పుణ్యఫలం ఇస్తాయని తెలియచేశారు. అధిక జ్యేష్ఠ మాసంలో శుభకార్యాలు చేయరాదని చెప్పడం "అశుభం" కాబట్టి ఈ కాలాన్ని భగవత్స్మరణ, జప--తపాదులకు అంకితం చేయాలని శాస్త్రాల ఉద్దేశ్యం. అందువల్ల వివాహాదులు వాయిదా వేసి, ఆధ్యాత్మిక కార్యాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని ఆచార్య కళ్యాణ్ ఉద్ఘాటించారు. ఈ అధిక జ్యేష్ఠ మాసం పూర్తి అయిన తర్వాత అంటే జూన్ 19నుండి వివాహాది శుభకార్యాలు ప్రారంభం కానున్నాయని తెలిపారు.

# కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి

– గుడిహత్నూర్ సర్పంచ్ ఆడే శీల పిలుపు – నూతన మండల అధ్యక్షుడు తోడసం దౌలత్ రావుకు ఘనంగా సన్మానం



**గుడిహత్నూర్ మే 15, (ప్రజాజ్యోతి) :** కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుడిగా పని చేయాలని గుడిహత్నూర్ సర్పంచ్ ఆడే శీల అన్నారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేర వేసే బాధ్యత కార్యకర్తలు చురుకైన పాత్ర పోషించా లని ఆమె పేర్కొన్నారు. నూతన కాంగ్రెస్ పార్టీ మండ ల అధ్యక్షుడిగా నియమితులైన తోడసం దౌలత్ రావ్ ను శుక్రవారం మండల కేంద్రంలో ఆడే శీల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శాలువాలు, పూల మాలలతో సత్కరించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడారు. నూతన అధ్యక్షుడి నియామకంతో గుడి హత్నూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలో పేతం అవుతుందన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ అభి వృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం ఉంటుం దని చెప్పారు. అనంతరం నూతన మండల అధ్య క్షుడు తొడసం దౌలత్ రావ్ మాట్లాడారు. తనపై నమ్మ కంతో బాధ్యతలు అప్పగించిన అధిష్ఠానం, జిల్లా అధ్యక్షులు నరేష్ జాదవ్, బోథ్ నియోజక వర్గం ఇం చార్జ్ ఆడే గజేందర్, సర్పంచ్ ఆడే శీల, నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కోసం అహర్నిశ్రలు పని చేసే వారికి పదవులు తప్ప కుండా వరిస్తాయని పేర్కొన్నారు. రాబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేసి, సత్తా చాటాలని ఆయన స్పష్టం చేశారు. గుడిహత్నూర్ మండలాన్ని మరింత అభివృద్ధిని చేసుకుందామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ వైస్ చైర్మన్ నాగ్ నాథ్, నాయకు లు బాలాజి పటేల్, అంకతి రవి, షిండే అశోక్, బ్రహ్మ నంద్ కరాడ్, గణపతి, కాత్లే రాందాస్, అరిఫ్ ఖాన్, ఆడే జైపాల్, రామ్ ప్రకాష్, రామ్ కిషన్, విష్ణు, మారుతీ, రాథోడ్ రమేష్, కాత్లే భరత్ తదిత రులు పాల్గొన్నారు.

# రద్దీ ప్రదేశాల్లో పార్కింగ్ సమస్యలకు వినూత్న పరిష్కారం

చూపించే పార్కింగ్ మేనేజ్మెంట్ ఇన్ క్రౌడేడ్ ప్లేసెస్ అనే డిజైన్‌కు భారత ప్రభుత్వం అధికారిక నమోదు

– కొమురం భీం జిల్లాకు గర్వకారణమైన ఘనత అభినందనీయం
– దీనిని ఆవిష్కరించిన జిల్లా సైన్స్ అధికారి కాటుక మధుకర్, టీచర్ మౌల్కర్ కేశవ్, అల్స మమత కు ఘనంగా సన్మానించిన
– జిల్లా అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్



**మే 14 సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో రద్దీ ప్రదేశాలు పార్కింగ్ సమస్యలకు పరిష్కారం చూపించే పార్కింగ్ మేనేజ్మెంట్ క్రౌడేడ్ ప్లేసెస్ అనే డిజైన్ ను రూపొందించి ఆవిష్క రించడానికి కృషి చేసిన విద్యార్థిని అల్స మమత కు సహకరించిన జిల్లా సైన్స్ అధికారి కాటుకం మధు కర్,ఉపాధ్యాయు లు మౌల్కర్ కేశవ్,లకు అభినందించిన జిల్లా అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్ అనంతరం విద్యార్థిని అల్స మమత ఘనంగా సన్మానించారు. జిల్లా అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మాట్ మాట్లాడుతూ.... రద్దీ ప్రదేశాల్లో పార్కింగ్ సమస్యలకు వినూత్న పరిష్కారం చూపించే పార్కింగ్ మేనేజ్మెంట్ క్రౌడేడ్ ప్లేసెస్ అనే డిజైన్ కు భారత ప్రభుత్వం పెటెంట్ కార్యాలయం నుండి అధికారిక నమోదు లభించడం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాకు గర్వకారణమైన ఘనత దక్కడం అభినందనీయ మని అన్నారు. దీనికి సంబంధించిన జనవరి 5 తేదీ రోజున రిజిస్ట్రేషన్ నంబర్: 4862679001 నమోదు చేయబడుటడం జరిగిందని అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మట్ తెలిపారు. జిల్లాలో విద్యార్థులకు, యువతకు ఇది ప్రేరణగా నిలుస్తుంద ని అభిప్రాయపడ్డారు. గ్రామీణ ప్రాంతాల నుంచి జాతీయస్థాయిలో గుర్తిం పు పొందడం గొప్ప విశేష మని తెలిపారు. అదేవిధంగా నో పార్కింగ్ ప్రదేశాలలో పార్కింగ్ చేస్తే అధికారులకు సమాచారం ఇచ్చే డిజైన్ రూపొందిం చాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ యువరాజ్ మార్మాట్ దీనిని ఆవిష్కరించిన విద్యార్థిని అల్స మమత కు కలెక్టరేట్ సమీకృత కార్యాలయ భవనంలోని తన చంబార్ లో ఘనంగా సన్మానించారు.సహకరించిన జిల్లా సైన్స్ అధికారి కాటుక మధుకర్, టీచర్ మౌల్కర్ కేశవ్ అభినం దించారు. ఈ సందర్భంగా దీనిని ఆవిష్కరించిన విద్యార్థిని అల్స మమత మాట్లాడుతూ.... రద్దీ ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్ నిర్వహణను సులభతరం చేయడంలో ఈ డిజైన్ ఉపయోగ పడనుందని మమత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి లలిత పాల్గొన్నారు.

# అక్రమ పశువుల రవాణాపై కఠిన చర్యలు





– జిల్లావ్యాప్తంగా చెక్‌పోస్టులు, ప్రత్యేక తనిఖీలు
– గోరక్షక్ సభ్యులతో సమన్వయ సమావేశంలో డీసీపీ ఏ. భాస్కర్ వెల్లడి

**మంచిర్యాల, 15, మే (ప్రజా జ్యోతి) :** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పశువుల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ తెలిపారు. పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు మంచిర్యాల పట్టణంలోని ఎం కన్వెన్షన్ హాల్‌లో గోరక్షక్ సభ్యులతో సమన్వయ సమావేశంను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న చట్టాల ప్రకారం ఆవులు, దూడలను వధించడం నిషేధించబడిందని తెలిపారు. పశువులు లేదా ఇతర మూగజీవాలను ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి తరలించే సమయంలో వాటికి ఎలాంటి హాని కలగకుండా జాగ్రత్తలు తీసుకోవడం తప్పనిసరి అన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ప్రివెన్షన్ ఆఫ్ క్రూయెల్టీ టు యానిమల్స్ యాక్ట్, కౌ స్లాటర్ యాక్ట్, భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) చట్టాల కింద కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. అలాగే గోరక్షక్ పేరుతో చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని దాడులు చేయడం, వాహనాలను ధ్వంసం చేయడం వంటి చర్యలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మతపరమైన భావోద్వేగాలను రెచ్చగొట్టి శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని, వాస్తవాలు నిర్ధారించకుండా వాటిని షేర్ చేయవద్దని ప్రజలకు సూచించారు. ఎవరైనా పశువుల అక్రమ రవాణాకు పాల్పడుతున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే రామగుండం పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712656597, డయల్–100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. పశువుల రవాణాకు సంబంధించి వెటర్నరీ డాక్టర్ ఆమోదించిన ధ్రువపత్రం తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. అక్రమ రవాణాను అరికట్టేందుకు జిల్లావ్యాప్తంగా ఏడు శాశ్వత చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అదేవిధంగా ప్రధాన రహదారులు, పక్క రాష్ట్రాలు, పక్క జిల్లాల నుంచి వచ్చే మార్గాల్లో సుమారు 15 ఆకస్మిక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నామని తేలిపారు. మంచిర్యాల జోన్ పరిధిలోని చెక్‌పోస్టుల వద్ద ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నామని, వాహనాల్లో తరలిస్తున్న పశువుల వివరాలు, వెటర్నరీ డాక్టర్ సర్టిఫికెట్ వివరాలు, ఫోటోలు ప్రత్యేక గ్రూపుల్లో అప్‌లోడ్ చేస్తున్నామని తెలిపారు. ఈ మొత్తం ప్రక్రియను ఉన్నతాధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని వివరించారు. మంచిర్యాల జిల్లా పారిశ్రామిక ప్రాంతంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో వివిధ ప్రాంతాల ప్రజలు కలిసి జీవిస్తున్నారని, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజాప్రతినిధులు, ప్రజలు, మీడియా మిత్రుల సహకారం అవసరమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించి సామరస్య వాతావరణం కొనసాగించేందుకు తోడ్పడాలని కోరారు. ఈ సమావేశంలో మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్‌రావు, రూరల్ ఇన్‌స్పెక్టర్ రవీందర్, లక్షెట్టిపేట్ సీఐ రమణమూర్తి, శ్రీరాంపూర్ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్, బెల్లంపల్లి రూరల్ సీఐ హనుక్‌తో పాటు పలువురు ఎస్ఐలు పాల్గొన్నారు.

## తేజాపూర్‌లో ఉచిత వైద్య శిబిరం

– సీజనల్ వ్యాధులపై అవగాహన



**నేరడిగొండ, మే 15 (ప్రజాజ్యోతి) :** మండలంలోని నేరడిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న తేజాపూర్ గ్రామంలో శుక్రవారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ కార్యక్రమాలను నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ (హెచ్.ఈ.ఓ) పవార్ రవీందర్ హాజరై పర్యవేక్షిం చారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటిని సంద ర్శించి నిల్వ ఉన్న నీటిని తొలగించి, దోమల వ్యాప్తి చెంద కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనం తరం నిర్వహించిన వైద్య శిబిరంలో గ్రామస్తులకు ఉచి తంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్.ఈ.ఓ రవీందర్ మాట్లాడుతూ.. వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించి, నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ సాయన్న, ఆశా కార్యకర్త ఆత్రం గంగామణి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల స్థలాల పరిశీలన



**నేరడిగొండ, మే 15 (ప్రజాజ్యోతి) :** మండలంలోని కుమారి గ్రామంలో నూతనంగా మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల్లో వేగం పెరిగింది. శుక్రవారం అగ్రికల్చర్ ఆఫీసర్ (ఏవో) కృష్ణవేణి, గ్రామ సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్నతో కలిసి లబ్ధిదారుల వివరాలను సేకరించారు. అనం తరం ఇల్లు నిర్మించబోయే స్థలాలను క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో ఉన్న సాధకబాధకాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన లబ్ధిదారులందరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ గణేష్, జిల్లా సెక్రెటరీ అగ్గు రమేష్, కారోబార్ రాజు, వార్డు సభ్యులు శంభు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సీఐకి కాంగ్రెస్ నేతల సన్మానం


వాంకిడి సీఐగా బాధ్యతలు స్వీకరించిన వేణుగోపాల్



**ఆసిఫాబాద్ మే 15 ప్రజాజ్యోతి :** కొమురంభీం ఆసిఫా బాద్ జిల్లా వాంకిడి మండలానికి నూతనంగా బదిలీపై వచ్చిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుర్నులే నారాయణ, యూత్ మండల అధ్యక్షుడు ఉప్పుల కృష్ణ, జిల్లా కార్యదర్శి రేపాక నాగభూషణ్, ఓబీసీ సెల్ గణేష్, మాజీ సింగిల్ విండో చైర్మన్ దాదాజీ బంబార, సర్పంచ్ కృష్ణాజీ, టౌన్ ప్రెసిడెంట్ మండోకర్ అనిల్, సీనియర్ నాయకులు మల్లయ్య, సెల్వట్కార్ పేంటు, ఉప్రే ధర్మ పాల్గొన్నారు. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు పూర్తి సహకారం అందిస్తామని నాయకులు తెలిపారు.

## జనక్కపూర్ పూర్ 1వ వార్డులో బోరు మరమ్మతు

కౌన్సిలర్ జాడి వినోద్ చొరవతో 80 కుటుంబాలకు ఊరట



**ఆసిఫాబాద్ మే 15 ప్రజాజ్యోతి :** కుమ్రంభీం జిల్లా కేంద్రంలోని జానక్‌పూర్ 1వ వార్డులో చెడిపోయిన తాగు నీటి బోరును శుక్రవారం కౌన్సిలర్ జాడి వినోద్ ఆధ్వర్యం లో మరమ్మతు చేసి పునరుద్ధరించారు. బోరు చెడిపోవడం తో వార్డులోని 80 కుటుంబాలు తాగునీటికి తీవ్ర ఇబ్బం దులు పడ్డాయి. విషయం తెలుసుకున్న కౌన్సిలర్ వినోద్ వెంటనే స్పందించి సిబ్బందితో మోటార్, పైప్‌లైన్ రిపేర్ చేయించారు. శుక్రవారం మధ్యాహ్నానికి పనులు పూర్తిచేసి నీటి సరఫరాను పునరుద్ధరించారు. దీంతో వార్డు ప్రజలకు తాగునీటి కష్టాలు తీరాయని, సకాలంలో స్పందించిన కౌన్సిలర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నామని స్థానికులు పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని కౌన్సిలర్ వినోద్ తెలిపారు.

# భవిష్యత్తు విపత్తులపై జిల్లా యంత్రాంగం అప్రమత్తం

- మే 18న జిల్లాలో 7 ప్రాంతాల్లో మాక్ డ్రిల్

వనపర్తి ప్రతినిధి, మే 15 (ప్రజాజ్యోతి): భవిష్యత్తులో సంభవించే ప్రకృతి విపత్తులను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం కార్యాచరణ సిద్ధం చేసుకున్నట్లు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర విపత్తు నిర్వహణ శాఖల ఆదేశాల మేరకు శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని



ఎన్ఐసీ హాల్‌లో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులకు టేబుల్ టాప్ శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్ నుంచి కేంద్ర పర్యావరణ విపత్తు సంస్థ, హోంశాఖ డైరెక్టర్ మేజర్ జనరల్ సుధీర్ బేహల్, రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రధాన కార్యదర్శి హరిచందన దాసరి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వనపర్తి జిల్లాలో సాధారణంగా కృష్ణా నదిలో ప్రవాహం పెరగడం వల్ల వరద ముప్పు ఉండే అవకాశం ఉందన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తులో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టేందుకు అన్ని శాఖలతో సమన్వయం చేసుకొని కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. జిల్లాలో మే 18న ఉదయం 9 గంటల నుంచి ఎంపిక చేసిన 7 ప్రాంతాల్లో మాక్ డ్రిల్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. చిన్నంబావి మండలం గడ్డ బస్వాపూర్ గ్రామం, అమర్చింత మండలం జూరాల ప్రాజెక్ట్ ఎడమ కాలువ, మదనాపూర్ మండలం శంకరంపేట వాగు, వనపర్తి భగీరథ కాలనీ, నల్లచెరువు, మర్రికుంట, ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంతాల్లో మాక్ డ్రిల్ చేపట్టనున్నట్లు తెలిపారు. గుర్తించిన అన్ని ప్రాంతాలకు ఇంచార్జి అధికారులను నియమించినట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాజేష్ మీనా సహా వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలి

- అదనపు కలెక్టర్ ఖీమ్య నాయక్

వీపనగండ్ల, మే 15 (ప్రజాజ్యోతి): మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంఎన్ఆర్ఈజీఎస్)లో కార్మికుల మొబిలైజేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించి గ్రామ స్థాయిలో పనులను వేగవంతంగా చేపట్టాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్య నాయక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం వీపనగండ్ల మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో ఉపాధి హామీ



పథకం కింద జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా చేపడుతున్న కార్యక్రమాలను సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించేలా పనులను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. పనుల నాణ్యతను కాపాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే అవెన్యూ ప్లాంటేషన్‌లో నాటిన మొక్కలకు క్రమం తప్పకుండా నీరు పోసి సంరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ ఉమాదేవి తదితర అధికారులు పాల్గొన్నారు.

# "ఎన్నికలు ముగిసే వరకు ధరలు ఆపి.. ఇప్పుడు ప్రజల నడ్డి విరిచారు"

పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల పై ఎమ్మెల్యే జీఎంఆర్ ఆగ్రహం

దేవరకద్ర/మహబూబ్‌నగర్, మే 15 ( ప్రజా జ్యోతి బ్యూరో ) : దేశంలో నాలుగు రాష్ట్రాల ఎన్నికలు పూర్తయ్యే వరకు పెట్రోల్, డీజిల్ ధరలను పెంచకుండా ఉంచి, ఎన్నికలు ముగిసిన వెంటనే ప్రజలపై భారాలు మోపారని దేవరకద్ర ఎమ్మెల్యే గవినోల్ల మధుసూదన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ముఖ్యమంత్రుల ప్రమాణ స్వీకారం కూడా కాకముందే ఇంధన ధరలు పెంచి తెలంగాణ ప్రజలకు మరోసారి అన్యాయం చేశారని మండిపడ్డారు.
కేంద్ర మంత్రులు జీ కిషన్ రెడ్డి, బండి సంజయ్ పలుమార్లు ప్రెస్‌మీట్‌లు నిర్వహిస్తూ పెట్రోల్ ధరలు పెరగవని చెప్పారని, ఇప్పుడు ప్రజలకు ఏమి సమాధానం చెబుతారని ప్రశ్నించారు.
నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలను



అమాంతం పెంచిందని ఆరోపించారు. గతంలో యూపీఏ ప్రభుత్వం నయా పైసా పెంచకముందే అప్పటి గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న నరేంద్ర మోదీ తీవ్ర విమర్శలు చేసేవారని గుర్తుచేశారు. కొద్ది రోజుల క్రితం హైదరాబాద్ పర్యటనలో "పెట్రోల్, డీజిల్ తక్కువ వాడండి.. బంగారం కొనొద్దు.. నూనె తక్కువ వాడాలి" అన్న వ్యాఖ్యలు చేసినప్పుడే ధరలు పెంచే ఆలోచన ఉందనే అనుమానం వచ్చిందన్నారు. ఆరు నెలల స్టాక్ ఉందని చెబుతూ ఇప్పుడు యుద్ధాన్ని కారణంగా చూపడం సరికాదని విమర్శించారు. "యుద్ధం ఈరోజు కొత్తగా రాలేదు.. చాలా కాలంగా కొనసాగుతోంది" అని పేర్కొన్నారు. పెట్రోల్, డీజిల్ ధరల పెంపును కాంగ్రెస్ పార్టీ తరపున తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, ఈ అంశంపై బీజేపీ నాయకులు ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.

# ఎస్ఎస్సీ తర్వాత ఉన్నత విద్యపై దృష్టి పెట్టాలి

- విద్యార్థులు భవిష్యత్తును నిర్మించుకోవాలి : జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్‌నగర్, మే 15 ( ప్రజా జ్యోతి బ్యూరో ) : ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, మేయర్ గుమ్మాల మమత కలిసి ఎస్ఎస్సీలో ముగ్గురు, ఇంటర్‌లో ముగ్గురు, క్రీడల్లో ముగ్గురు ఉత్తమ ప్రతిభ కనబరిచిన మొత్తం 9 మంది జిల్లా టాపర్లకు రూ.10 వేల నగదు బహుమతి, మెడల్, సర్టిఫికెట్ అందజేశారు. అలాగే జిల్లాలో ఎస్ఎస్సీ ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించిన 57 ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులను శాలువాతో సత్కరించి, ఆయా పాఠశాలల టాప్ విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుల సమిష్టి కృషితో జిల్లాలో ఎస్ఎస్సీ ఫలితాల్లో 92.70 శాతం ఉత్తీర్ణత సాధించడం గర్వకారణమన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు, నూటికి నూరు శాతం ఫలితాలు నమోదు చేసిన పాఠశాలలను ప్రోత్సహించేందుకే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎస్ఎస్సీ తర్వాత విద్యార్థులు ఉన్నత విద్యపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని, ముఖ్యంగా బాలికలు చదువు మధ్యలో ఆపకుండా ముందుకు సాగాలని సూచించారు. ఇంటర్మీడియట్, డిగ్రీ, ట్రిపుల్ ఐటీ వంటి విద్యా అవకాశాలపై మండలాల వారీగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. విద్యార్థులు ఉన్నత చదువుల్లోనూ రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. మేయర్ గుమ్మాల మమత మాట్లాడుతూ, ఎస్ఎస్సీ ఫలితాల్లో విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించడం ఆనందదాయకమన్నారు. విద్యార్థి జీవితంలో ఎస్ఎస్సీ పరీక్షలు తొలి మెట్టని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు కొనసాగించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతున్నదని, విద్యార్థులు దానిని సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న విద్య విజయోత్సవాలు జిల్లాలో విద్యా ప్రగతికి దోహదపడుతున్నాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 180 పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు




సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెడల్స్ అందజేస్తున్నట్లు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి రాజశేఖర్ రెడ్డి, సి.ఎం.ఓ సుధాకర్ రెడ్డి, ఎ.ఎం.ఓ శ్రీనివాస్, జి.సి.డి.ఓ ఆశ ఖాద్రి తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరు యూనివర్సిటీలో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 5వ రోజు కార్యక్రమాల నిర్వహణ

మహబూబ్‌నగర్, మే 15 ( ప్రజా జ్యోతి బ్యూరో ) : పాలమూరు యూనివర్సిటీ సెంట్రల్ లైబ్రరీ ఆడిటోరియంలో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా సంఖ్యలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర ప్రాణాలను కాపాడగలదని తెలిపారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి యువతీ యువకుడు సంవత్సరానికి కనీసం ఒకసారి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. బుక్స్ సేవ, నైతిక విలువలకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఎడ్యుకేషన్ వీక్ కార్యక్రమాలు విద్యార్థుల్లో పఠన అలవాటు, సామాజిక బాధ్యతను





5వ రోజు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుక్స్ ఎగ్జిబిషన్, ఉచిత హెల్త్ చెకప్ క్యాంప్, విలేజ్ అడాప్షన్ అవగాహన కార్యక్రమం, రక్తదాన శిబిరం వంటి పలు కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థుల్లో విద్యపై ఆసక్తి పెంపొందించడం, ఆరోగ్యంపై అవగాహన కల్పించడం, సామాజిక బాధ్యత మరియు సేవాభావాన్ని బలోపేతం చేయడం ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సాగిన ఈ కార్యక్రమాల్లో విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పెద్ద అభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో అవసరమన్నారు. ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో తీవ్రమైన సమస్యలు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ నిరంతరం ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా వ్యాధులను ముందుగానే గుర్తించి చికిత్స పొందవచ్చని సూచించారు. యువత ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, శారీరక ఆరోగ్యం బాగుంటేనే మానసిక స్థిరత్వం, విద్యలో ఏకాగ్రత, జీవితంలో విజయాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. రక్తదానం మహత్తర మానవతా సేవ అని, ఒక యూనిట్ రక్తం అనేక ఎగ్జిబిషన్, విలేజ్ అడాప్షన్, హెల్త్ చెకప్ క్యాంప్ వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో జ్ఞానం, సేవాభావం, సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. విద్యార్థులు కేవలం ఉద్యోగాల కోసమే కాకుండా సమాజానికి ఉపయోగపడే బాధ్యతగల పౌరులుగా ఎదగాలని సూచించారు. పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి.ఎన్. శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల సమగ్రాభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. చదువుతో పాటు ఆరోగ్యం, సామాజిక పెంపొందిస్తున్నాయని తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య పి. రమేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థుల్లో సేవాభావం, సామాజిక బాధ్యతను పెంపొందించేందుకు విశ్వవిద్యాలయం నిరంతరం కృషి చేస్తోందన్నారు.
ఈ కార్యక్రమంలో అకాడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ డా. చంద్రకిరణ్, పరీక్షల నియంత్రణ అధికారి డా. కె. ప్రవీణ్, వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# "మోటార్లు ఆన్ చేస్తే నీళ్లు వస్తాయి.. పాలమూరు ప్రాజెక్ట్ పనులు ఎందుకు నిలిపారు.?"

- ప్రభుత్వంపై మాజీ మంత్రుల ఫైర్.. జూన్‌లో భారీ పాదయాత్ర హెచ్చరిక
- "పాలమూరు ప్రాజెక్ట్ పూర్తి చేయకపోతే పాదయాత్రతో ప్రభుత్వం మెడలు వంచుతాం" :

మహబూబ్‌నగర్, మే 15 ( ప్రజా జ్యోతి బ్యూరో ) : పాలమూరు– రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును తక్షణమే పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని, లేదంటే నర్లాపూర్ నుంచి ఉదండాపూర్ వరకు భారీ పాదయాత్ర చేపట్టి ప్రభుత్వం మెడలు వంచుతామని మాజీ మంత్రులు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. శుక్రవారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో మాజీ మంత్రులు కేసిఆర్ ప్రభుత్వ హయాంలో 90 శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలిన 10 శాతం పనులు పూర్తి చేస్తే లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని పేర్కొన్నారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లా ఒకప్పుడు అత్యధిక వలసలు వెళ్లిన జిల్లాగా ఉండేదని, సాగునీరు అందించాలనే లక్ష్యంతో పాలమూరు ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి భారీగా పనులు పూర్తి చేశామని తెలిపారు. "మోటార్లు ఆన్ చేస్తే నీళ్లు వస్తాయి.. కానీ ప్రభుత్వం ఇప్పటికీ ప్రారంభించడం లేదు" అని విమర్శించారు. జూన్ నెలలో పాదయాత్రపై పార్టీ



అధినేత కే చంద్రశేఖర్ రావ్ తో చర్చించి కార్యాచరణ ప్రకటిస్తామని వెల్లడించారు. ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. రైతులకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకుండా, "లీడర్ల కొనుగోళ్లు" జరుగుతున్నాయని విమర్శించారు. లారీలు, సంచులు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ పాలమూరు జిల్లాకు చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి కావడంతో జిల్లాకు మేలు జరుగుతుందని ప్రజలు ఆశించారని, కానీ ఇప్పుడు ప్రజలు పశ్చాత్తాపం పడుతున్నారని వ్యాఖ్యానించారు. పాలమూరు ప్రాజెక్ట్ ద్వారా ఉమ్మడి జిల్లాలో 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం ప్రాజెక్ట్‌పై సమీక్ష నిర్వహించి, పనులు పూర్తి చేయడానికి దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై తప్పుడు ప్రచారం చేస్తూ పాలమూరు ప్రాజెక్టును నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. వట్టెం నుంచి డిండి వరకు నీళ్లు తరలించే ప్రణాళిక ఉందని గుర్తుచేశారు. "జిల్లా మంత్రులకు ప్రాజెక్టులపై అవగాహన లేదు" అని విమర్శిస్తూ, 2023 తర్వాత అదనంగా ఎంత సాగునీరు అందించారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోళ్లలో అవకతవకలు జరుగుతున్నాయని, 40 కిలోల బస్తాకు 4 కిలోల తరుగు తీస్తున్నా ప్రజాప్రతినిధులు స్పందించడం లేదని నిరంజన్ రెడ్డి మండిపడ్డారు. టెండర్లు వేసిన వారివద్ద సరిపడా వాహనాలు కూడా లేవని విమర్శించారు. మాజీ మంత్రి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పాలమూరు ప్రాజెక్ట్ పూర్తి చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని తెలిపారు. కాంగ్రెస్ నేతలు కేసులు వేసి ప్రాజెక్టును అడ్డుకునే ప్రయత్నాలు చేసినప్పటికీ 90 శాతం పనులు పూర్తి చేశామని అన్నారు. "మేము తిరిగి అధికారంలోకి వచ్చి ఉంటే ఐదు నెలల్లో పూర్తి చేసేవాళ్లం" అని వ్యాఖ్యానించారు. ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విస్మరించిందని, ప్రాజెక్టులు పూర్తి చేయకపోవడంతో పాటు పండించిన పంట కొనుగోలు చేసేందుకు సరైన కేంద్రాలు కూడా ఏర్పాటు చేయలేదని విమర్శించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, చిట్టెం రామ్మోహన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, అంజయ్య యాదవ్, మర్రి జనార్ధన్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, మాజీ ఐపీఎస్ అధికారి అర్ ఎస్ ప్రవీణ్ కుమార్ , ఎమ్మెల్సీలు నవీన్ కుమార్ రెడ్డి, సురభి వాణీ దేవి, మాజీ ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

# బండి సాయి భగీరథ్‌ను తక్షణమే అరెస్టు చేయాలి

- అడ్డాకులలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

అడ్డాకుల, మే 15 ( ప్రజా జ్యోతి ) : అడ్డాకుల మండల కేంద్రంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమం మండల అధ్యక్షుడు బాలరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు మాణిక్యం రాజు మాట్లాడుతూ, మైనర్ బాలికపై అత్యాచారం జరిగిందని ఆరోపణలు ఎదుర్కొంటున్న బండి సాయి భగీరథ్‌ను వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 17 ఏళ్ల బాలిక భవిష్యత్తును నాశనం చేసే విధంగా వ్యవహరించారని, కేసును తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. బాధిత యువతి తన తల్లితో కలిసి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసినప్పటికీ గంటల తరబడి నిరీక్షింపజేసి అనంతరం ఫిర్యాదు స్వీకరించారని తెలిపారు. మైనర్ బాలికపై జరిగిన ఘటనకు సంబంధించి పోక్సో కేసు నమోదైనప్పటికీ ఇప్పటివరకు అరెస్టు చేయకపోవడం తీవ్ర నిర్లక్ష్యమని విమర్శించారు. మహిళల రక్షణ పేరుతో నినాదాలు ఇచ్చే రాజకీయ



పార్టీలు, మహిళలపై జరుగుతున్న దాడుల విషయంలో చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదన్నారు. బాధిత యువతికి ప్రాణహాని ఉందని, వెంటనే నిందితుడిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేకపోతే సామాజిక, ప్రజాసంఘాలను కలుపుకుని పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కురుమయ్య, జిల్లా నాయకులు మనోహర్, మండల కార్యదర్శి ప్రసాద్, నాయకులు రవికుమార్, టోనీ తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ సందర్భంగా పశువుల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా

మహబూబ్‌నగర్, మే 15 ( ప్రజా జ్యోతి బ్యూరో ) : మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ దరావత్ జానకి ఆదేశాల మేరకు బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో పశువుల అక్రమ రవాణా, వధ మరియు సరఫరాపై జిల్లా పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం నమ్మదగ్గ సమాచారం మేరకు నవాబుపేట్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో రైతుల వద్ద నుంచి పశువులను కొనుగోలు చేసి ఇతరులకు విక్రయించేందుకు, వధించేందుకు తరలించేందుకు సిద్ధంగా ఉంచినట్లు సమాచారం అందింది. దీంతో నవాబుపేట్ పోలీస్ స్టేషన్ సిబ్బంది అప్రమత్తమై తనిఖీలు చేపట్టారు. తనిఖీల సందర్భంగా సంబంధిత వ్యక్తులు చట్టవిరుద్ధంగా పశువులను తరలించేందుకు సిద్ధంగా ఉన్నట్లు గుర్తించిన పోలీసులు, వారిపై కేసు నమోదు చేసి ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా పశువులను స్వాధీనం చేసుకుని తదుపరి చట్టపరమైన చర్యలు కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు.
పశువుల అక్రమ రవాణా, వధ మరియు జంతు హింసకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు ఎస్పీ హెచ్చరించారు. ఇటువంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై సమాచారం తెలిసిన వెంటనే ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.




# విద్య వారోత్సవాల్లో భాగంగా 'లైబ్రరీ డే' నిర్వహణ

- జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన ప్రారంభించిన కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్‌నగర్, మే 15 ( ప్రజా జ్యోతి బ్యూరో ) : ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న విద్య వారోత్సవాల సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 'లైబ్రరీ డే' నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ప్రారంభించారు. ఈ



సందర్భంగా గ్రంథాలయాన్ని సందర్శించిన కలెక్టర్, పాఠకులు మరియు ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న విద్యార్థులతో మాట్లాడి గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు గ్రంథాలయాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. మెట్టుగడ్డ గ్రంథాలయ భవనం పక్కన నిరుపయోగంగా ఉన్న ఎన్‌సిఎల్పీ భవనాన్ని గ్రంథాలయానికి కేటాయించే అంశాన్ని పరిశీలిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి మనోజ్ కుమార్, గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫోక్సో కేసు నిందితుడిని వెంటనే అదుపులోకి తీసుకోవాలి

బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బండి రజనీకుమార్



**హసన్‌పర్తి, మే 15(ప్రజాజ్యోతి) :** మైనర్ బాలికపై లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న కేంద్ర హోంశాఖ సహాయమంత్రి కుమారుడు బండి భగీరథను వెంటనే అదుపులోకి తీసుకోవాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు డాక్టర్ బండి రజనీకుమార్ డిమాండ్ చేశారు. గురువారం హసన్‌పర్తిలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బాధిత బాలిక కుటుంబ సభ్యులు ఈ నెల 8న మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలోని పేట్‌బషీరాబాద్ పోలీసు ?ైలో ఫిర్యాదు చేయగా, పోలీసులు ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారని తెలిపారు. ఈ ఘటనపై ప్రత్యేక దర్యాప్తు బృందంతో విచారణకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినప్పటికీ, నిందితుడు విచారణకు హాజరుకాకుండా తప్పించుకొని తిరుగుతున్నాడని ఆరోపించారు. ఎనిమిది రోజులుగా నిందితుడిని అదుపులోకి తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. బాధిత బాలిక చిత్రాలను సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయడం చట్ట విరుద్ధమని, అలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. సామాన్యులకు ఒక విధమైన న్యాయం, అధికార పార్టీలో ఉన్న వారి కుటుంబ సభ్యులకు మరో విధమైన న్యాయమా అని ప్రశ్నించారు. ఫోక్సో కేసు ఎదుర్కొంటున్న బండి భగీరథపై గాలింపు నోటీసు జారీ చేసి వెంటనే అదుపులోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డిపల్లి సహకార సంఘం మాజీ అధ్యక్షుడు జక్కు రమేష్ గౌడ్, మాజీ జెడ్పీటీసీ కొండపాక సుభాష్ గౌడ్, అనంతసాగర్ మాజీ ఎంపీటీసీ బండ రత్నాకర్ రెడ్డి, సర్పంచులు మడిపల్లి రంజిత్ గౌడ్, సీతంపేట భగవాన్ రెడ్డి, మాజీ సర్పంచులు నాగారం అరుణ్ మల్లారెడ్డి, గుంటూరుపల్లి మాజీ ఎస్సీ విభాగం మండల అధ్యక్షుడు చేతపాక చిన్ని, బిఆర్ఎస్ విద్యార్థి విభాగం కేయూ ఇన్‌చార్జి డాక్టర్ జెట్టి రాజేందర్, యువనేత భాషబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవితక్కను కలిసిన డాక్టర్ బోడ అనిల్ కుమార్ నాయక్



**నర్సంపేట మే 15 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట ఘనంగా మే 20 నుండి జూన్ 20 తారీకు వరకు తెలంగాణ రక్షణ సేన జెండా పండుగ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి. తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవితక్క బిజీ షెడ్యూల్ లో కూడా ప్రత్యేకంగా పలు అంశాల మీద ముఖ్యంగా వరంగల్ జిల్లా నర్సంపేట సెగ్మెంట్ పరిధిలో కాకతీయ చారిత్రక కట్టడం విధ్వంసమైన దేవస్థానం శివాలయం తోపాటు,రైతుల పండించిన పంటని మార్కెట్ యార్డులో అమ్మే క్రమంలో అస్తవ్యస్తమైన కొనుగోలు ప్రక్రియ విధానాన్ని వివరించడం జరిగింది. మే 20వ తారీకు రోజు నుండి ప్రారంభమయ్యే తెలంగాణ రక్షణ సేన జెండా పండుగ గురించి కూడా చర్చించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా స్థాయి నుండి నియోజకవర్గం,మండల స్థాయి ,గ్రామ లెవల్లో ఘనంగా తెలంగాణ రక్షణ సేన జెండా ఆవిష్కరించే విధంగా పార్టీ విధివిధానాలని పాంచ జన్యం ప్రాముఖ్యతని బలంగా ప్రజలలో తీసుకెళ్లే విధంగా నాయకులందరూ పాటుపడాలని చెప్పడం జరిగింది. అదేవిధంగా ఆసక్తిగా ఉన్న నూతన యువ నాయకులని ,మహిళలని పెద్ద ఎత్తున పార్టీలో చేరే విధంగా గ్రౌండ్ లెవెల్ లో పనిచేయాలని సవివరంగా చెప్పడం జరిగింది. ఆప్యాయంగా పలు అంశాల మీద అవగాహన కలిగించినందుకు కవితమ్మకి మనస్ఫూర్తిగా వరంగల్ జిల్లా తెలంగాణ రక్షణ సేన పార్టీ నాయకుల తరపున హృదయ పూర్వక ధన్యవాదాలు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు



**చిట్యాల(ప్రజాజ్యోతి) మే 15 :** ప్రభుత్వ గుర్తింపు లేని నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై పోచంపల్లి సతీష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని విత్తన విక్రయ కేంద్రాలను వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి ఎస్సై తనిఖీలు చేపట్టారు. ప్రభుత్వ గుర్తింపు లేని బీటీ త్రీ విత్తనాలను విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు. రైతులకు విక్రయించే విత్తనాల కు రసీదు ఇవ్వాలని అన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని అధికారిక లైసెన్స్ ఉన్న దుకాణాల్లోనే విత్తనాలు కొనుగోలు చేసి తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని సూచించారు. నకిలీ విత్తనాల పట్ల ఏదైనా సమాచారం ఉంటే పోలీసులకు సమాచారాన్ని అందించాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఏఈవోలు ఎం దీపక్ సిహెచ్ సన్నీ మొగిలి జీపిఓ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

## ఉద్యమకారుల అరెస్ట్ దుర్మార్గం

- ప్రభుత్వం హామీలను నెరవేర్చాలి
- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం

**చెన్నారావుపేట మే 15 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులను అరెస్టు చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని ఫోరం వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లాడి వీరారెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ కొడగాని రాజీరు తీవ్రంగా ఖండించారు.?ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శీనన్న పిలుపుమేరకు.. శుక్రవారం నాడు చేపట్టదలచిన సీఎం ఇల్లు, సచివాలయం ముట్టడి కార్య క్రమానికి వెళ్లకుండా చెన్నారావుపేట పోలీసులు ఉద్యమ కారులను ముందస్తుగా అరెస్టు చేశారు.?ఈ సందర్భంగా జిల్లా నాయకులు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీల్లో భాగంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా జూన్ 2వ తేదీ లోపు ఉద్యమకారులను గుర్తించి ఐడెంటిటీ కార్డులు, 250 గజాల నివాస స్థలం, నెలవారీ పిన్షన్ అందించాల న్నారు. ప్రభుత్వం స్పందించకుంటే రాబోయే రోజుల్లో ఉద్య మాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

## ఎల్గూర్ రంగంపేటలో “రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు”

- శాస్త్రీయ పద్ధతులతోనే వ్యవసాయంలో లాభాలు:శాస్త్రవేత్తల వెల్లడి - వరి ఆయిల్ పామ్ సాగు పై రైతులకు అవగాహన







**సంగెం, మే 15 (ప్రజాజ్యోతి) :** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న”రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు”కార్యక్రమంలో భాగంగా వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం మరియు వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో సంగెం మండలం ఎల్గూర్ రంగంపేట గ్రామంలో శుక్రవారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు డా.ఓం ప్రకాష్ డా.బి.వి.రాజ్ కుమార్ మాట్లాడుతూ..రైతులు సాగు ఖర్చు తగ్గించుకుని అధిక దిగుబడులు సాధించడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. వానకాలం సీజన్‌కు అనువైన వరి రకాలు కూనారం 1638,వరంగల్ సిద్ది,ఆర్ ఎన్ ఆర్15048 రకాల విశిష్టతను వివరించారు. భూసార పరీక్షల ఆధారంగానే ఎరువులు వాడాలని,పచ్చిరొట్ట ఎరువుల సాగు ద్వారా యూరియా వాడకాన్ని తగ్గించుకోవచ్చని సూచించారు. పెరుగుతున్న ఆయిల్ పామ్ సాగు పై రైతులకు అవసరమైన యాజమాన్య పద్ధతులపై ప్రత్యేక అవగాహన కల్పించారు. గ్రామ సర్పంచ్ బెజ్జంకి శేషాద్రి మాట్లాడుతూ..విశ్వవిద్యాలయం రూపొందించిన నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు అందిపుచ్చుకోవాలని,శాస్త్రవేత్తలు నేరుగా గ్రామానికి వచ్చి సలహాలు ఇవ్వడం అభినందనీయమని కొనియాడారు. మండల వ్యవసాయ అధికారి బి.జగదీశ్వర్ మాట్లాడుతూ..ప్రభుత్వ పథకాలను వివరిస్తూ,రసాయన ఎరువుల వాడకం తగ్గించి నానో యూరియా వంటి ఆధునిక పద్ధతులు పాటించాలని కోరారు. విశ్వవిద్యాలయ యూట్యూబ్ ఛానల్,కిసాన్ సారథి వంటి వేదికల ద్వారా రైతులు ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ కార్తీక్,వ్యవసాయ విద్యార్థులు గ్రామ అభ్యుదయ రైతులు తదితరులు పాల్గొన్నారు

## వేయి స్తంభాల దేవాలయంలో వైభవంగా మాస శివరాత్రి వేడుకలు

- రేపు శనిఅమావాస్య శనీశ్వర స్వామి జయంతి - ప్రత్యేక పూజలు





**హనుమకొండ మే 15 (ప్రజా జ్యోతి) :** హనుమకొండలోని చారిత్రక వేయి స్తంభాల దేవాలయంలో శుక్రవారం వైశాఖ బహుళ త్రయోదశి యుక్త చతుర్దశి సందర్భంగా మాస శివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం ఉత్తిష్ట గణపతికి నవరసాభిషేకం, శ్రీ రుద్రేశ్వర స్వామివారికి ఏకాదశ రుద్రాభిషేకం, సామూహిక రుద్రాభిషేకం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం ఆలయ నాట్య మండపంలో శ్రీ రుద్రేశ్వరి సమేత రుద్రేశ్వర స్వామివార్ల మాస కళ్యాణోత్సవాన్ని మహా వైభవంగా నిర్వహించారు. భక్తుల సమక్షంలో ఆదిదంపతుల కళ్యాణ క్రతువును పుణ్యాహవాచనంతో ప్రారంభించి బాషిక ధారణ, కంకణ ధారణ, యజ్ఞోపవీత ధారణ, మంగళాష్టకాలు, చూర్ణికా మంత్రాలతో జిలకర బెల్లం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మహాసంకల్పంతో స్వామివారి పాదపూజ, మంగళసూత్ర ధారణ, విశేష పుష్పార్చన, నీరాజనం, మంత్రపుష్పాలు ఘనంగా జరిగాయి. భక్తులకు తలంబ్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ వేదపండితులు శివతత్వ విశిష్టతను వివరిస్తూ, “దైవాన్వేషణ మౌనం నుంచే ప్రారంభమవుతుంది. మనలోని మౌనమే భగవంతునికి మనలను దగ్గర చేస్తుంది. మౌనం సర్వార్థ సాధకం అని మహర్షులు చెప్పినదీ ఇదే. అనవసర మాటలు ఆవేశానికి, ఆవేశం క్రోధానికి దారితీస్తాయి. ప్రశాంతత లేని మనసుకు ఆధ్యాత్మికత అలవడదు. కాబట్టి మౌనంతో కూడిన ఏకాగ్రత ద్వారా దైవాన్ని అన్వేషించాలి” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలలో ఆలయ వేద పండితులు గంగు మణికంఠ శర్మ అవధాని, ప్రణవ్, ప్రధాన అర్చకులు గంగు ఉపేందర్ శర్మ, కార్యనిర్వాహణాధికారి డి.అనిల్ కుమార్, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. కాగా, శనివారం శనీశ్వర స్వామివారి జన్మదినం, శని అమావాస్య సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

## సామాజిక సేవకుడు పెదపూడి ప్రసన్న కుమార్‌కు గౌరవ డాక్టరేట్



**జనగామ జిల్లా ప్రతినిధి, మే 15 (ప్రజాజ్యోతి) :** జనగామ జిల్లా కొడకండ్ల మండల కేంద్రానికి చెందిన ప్రముఖ సామాజిక సేవకుడు, ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పెదపూడి ప్రసన్న కుమార్ కు సామాజిక సేవా రంగంలో చేసిన విశిష్ట సేవలకు గాను న్యూ ఢిల్లీకి చెందిన ఎమర్జింగ్ ఆచివర్స్ అవార్డు కౌన్సిల్ వారు గౌరవ డాక్టరేట్ అవార్డును ప్రదానం చేశారు. కరోనా మహమ్మారి సమయంలో పాలకుర్తి, కొడకండ్ల, తిరుమలగిరి మండలాల్లో సుమారు 1000 మందికి ఆహార ప్యాకెట్లు పంపిణీ చేయడంతో పాటు, వలస కూలీలు , పేద కుటుంబాలకు బియ్యం, కూరగాయలు, నిత్యావసర వస్తువులు అందజేశారు. 3000 పైగా ఉచిత మాస్కులు పంపిణీ చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించారు. మహిళల స్వయం ఉపాధి కోసం పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల మండలాల్లో గ్రామాల వారీగా ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి సుమారు 2500 మంది మహిళలకు శిక్షణ అందించారు. కొడకండ్ల మండల కేంద్రంలో దాతల సహకారంతో ఒంటరి మహిళలకు ఉచిత గృహాలు నిర్మించి అందజేయడంతో పాటు, ఫ్రెండ్లీ కేర్ వాట్సాప్ గ్రూప్ ద్వారా బాధిత కుటుంబాలకు లక్షలాది రూపాయల ఆర్థిక సహాయం అందించారు. అనాథ పిల్లలు, వృద్ధాశ్రమాల్లో వృద్ధులు, పేద విద్యార్థులకు నిరంతరం సేవలు అందిస్తూ, ప్రమాదాల్లో గాయపడిన వారిని ఆసుపత్రులకు చేర్చి ప్రాణాలు కాపాడే సేవలు కూడా అందిస్తున్నారు. రోడ్ల పక్కన నిరాశ్రయ స్థితిలో ఉన్న వారికి ఆహారం, వస్త్రాలు పంపిణీ చేయడం, ఆకలితో ఉన్న వారికి భోజనం అందించడం వంటి మానవతా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఎండాకాలంలో రోడ్లపై బైక్‌లకు పెట్రోల్ అయిపోయి ఇబ్బందులు పడుతున్న వారికి ఉచితంగా పెట్రోల్ అందించడం, గమ్యస్థానాలకు చేరాల్సిన వారికి లిఫ్ట్‌లు ఇస్తూ సహాయం చేయడం ద్వారా మానవత్వాన్ని చాటుతున్నారు. ప్రస్తుతం కొడకండ్లలో దాతల సహకారంతో 50 రోజుల చలివేంద్రం ఏర్పాటు చేసి వేలాది మందికి ఉచిత త్రాగునీరు అందించడంతో పాటు, ప్రతిరోజూ సుమారు 250 మందికి ఉచిత మజ్జిగ పంపిణీ నిర్వహిస్తున్నారు. ఈ విధంగా సమాజానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా అందించిన విశిష్ట సేవలను గుర్తించి పెదపూడి ప్రసన్న కుమార్ కి గౌరవ డాక్టరేట్ అవార్డు ప్రదానం చేయడం జరిగింది. ప్రసన్నకుమార్ కు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేయటం పట్ల పలువురు ప్రముఖులు, గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## జానపద గిరిజన విజ్ఞానపీఠంలో ఘనంగా సాహిత్య-కళాత్మక సదస్సు







- సాహిత్యం జీవనవిధానాలను భాష ద్వారా వ్యక్తపరిచే కళ
- గన్నమరాజు గిరిజా మనోహరబాబు కళలపై పరిశోధకులు లోతైన అధ్యయనం చేయాలి
- ఆచార్య వెలుదండ నిత్యానందరావు

**హనుమకొండ మే 15 (ప్రజా జ్యోతి) :** వరంగల్ హంటర్ రోడ్డులోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం జానపద గిరిజన విజ్ఞానపీఠంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన 99 రోజుల ప్రణాళికలో భాగంగా శుక్రవారం సాహిత్య మరియు కళాత్మక సదస్సు ఘనంగా నిర్వహించారు. సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ఆచార్య వెలుదండ నిత్యానందరావు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుకు ప్రముఖ సాహితీవేత్త గన్నమరాజు గిరిజామనోహరబాబు ముఖ్య అతిథిగా, విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ కోట్ల హనుమంతరావు విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ప్రజాపాలన నోడల్ అధికారి ఆచార్య బి.హెచ్. పద్మప్రియతో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గన్నమరాజు గిరిజామనోహరబాబు మాట్లాడుతూ సాహిత్యం అనేది కేవలం భావప్రకటన మాత్రమే కాదని, దేశభక్తి, ప్రకృతి సౌందర్యం, సామాజిక సమస్యలు వంటి అనేక అంశాలను ప్రతిబింబించే శక్తివంతమైన కళారూపమని పేర్కొన్నారు. భాష, అలంకారాలు, పదప్రయోగం, వాక్య నిర్మాణం వంటి సాహిత్య అంశాలపై విశ్లేషణాత్మకంగా వివరించారు. వైస్ చాన్సలర్ ఆచార్య వెలుదండ నిత్యానందరావు మాట్లాడుతూ విద్యార్థులు సాహిత్యం, కళలపై లోతైన అధ్యయనం చేయాలని సూచించారు. పరిశోధక విద్యార్థులు తమ అభిప్రాయాలను పంచుకోవడం ద్వారా విశ్లేషణాత్మక ఆలోచన పెరుగుతుందని తెలిపారు. విశ్వవిద్యాలయం అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని, వరంగల్ జానపద గిరిజన విజ్ఞానపీఠం అస్థిత్వాన్ని కాపాడుతూ మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. రిజిస్ట్రార్ కోట్ల హనుమంతరావు మాట్లాడుతూ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుల ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. సిలబస్ మార్పులు, విద్యా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. పరిశోధన పత్రాలను సమర్పించే విద్యార్థులు నాణ్యమైన విజ్ఞానాన్ని సేకరించి భవిష్యత్ తరాలకు అందించాలని సూచించారు. జానపద గిరిజన విజ్ఞానపీఠం పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న మాట్లాడుతూ పీఠం అభివృద్ధికి విశ్వవిద్యాలయ వీసీ, రిజిస్ట్రార్‌లు తగిన సదుపాయాలు కల్పించారని తెలిపారు. జానపద, గిరిజన సంస్కృతులపై అనేక పరిశోధనలు జరిగాయని, భవిష్యత్తులో కొత్త కోర్సులు ప్రవేశపెట్టాలని కోరారు. అనంతరం జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ ఎండీ రాజ్‌మాహ్మద్ పీఠం లైబ్రరీకి 216 పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను వీసీ నిత్యానందరావు, రిజిస్ట్రార్ హనుమంతరావు సన్మానించారు. విద్యార్థులకు ఈ పుస్తకాలు ఎంతో ఉపయోగపడతాయని వీసీ పేర్కొన్నారు. సభానంతరం పరిశోధక విద్యార్థులు పత్రసమర్పణలు చేయగా, వారికి ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కవులు రామాచంద్రమౌళి, వల్లపైడి, అసోసియేట్ ప్రొఫెసర్లు డా. వనజా ఉదయ్, డా. రత్నశ్రీ, డిప్యూటీ రిజిస్ట్రార్ బాలోజీనాయక్, ఏఆర్ శ్రీకాంత్, సూపరింటెండెంట్ రంగారావు, పీఠం సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రామచంద్రపురం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా దౌలత్ బాజీ గోవర్ధన్ నియామకం..



**సంగెం, మే 15 (ప్రజా జ్యోతి) :** మండలంలోని రామ చంద్రపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా దౌలత్ బాజీ గోవర్ధన్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ ముఖ్య నాయకులు ఆయనకు నియామక పత్రాన్ని అందజేస్తూ బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ మాట్లాడుతూ..తన పై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని,ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు. గోవర్ధన్ నియామకం పట్ల గ్రామ పార్టీ శ్రేణులు,కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పులి రమేష్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు ఇండ్ల రవి కుమార్, మాజీ అధ్యక్షుడు మాదవరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్లు మెట్టుపల్లి రమేష్, మడత కేశవులు, నాయకులు రవి, పాషా, ప్రభాకర్, మల్లయ్య, కత్తి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబలకు అండగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి మే 15 ప్రజాజ్యోతి :** నిరుపేదలకు, బాధితులకు అండగా ఎల్లప్పుడూ ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అండగా ఉంటుందని ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొండూరు గ్రామంలో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు రెండేడ్ల ప్రభాకర్, ప్రవీణ్ తండ్రి రెండేడ్ల వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఈ రోజు వారి కుటుంబ సభ్యులను ఈ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు పరామర్శించి అనంతరం బక్క సోమాలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక్కో కుటుంబనికి 50 కేజీల బియ్యం, ఆయిల్ క్యాను ను సహాయం చేసిన ఎస్ ఎట్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన రాయపర్తి మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, గజావెల్లి ప్రసాద్ కొండూరు గ్రామ మాజీ సర్పంచ్ కర్ర సరిత రవీందర్ రెడ్డి, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు దేశబోయిన ఉపేందరూ పార్టీ ముఖ్య నాయకులు పుల్ల ఎల్లగౌడ్, వీరమనేని సత్యనారాయణ, పెండ్లి వెంకన్న, కాసరపు రాంరెడ్డి, పెండ్లి రవి, గిరికత్తుల కొమురయ్యా, గుంటుక నాగరాజ, కొత్త నాగిరెడ్డి, ఉబ్బని ప్రసాద్, చౌద దేవేందర్, గజ్జి మల్లేష్, పెండ్లి రమేష్, యూత్ అద్యక్షుడు పట్నం సురేష్ యూత్ నాయకులు రామారపు బాబు, పెండ్లి దేవేందర్,బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## దోస్త్ హెల్ప్ లైన్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలి

- ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి పోషయ్య



Prof. G. POSHAIAH, M.A., Ph.D.
PRINCIPAL

**వర్ధన్నపేట, మే 15, ప్రజా జ్యోతి :** వర్ధన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దోస్త్ హెల్ప్ లైన్ సెంటర్ సేవలు ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి పోషయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు మండల ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దోస్త్ హెల్ప్ లైన్ సెంటర్ ద్వారా ఆధార్ కార్డు, జనన తేదీ ధృవపత్రాలకు సంబంధించిన సమస్యలు, వివిధ సర్టిఫికెట్ల క్లారిఫికేషన్లు, ఇతర బోర్డులలో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థుల అర్హతలకు సంబంధించిన సందేహాలను పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సాంకేతిక మరియు ధృవపత్రాల సమస్యలకు ఈ కేంద్రం ద్వారా తక్షణ సహాయం అందించబడుతుందని తెలిపారు. వర్ధన్నపేట పట్టణంతో పాటు పరిసర గ్రామాల విద్యార్థులు, ప్రజలు హెల్ప్ లైన్ సెంటర్ సేవలను వినియోగించుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి పోషయ్య విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వ బడి అమ్మ ఒడి లాంటిది కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

- కొత్తూరు గ్రామ సర్పంచ్ కందికట్ల స్వప్న సంతోష్





**రాయపర్తి మే 15 ప్రజాజ్యోతి :** ప్రభుత్వ బడి అమ్మ ఒడి లాంటిదని, కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ విద్యా బోధన నాణ్యమైన విద్య, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారని నాణ్యమైన విద్య లభిస్తుందని కొత్తూరు గ్రామ సర్పంచ్ స్వప్న సంతోష్ అన్నారు. శుక్రవారం బడిబాటలో భాగంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కొత్తూరు లోబడిబాట పోస్టర్‌ను గ్రామపంచాయతీ వద్ద కొత్తూరు గ్రామసర్పంచ్ స్వప్న సంతోష్ కందికట్ల ఆవిష్కరించారు. తర్వాత గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పథకం జరుగుతున్న పనుల వద్దకు వెళ్లి అక్కడ ఉన్న గ్రామస్థులను, ఉపాధి కూలీలను సమావేశపరిచి మన గ్రామ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీప్రైమరీ నుండి 10వతరగతి వరకు విద్యా బోధన నిర్వహిస్తున్నాము. పాఠశాలలో వసతులు, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాల గురించి సర్పంచ్ కందికట్ల స్వప్న వివరించారు. ప్రభుత్వ పాఠశాల అమ్మ ఒడి లాంటిది. మనం అన్నిరకాల వసతులున్న మన ఊరి బడి ఉండగా ఎందుకు మన పిల్లలను బయటకు పంపించి డబ్బులు వృధా చేసుకోవాలి అని అన్నారు. కొత్తూరు ప్రాథమిక పాఠశాలలో ప్రీప్రైమరీ తరగతి కూడా అన్నిరకాల హంగులతో నిర్వహిస్తున్నామని అదేవిధంగా ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పాకెట్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజేంద్రప్రసాద్ గ్రామపంచాయతీ వార్డు మెంబెర్స్, సిబ్బంది ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కోళ్ల ఫారం నిర్మాణంపై ఎమ్మెల్యేకు ఫిర్యాదు



**మర్రిగూడ, మే 15 (ప్రజాజ్యోతి):** మర్రిగూడ మండలం దామర భీమనపల్లి గ్రామంలో అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మిస్తున్న కోళ్ల ఫారాన్ని నిలిపివేయాలని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. కోళ్ల ఫారం నిర్మాణం వల్ల గ్రామంలో ఈగల బెడద ఎక్కువైందని రోగాల బారిన పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తే వారు వెంటనే స్పందించి అధికారులతో మాట్లాడినట్లు గ్రామస్తులు తెలిపారు. అతి తొందర్లో సమస్య పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో కర్నాటి వెంకటేష్, అచ్చిని సైదులు, జిల్లా అశోక్, రాహుల్ రెడ్డి,నరసింహ, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మృతి



**మోత్కూరు, మే 15 (ప్రజా జ్యోతి) :** మోత్కూర్ మున్సిపల్ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శుక్రవారం మృతి చెందారు. ఆయన గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ తుది శ్వాస విడిచారు. కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మృతి పట్ల మోత్కూర్ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమ నరసయ్య, వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్, డిసిసి మాజీ ఉపాధ్యక్షులు పైల్ల సోమిరెడ్డి, జిల్లా నాయకులు డాక్టర్ గుర్రం లక్ష్మీనరసింహారెడ్డి, అవిశెట్టి అవిలిమల్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘం మండలాధ్యక్షులు మొగులపల్లి సోమయ్య, అమనగంటి వెంకటరెడ్డి, బద్దం నాగార్జున రెడ్డి, ఎడ్ల శ్రీను, మహమ్మద్ అలీ, పురుగుల వెంకన్న, మందుల సురేష్, పురుగుల నరసింహ, భయని చంద్రశేఖర్, బద్దం నాగార్జున రెడ్డి, సజ్జనం మనోహర్, సజ్జనం పాండు తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

## మండల ప్రథమ, ద్వితీయ ర్యాంకర్లను అభినందించిన ఎమ్మెల్యే



**నాంపల్లి, మే, 15 (ప్రజాజ్యోతి) :** ఇటీవల ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో మండల కేంద్రంలోని స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు 567 మార్కులతో కర్నాటి భువన మరియు వల్లపు శ్రీజ ఇద్దరు విద్యార్థులు మండల మొదటి ర్యాంకును, 562 మార్కులతో మారపాకుల జశ్విత మండల రెండవ ర్యాంకులను సాధించినందులకు గాను మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గురువారం నాడు తన నివాసంలో ఘనంగా సన్మానించి అభినందించారు. గ్రామీణ ప్రాంతంలో విద్యనభ్యసిస్తూ ఇంత మంచి మార్కులు సాధించినందుకు గాను విద్యార్థులను మరియు వారి తల్లిదండ్రులను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పట్టుదలతో చదువుతూ.. ఉన్నత లక్ష్యాల వైపు పయనిస్తూ... పుట్టిన గ్రామానికి, కన్న తల్లిదండ్రులకు, చదివిన పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆశించారు. గ్రామీణ ప్రాంతంలో కార్పొరేట్ స్థాయిలో పాఠశాలను స్థాపించి, ప్రతి సంవత్సరం 100% ఫలితాలతో మండల మొదటి ర్యాంకులను సాధిస్తున్నందుకుగాను గాంధీజీ విద్యాసంస్థల యాజమాన్యంను, ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు, చండూర్ మున్సిపల్ చైర్మన్, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, విద్యాసంస్థల డైరెక్టర్లు సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు, ఉపాధ్యాయులు కందుల కృష్ణయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## హామీని అమలు చేసిన కౌన్సిలర్ దేశపాక లత రాజేష్



**చిట్యాల మే 15(ప్రజాజ్యోతి ప్రతినిధి):** ఎన్నికల్లో హామీ మేరకు తన 7 వ వార్డులో ఆడపిల్ల పెళ్లయితే ఆడపడుచు పెళ్లి కానుకగా 15116 ఇస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఇచ్చిన హామీ ప్రకారము శుక్రవారం తన 7 వార్డుకి చెందిన చింత సువర్ణ – దాసు కూతురి వివాహానికి రూ 15116/- అందివ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, పోకల ఏసురత్నం,బోడ శ్రీను పాల శివ, దేశపాక ఇస్త్రారి నాగరాజు, కుక్కల వీరేష్, నవీన్, అభిషేక్, వార్డు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## లారీల లోని ధాన్యాన్ని వేగంగా అన్లోడ్ చేయాలి



**మోత్కూరు, మే 15 (ప్రజా జ్యోతి) :** లారీల లోని ధాన్యాన్ని రైస్ మిల్లుల వద్ద వేగంగా అన్లోడ్ చేయాలని ఎంపీ ఓ పైల జనార్ధన్ రెడ్డి రైస్ మిల్లుల యజమానులను ఆదేశించారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశాల మేరకు ఐకెపి సింగిల్ విండో ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో ధాన్యం కొనుగోలు సేకరణ చేసే ధనలక్ష్మి ,రామకృష్ణ పార్ బాయిల్డ్ రైస్ మిల్లులను శుక్రవారం ఆయన సందర్శించి పరిశీలించారు. మిల్లులలో ధాన్యం లారీల అన్లోడింగ్ ప్రక్రియ, రిజిస్టర్ల నిర్వహణ అంశాలపై వివరాలను పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి రోజువారీగా ఎన్ని లారీలు వస్తున్నాయి? ఎన్ని లారీల్లో అన్లోడింగ్ చేస్తున్నారు. హమాలీలు సరిపడా అందుబాటులో ఉంటున్నారా? ధాన్యం సేకరణ రిజిస్టర్ల నిర్వహణ అంశాలపై మిల్లు యజమానులతో ఎంపీ ఓ చర్చించారు. ధాన్యానికి సరిపడా స్థలము, బ్యాగులను ఏర్పాటు చేసుకోవాలని రైస్ మిల్ యజమానులు టి శ్రీనివాస్, వెంకటేశ్వర్లకు ఎంపీఓ ఆదేశాలు జారీ చేశారు.

## ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి



**మోత్కూరు, మే 15 (ప్రజాజ్యోతి) :** రానున్న వర్షాకాలంని దృష్టిలో పెట్టుకొని ధాన్యం కొనుగోలు ను వేగవంతం చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కడియం రామచంద్రయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మోత్కూర్ మండల పరిధిలో నీ అనాజిపుర గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించి మాట్లాడారు. రైతులు ఆరుగాలం పండించిన పంట ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం కొనక పోవడం దుర్మార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా మోత్కూర్ అధ్యక్షులు, భీమిడి తిరుమలరెడ్డి, రాష్ట్ర నాయకులు దండ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు ఏనుగు జితేందర్ రెడ్డి, గౌరు శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు గుంటి సతీష్, తీగల శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం మహా దానం



**– అన్ని దానాల కంటే రక్తదానం గొప్పది**

**కోదాడ టౌన్ ,మే 15 (ప్రజాజ్యోతి):** కోదాడఅన్ని దానాల కంటే రక్తదానం గొప్పదని ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరు రక్తదానం చేసినట్లయితే మరి ఒకరి ప్రాణం కాపాడవచ్చు అని ఎంబీఎం ట్రస్టు సభ్యులు అన్నారు. కోదాడ పట్టణానికి చెందిన సిహెచ్ మణి చందనకు కోదాడ ధరణి హాస్పిటల్ నందు ఆపరేషన్ నిర్వహించటానికి అత్యవసరంగా ఏ పాజిటివ్ బ్లడ్ అవసరం అని డాక్టర్ చెప్పడంతో అనంతగిరి మండలం వెంకట్రాంపురం గ్రామానికి చెందిన 19 వ వార్డు మెంబర్ పర్వతం శ్రీను మణి చందనకు బ్లడ్ ఇచ్చారు. మణి చందన కుటుంబం సభ్యుల తరపున వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంబిఎం ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైటిపిఎస్‌సిఇ రమేష్ బాబును సన్మానించిన యూనియన్ నాయకులు



**దామరచర్ల, మే 15, (ప్రజాజ్యోతి) :**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మాణం చేపట్టిన యాదాద్రి ధర్మల్ పవర్ స్టేషన్ (వై టి పి ఎస్ )లో 3వ యూనిట్‌సి ఓడిని విజయవంతంగా పూర్తి చేసినందుకు గాను శుక్రవారం తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఎస్సీ మరియు ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం తరపున నాయకులు వై టి పి ఎస్ స్టేజ్ – 2 చీఫ్ ఇంజనీర్ రమేష్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి, ఘనంగా సత్కరించారు. 4000 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం గల వై టి పి ఎస్ లో 800 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం గల ఐదు యూనిట్లను నిర్మిస్తున్నారు. వీటిలో ఇప్పటికే యూనిట్ 1,2, 4 వ,యూనిట్లు నిర్మాణం పూర్తి చేసుకుని విద్యుత్ ఉత్పత్తి సాధిస్తుండగా, రెండు రోజుల క్రితం మూడవ యూనిట్ సి ఓ డి పూర్తిచేసుకుని ఉత్పత్తి ప్రారంభించింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం కావటానికి ముందుండి నడిపించిన సీఈ రమేష్ బాబు కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జన్కో వర్కింగ్ ప్రెసిడెంట్ తిప్పారపు రమేష్, స్టేజ్ -2 రీజినల్ ప్రెసిడెంట్ చిలుముల శివ, కార్యదర్శి ధారా ప్రసాద్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## రైతుకు అండగా ప్రజా ప్రభుత్వం

## చివరి గింజ వరకు కొనుగోలు : ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్





- దేశ చరిత్రలోనే అత్యధిక వరి ఉత్పత్తి తెలంగాణలోనే
- తాలు, చెత్త పేరుతో రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు
- ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాలను రైతులు నమ్మొద్దు

**మల్లేపల్లి, మే 15,(ప్రజాజ్యోతి) :** నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగం దేశ చరిత్రలోనే అత్యధికంగా వరి ధాన్యాన్ని పండించిందని తెలిపారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం చివరి గింజ వరకు మద్దతు ధరతో కొనుగోలు చేయడానికి కట్టుబడి ఉందన్నారు. దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో నిర్వహించిన ధాన్యం కొనుగోలు సేకరణ సమీక్ష సమావేశంలో అధికారులు, రైస్ మిల్లర్లు, ట్రాన్స్‌పోర్ట్ ప్రొవైడర్లతో కలిసి ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ధాన్యం సేకరణ, మద్దతు ధర, తూకాల్లో పారదర్శకత, గోనె సంచుల లభ్యత, సేకరించిన ధాన్యాన్ని మిల్లులకు తరలింపు వంటి అంశాలపై అధికారులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. లారీల కొరత, హమాలీల సమస్యలు ఉన్న ప్రాంతాల్లో అదనపు లారీలు, డీసీఎంలను వినియోగించి ధాన్యం తరలింపును వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ధాన్యంలో తాలు, చెత్త పేరుతో మిల్లర్లు కటింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతుల పక్షపాతి ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో ఆలస్యం జరిగేదని, ఖమ్మంలో రైతులకు సంకెళ్లు వేసి జైలుకు పంపిన ఘటనలను గుర్తుచేశారు. ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం వరి సాగును ప్రోత్సహిస్తూ మద్దతు ధరతో పాటు సన్నవడ్లకు బోనస్ కూడా అందిస్తోందన్నారు. దేశ చరిత్రలోనే అత్యధికంగా వరి ధాన్యం పండడంతో కొన్నిచోట్ల స్వల్ప ఇబ్బందులు తలెత్తుతున్నాయని, అయినప్పటికీ ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం రూ.22 వేల కోట్లతో సుమారు 85 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని ఈ యాసంగిలో కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. చివరి గింజ వరకు మద్దతు ధరతో కొనుగోలు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ సమావేశంలో దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, డీఎస్పీ, తహసీల్దార్లు, పోలీస్ శాఖ అధికారులు, రైస్ మిల్లర్లు, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

- మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్
- నెల రోజులు దాటినా ధాన్యం కొనుగోళ్లు లేవు
- కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల పడిగాపులు
- వెంటనే యుద్ధ ప్రాతిపదికన వడ్ల కొనుగోళ్లు పూర్తి చేయాలి





**మల్లేపల్లి, మే 15,(ప్రజాజ్యోతి) :** కొండమల్లెపల్లిలో బిఆర్‌యస్ నిర్వహించిన మహా ధర్నా కార్యక్రమంలో రమావత్ రవీంద్ర కుమార్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పంట కొనుగోళ్ల విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఆయన మాట్లాడుతూ రైతులు 40 రోజులుగా కొను గోలు కేంద్రాల వద్దే పడిగాపులు కాస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. ఎన్నికల ముందు రైతులకు భారీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు రైతులను నట్టేట ముంచిందని విమర్శించారు. పేరుకే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారని, కానీ ఒక్క గింజ ధాన్యం కూడా ప్రభుత్వం కొనడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్యాగులు లేవు.. కాంటాలు పెట్టరు.. లారీలు రావు.. నెలలు గడిచినా కొనుగోళ్లు లేవు అంటూ రైతుల దుస్థితిని వివరించారు. కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వం తరుగు పేరిట 2 కేజీలు, మిల్లర్లు మరో 3 కేజీలు కట్ చేస్తూ రైతులను నష్టపరుస్తున్నారని ఆరోపించారు. వర్షాలు పడకముందే యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పంట తడిసి రైతులు మరింత నష్టపోకముందే అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు వెంటనే కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతుల కష్టాలను తెలుసుకోవాలని సూచించారు. సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందన్నారు. రైతులకు యూరియా అందక లైన్లలో నిలబెట్టిన ప్రభుత్వం, ఇప్పుడు పండించిన పంటను కూడా కొనకుండా రైతన్నను ఆగం చేస్తోందని విమర్శించారు. ఢిల్లీ చుట్టూ తిరగడం మానేసి రైతుల సమస్యలపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రికి సూచించారు. ఇప్పటికైనా ఎలాంటి ఆంక్షలు లేకుండా సకాలంలో వడ్లు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు, అన్ని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ చట్టాన్ని తీసివేస్తే

# మోడీ పతనం తప్పదు







**– వ్యకాస రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య**

**చిట్యాల మే 15 (ప్రజాజ్యోతి ప్రతినిధి):** విబిజి రాంజీ చట్టాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున ఉపాధి హామీ చట్టరక్షణకై దేశవ్యాప్త గ్రామీణ సమ్మె నిరసన కార్యక్రమంలో భాగంగా చిట్యాల మండలంలోని నేరడ ఉరుమడ్ల పెద్దకాపర్తి గ్రామాల్లో జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సంపద సృష్టించడంలో వ్యవసాయ కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నారని గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తు ఉపాధి హామీ చట్టం ద్వారా చెరువులో పూటికతీత గట్ల నిర్మాణాలు మట్టి పనులు వ్యవసాయ భూములకు రహదారులు అలాగే కాలువలు నిర్మించడంలో పడవగా ఉన్న భూములను ఉపాధి హామీ ద్వారా సేద్యం లోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఉపాధి కార్మికుల పొట్ట గొట్టి పేదలకు ఉపాధి హామీ చట్టాన్ని దూరం చేసే కుట్రలో భాగంగా ఎత్తివేసి విబి జి.రామ్ జి అనే కొత్త బిల్లు తెచ్చిఉపాధిని దూరం చేసే కుట్రలో భాగా మేనని పనిచేసే ప్రదేశాలలో మౌలిక వసతులు కల్పించడం లేదు దీని ఫలితంగా కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. చేసిన పనికి ఎంతో కూలి వస్తుందో చెప్పకుండా వారం వారం డబ్బులు పే స్లిప్పులు ఇవ్వకుండా కార్మికులను ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఇప్పటికైనా ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పనిచోట కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

ఉపాధిలోపని చేస్తున్న కార్మికులకు సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజు కూలి 800 వందల రూపాయలు ఇవ్వాలి అలాగే ఈ కేవైసీ విధానాన్ని ఎత్తివేసి, పని ప్రదేశంలో త్రాగునీరు నీడ కోసం టెంట్ మెడికల్ వంటి సౌకర్యాలు కల్పించాలని, విబిజి రాంజీ పథకాన్ని రద్దుచేసి యధావిధిగా జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశములో 30 కోట్ల మంది వ్యవసాయ కార్మికులు ఉపాధి పై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారని వారందరి నోట్లో మట్టి కొట్టే విధానం మోడీ ప్రభుత్వం మార్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రదేశంలో ప్రమాదాలు జరిగితే ఉచిత వైద్యశీ అందించి కార్మికులందరికీ ఉచిత బీమా సౌకర్యం కల్పించి మరణించిన కుటుంబాలకు 20 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. ఉపాధి కార్మికులకు పారా తట్టా గడ్డపార గొడ్డలి వంటి పనిముట్లు ఇవ్వాలని, వి బి జి రాంజీలో 60 శాతం కేంద్ర ప్రభుత్వం 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వాలని నిర్ణయించడం దారుణమని మొత్తం కేంద్ర ప్రభుత్వమే ఇవ్వాలని పని ప్రదేశంలో రెండు పూటలా ఫోటో తీసే విధానం (ఫోటో క్యాప్చర్) రద్దు చేసి ఉపాధి సిబ్బందిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు డాక్టర్ కల్లూరు కుమారస్వామి ఫీల్డ్ అసిస్టెంట్లు మల్లేశం, రమేష్, వడ్డెగాని రాధా, కార్మిక సంఘం నేరడ గ్రామం అధ్యక్షులు ఐతరాజు లావణ్య, కార్యదర్శి వల్లపు పద్మ, పెద్దకాపర్తి గ్రామ అధ్యక్షులు ఏర్పుల దామోదర్, కార్యదర్శి బడే లావణ్య, ఉరుమట్ల గ్రామ అధ్యక్షులు గురజా లావణ్య, కార్యదర్శి ఉడుగు లీలావతి, సంఘ నాయకులు సాగర్ల మాధవి, వరికుప్పల మంజుల, చిలువేరు సైదమ్మ, రాపోలు మాధవి, ఏర్పుల మల్లేశ్వరి, మంత్రి వెంకటమ్మ, పొట్లపల్లి సావియా, సిరిసి యాదయ్య, గుండెబోయిన శిల్ప, ఆమన గంటి అలివేలు, తదితరులు పాల్గొన్నారు.

## వరి కొయ్యల దహనంతో భూసారానికి చేటు

- రైతులకు అవగాహన కల్పించిన అధికారులు, శాస్త్రవేత్తలు
- వరి కొయ్యలను కాలిస్తే పర్యావరణానికే కాదు, ఆరోగ్యానికీ ముప్పే!
- పొలాల్లో వరి కొయ్యలను కాల్చవద్దు..
- కలియదున్నడమే మేలు
- కాపుగల్లు పాక్స్ చైర్మన్ నంబూరి సూర్యం



**కోదాడ రూరల్, మే 15(ప్రజాజ్యోతి) :** వరి కోతల అనంతరం పొలాల్లో వరి కొయ్యలను తగులబెట్టడం వల్ల భూసారం తీవ్రంగా దెబ్బతింటుందని కాపుగల్లు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ నంబూరి సూర్యం రైతులకు విజ్ఞప్తి చేశారు. గురువారం కోదాడ మండల కేంద్రంలో వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు మరియు ప్రజాప్రతినిధుల సంయుక్త ఆధ్వర్యంలో వరి కొయ్యలను కాల్చడం వల్ల కలిగే అనర్థాలపై రైతులకు విస్తృత అవగాహన సదస్సు నిర్వహించారు.?ఈ సందర్భంగా నంబూరి సూర్యం మరియు వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ,వరి కొయ్యలను తగులబెట్టడం వల్ల నేలలోని విలువైన సేంద్రియ పదార్థాలతో పాటు నత్రజని, భాస్వరం, పొటాషియం, జింకు, సల్ఫర్ వంటి పోషకాలు పూర్తిగా నశించిపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. కొయ్యలను కాల్చడం వల్ల భూమి గట్టిపడి, నీటిని నిల్వ ఉంచుకునే సామర్థ్యాన్ని కోల్పోతుందని శాస్త్రవేత్తలు హెచ్చరించారు. దీనివల్ల తదుపరి పంటలకు తేమ అందక, చివరికి దిగుబడులపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు.

**ఆరోగ్యానికి ముప్పు.. పర్యావరణ కాలుష్యం**

వరి మొదులను కాల్చడం ద్వారా వెలువడే దట్టమైన పొగ వల్ల వాతావరణం కలుషితం కావడమే కాకుండా, ప్రజలు ముఖ్యంగా రైతులు శ్వాసకోశ సంబంధిత వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని అధికారులు స్పష్టం చేశారు. వరి కొయ్యలను తగులబెట్టే అలవాటును మానుకొని, వాటిని పొలంలోనే ఉంచి రోటవేటర్‌తో కలియదున్నడం వల్ల భూమికి మేలైన సేంద్రియ ఎరువుగా మారుతుందని హితవు పలికారు.??ఈ అవగాహన కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రశాంతి, ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్తలు రజనీకాంత్, శ్రీనివాసరావు, మండల వ్యవసాయ అధికారి పాలెం రజని, వ్యవసాయ విస్తరణ అధికారులు ఝాన్సీ, సల్మా మరియు స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ధాన్యం దిగుమతులలో రైస్ మిల్లర్ల నిర్లక్ష్యాన్ని సహించం

- మిషన్ మోడ్‌లో ధాన్యం అన్ లోడింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి
- కొనుగోలు కేంద్రాల దగ్గర స్టాక్ ఉన్న ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలి
- కేంద్రాలకు వచ్చే ధాన్యాంని బట్టి రవాణా శాఖ అధికారులు సరిపడా ట్రాక్టర్లను సమాకూర్చాలి
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్






**మెదక్ (ప్రజాజ్యోతి ) మే 15 :** జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం దిగుమతి ప్రక్రియను మిషన్ మోడ్ లో వేగవంతం జరగాలని జిల్లా కలెక్టర్ ప్రతి మాసింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లాలో సాఫీగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ, కొనుగోలు చేసిన ధాన్యం దిగుమతులు , తదితర అంశాలపై అదనపు కలెక్టర్ నగేష్ . అదనపు ఎస్పీ విక్రాంత్ సింగ్ , ఆర్డీవోలు,సివిల్ సప్లై, కోపరేటివ్,తహాసిల్దార్లు, ఎంపీడీవోలు పోలీస్, డిఆర్ డిఓ అధికారులతో కలెక్టరేట్ కార్యాలయం నుండి గూగుల్ మీట్ ఏర్పాటు చేసి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం వరి ధాన్యం కేంద్రాలను ఏర్పాటు చేసి నిబంధనల మేరకు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో జిల్లాలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు త్రాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి కేటాయించిన రైస్ మిల్లులకు, గోదాముల కు తరలించడం జరుగు తుందని తెలిపారు.జిల్లాలో రైతులు ఇబ్బందులు పడకుండా కేంద్రాలకు వచ్చే ధాన్యాంని బట్టి రవాణా శాఖ అధికారులు సరిపడా ట్రాక్టర్ లను సమకూర్చాలన్నారు. వరి కొనుగోలు, దిగుమతి ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రస్తుతం కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిషన్ మోడ్ లో మిల్లులకు తరలించాలని, ధాన్యం దిగుమతుల విషయంలో మిల్లర్లు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం రవాణా విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించా రు.కొనుగోలు కేంద్రాల్లో తూకం, రవాణా, గన్నీ బ్యాగుల సరఫరా, హమాలీల ఏర్పాటు వంటి అంశాల్లో అలక్ష్యంగా వ్యవహరించకూడదన్నారు. రైస్ మిల్లులు, గోదాములకు తరలించబడిన ధాన్యాన్ని వేగంగా దిగుమతి చేసుకోవా లని, అవసరమైతే హమాలీల సంఖ్యను పెంపొందించుకోవాలని తెలిపారు. కార్మిక శాఖ సహాయ కమిషనర్ ఆధ్వర్యంలో హమాలీలను ఏర్పాటు చేయడం జరిగిందని, వరి ధాన్యం దిగుమతి త్వరితగతిన చేపట్టాలని తెలిపారు. రోజుకు కనీసం 10 నుంచి 15 లారీల ధాన్యాన్ని దిగుమతి చేయాలని తెలిపారు. ఈ గూగుల్ మీట్లో జిల్లా పౌరసరఫరాల అధికారి నిత్యానంద్, డిఎం సివిల్ సప్లై జగదీష్, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు






-
బడీడు పిల్లలందరూ బడిలోనే ఉండాలి
- ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి
- విద్యాధికారి మధు మోహన్

**మెదక్ (ప్రజాజ్యోతి ) మే 15 :** రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమం ఈనెల 14వ నుండి 19 వరకు విద్యాశాఖ అధికారులు ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం రెండవ రోజు శుక్రవారం హవేలీ ఘనపూర్ మండల పరిధిలోని.పిఎంశ్రీ ఉన్నత పాఠశాల కూచన్ పల్లిలో బడిబాటలో భాగంగా ఉపాధి హామీ పథకం వారి దగ్గరికి వెళ్లి అవగాహన నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల పనితీరును వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాధికారి నాచారం మధుమోహన్ మరియు ఉపాధ్యాయ బృందం కూచన్ పల్లి గ్రామంలోని ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న వారి దగ్గరికి వెళ్లి గ్రామంలోని విద్యార్థుల అందరిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరడమైనది.వారిని ఉద్దేశించి మధు మోహన్ ప్రసంగిస్తూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని ప్రైవేట్ పాఠశాల వైపు మొగ్గుచూపకుండా గ్రామంలోని అందరూ కూడా మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వ పాఠశాలలో బలోపేతం చేయాలని మరియు బడీడు పిల్లలంద రూ పాఠశాలలో ఉండే విధంగా తల్లిదండ్రులు చూడాలని ఆయన కోరారు.ప్రవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తున్నాయని ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల వసతులు సమ కురుస్తున్నామని విద్యార్థుల తల్లిదండ్రులు కూడా మాకు సహకరించి గ్రామంలోని విద్యార్థులు అందరిని ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలలో వచ్చే విధంగా చూడాలని మరియు గత సంవత్సరం కూచన్ పల్లి ఉన్నత పాఠశాలలో వచ్చిన పదవ తరగతి ఫలితాలు వారికి వివరించారు.ప్రభుత్వ పాఠశాలలో కూడా అనుబవ జ్ఞులయైన ఉపాధ్యాయులచే బోధన జరుగు తుందని ...విద్యకు సంబంధించిన విషయాలే కాకుండా స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు కూడా ప్రవేశపెట్టామని అందులో భాగంగా ప్రతి పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్లు ,గ్రంధాలయాలు యోగా మరియు సైన్స్ ల్యాబ్లు కూడా అందుబాటులో ఉన్నాయన్నారు.వాటిని వినియోగించుకొని తల్లిదండ్రులు అందరు కూడా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు జాయిన్ చేయగలరని ఆయన వారి ఉద్దేశించి కోరారు. ఈ అవగాహన కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు శివరాజ్ ఎల్ . మల్లారెడ్డి, ఎల్లం, కొండల్ రెడ్డి, రాజు, సందీప్ రెడ్డి, అరుణ్, ఎమ్మార్సీ సిబ్బంది ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చిల్లపల్లి గ్రామంలో భారీ చోరీ ఘటన

## - ఘటనాస్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు







**పెద్ద శంకరంపేట్ (ప్రజా జ్యోతి) మే 15 :** మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చిల్లపల్లి గ్రామంలో గురువారం అర్ధరాత్రి చోరీ ఘటన చోటుచేసుకుంది. గ్రామంలోని తాళాలు వేసి ఉన్న నాలుగు ఇండ్లలో గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. ఇంట్లో ఉన్న నగదు, బంగారు ఆభరణాలు, విలువైన వస్తువులను అపహరించినట్లు బాధితులు తెలిపారు. ఘటన విషయం తెలుసుకున్న వెంటనే మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఘటనాస్థలానికి శుక్రవారం చేరుకుని చోరీ జరిగిన ఇండ్లను పరిశీలించారు. ప్రతి ఇంటిని సందర్శించి పరిస్థితులను తెలుసుకున్నారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి జరిగిన ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, బాధితులకు పోలీసులు అండగా ఉంటారని, నిందితులను త్వరలోనే గుర్తించి అరెస్ట్ చేస్తామని భరోసా ఇచ్చారు. చోరీ ఘటనపై క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ సహాయంతో ఆధారాలను సేకరిస్తున్నామని తెలిపారు. గ్రామ పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరా ఫుటేజ్‌ను పరిశీలిస్తూ ప్రత్యేక బృందాలతో దర్యాప్తు కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామాల్లో రాత్రి పహారాను మరింత పెంచాలని అధికారులను ఆదేశించిన ఎస్పీ, అనుమానాస్పద వ్యక్తుల సమాచారం వెంటనే పోలీసులకు అందించాలని ప్రజలను కోరారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్పీ సూచించారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా చోరీలు, అనుమానాస్పద వ్యక్తుల కదలిక లను గుర్తించడం సులభమవు తుందని తెలిపారు. కావున ప్రతి గ్రామంలో ప్రజలు తమ భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అలాగే శుభకార్యాలు లేదా ఇతర పనుల నిమిత్తం ఇంటికి తాళం వేసి వెళ్లే సమయంలో ఇంట్లో నగదు, బంగారు ఆభరణాలు వంటి విలువైన వస్తువులు ఉంచరాదని తెలిపారు. వీలైతే వాటిని తమ వెంట తీసుకెళ్లాలని, లేకపోతే నమ్మకస్తులైన వ్యక్తుల వద్ద గాని లేదా బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవాలనిసూచించారు.ఈ కార్యక్రమంలో మెదక్ డియస్పీ ప్రసన్న కుమార్, సీఐలు రేణుక రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, కృష్ణమూర్తి, ఎస్ఐలు ప్రవీణ్ రెడ్డి, శంకర్, పెద్ద శంకరంపేట్ పోలీసులు, క్లూస్ టీమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో నిఘా వ్యవస్థను బలోపేతం చేయాలి







-
ప్రతి రోజు సాయంత్రం వాహన తనిఖీలు నిర్వహించాలి
- అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా
- పాపన్నపేట పీఎస్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎస్పీ శ్రీనివాసరావు

**మెదక్ (ప్రజాజ్యోతి ) మే 15 :** మెదక్ జిల్లా పాపన్న పేట పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరా వు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లోని వివిధ విభాగాలను పరిశీలిం చిన ఆయన రికార్డుల నిర్వహణ, పెండింగ్ కేసుల స్థితి, సీసీ కెమెరాల పనితీరు, స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, సిబ్బంది విధి నిర్వహణ తదితర అంశాలను సమీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. కేసుల దర్యాప్తులో వేగం పెంచి బాధితులకు త్వరితగతిన న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదు దారుడితో మర్యాదపూర్వ కంగా వ్యవహరించాలని తెలిపారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, బాధితుల సమస్యలను ఓర్పుతో విని వెంటనే స్పందించాలని ఆదేశించారు. ప్రతి ఫిర్యాదును నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల్లో పోలీసులపై నమ్మకం పెరిగేలా సేవాభావంతో విధులు నిర్వహించాలని సిబ్బందికి తెలిపారు.గ్రామాల్లో నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని, రాత్రి వేళల్లో పహారా నిర్వహణను కట్టుదిట్టం చేయాలని సూచించారు. ప్రజల్లో భద్రతాభావం పెరిగేలా విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం నిర్వహించాలని, ట్రాఫిక్ నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలు, ఫేక్ వార్తలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ తనిఖీలో డీసీఆర్బి ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి, పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు జ్ఞాన విప్లవానికి కేంద్రాలు

## - జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి





**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) మే 15:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" (99 రోజుల కార్యాచరణ)లో భాగంగా మే 11 నుంచి 17 వరకు జరుగుతున్న విద్యా వారోత్సవాలు జిల్లాలో ఉత్సాహంగా కొనసాగుతున్నాయి.ఈ సందర్భంగా శుక్రవారం వెల్దుర్తి పట్టణంలో లైబ్రరీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి విద్యార్థులు, యువతతో కలిసి గ్రంథాలయాన్ని సందర్శించి పుస్తకాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,పుస్తకం మనిషికి నిజమైన స్నేహితుడు. విద్యార్థులు సోషల్ మీడియాతో పాటు పుస్తక పఠనానికి కూడా సమయం కేటాయించాలని, గ్రంథాలయాల ద్వారా విజ్ఞానం, ఆలోచనా శక్తి, వ్యక్తిత్వ వికాసం పెరుగుతాయని పేర్కొన్నారు.విద్యా వారోత్సవాల ద్వారా విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెంపొందించడంతో పాటు సమాజంలో విజ్ఞాన వాతావరణం నెలకొల్పడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దండెం ఆదర్శ్, ఉపసర్పంచ్ కమ్మరి శ్రావణ్, నాలాచెరువు కృష్ణ గౌడ్, అంగడిపేట శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, లైబ్రరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న

# నిరుద్యోగులకు అండగా గ్రంథాలయ సంస్థ చైర్మన్

## - అవసరమైన పుస్తకాలను సమకూర్చుతాం - గ్రంథాలయ సంస్థ చైర్మన్ దరిపల్లి చంద్రం





**సిద్దిపేట,మే 15 (ప్రజాజ్యోతి):-** పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దరిపల్లి చంద్రం అన్నారు.నిరుద్యోగులకు అవసరమైన సౌకర్యాలు కల్పించటంతో పాటు పోటీ పరీక్షలకు అవరమైన పుస్తకాలు అందుబాటులో ఉంచేందుకు కృషి చేస్తామన్నారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాడు గ్రంథాలయ దినోత్సవం కార్యక్రమాన్ని జిల్లా గ్రంథాలయం కార్యాలయంలో జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి జిల్లా గ్రంథాలయ చైర్మన్ దారిపల్లి చంద్రం పాల్గొన్నారు. ఈ సందర్భంగా దరిపల్లి చంద్రం మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా పాలన వారోత్సవాలను నిర్వహిస్తున్న సందర్భంగా అధికారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకువెళ్లేందుకు కృషి చేయాలన్నారు.

# ప్రజలకు అండగా టీఆర్ఎస్

## - సిద్దిపేటలో పార్టీ బలోపేతమే లక్ష్యం - యువనేత గణేష్ రెడ్డి






**నంగునూరు,మే 15(ప్రజాజ్యోతి):-**ప్రజలకు అండగా ఉండేది తెలంగాణ రక్షణ సేన మాత్రమేనని యువనేత ఒరిగంటి గణేష్ రెడ్డి అన్నారు. నంగునూరు మండలం బద్ది పడగ గ్రామానికి చెందిన గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో టిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కవిత సమక్షంలో నంగునూర్ మండల బద్దిపడగ గ్రామ యువకులు గొడుగు మహేష్, తేలుకుంట్ల సాయి కుమార్, కొప్పుల సాయి కుమార్ రెడ్డి, అశోక్ కుమార్ రెడ్డి తో పాటు మరో 20 మంది టిఆర్ ఎస్ పార్టీ సభ్యత్వం స్వీకరించారు. పార్టీ సిద్ధాంతాలు, ప్రజాసేవకు ఆకర్షితులై నిర్ణయం తీసుకున్నట్లు గణేష్ రెడ్డి తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని,పార్టీ తీసుకునే కార్యక్రమాలను బలంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పార్టీ అధ్యక్షురాలు ఆదేశించారని, త్వరలోనే సిద్దిపేటలో నిర్వహించే కార్యక్రమానికి హాజరవుతామని హామీ ఇచ్చారన్నారు.

# పదవి ఉన్నా లేకున్నా ప్రజల సేవలోనే

## - తాజా మాజీ కౌన్సిలర్ సులోచన శ్రీనివాస్ రెడ్డి





**సిద్దిపేట, మే 15(ప్రజాజ్యోతి):-** పదవి ఉన్నా లేకున్నా ప్రజల సేవలోనే ఉంటానని 15 వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ పాతూరి సులోచన శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఇటీవలే పదవి కాలం ముగియగా శుక్రవారం నాడు బీఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇమాంబాద్ లోని రెడ్డి సంఘంలో శాలువాలు కప్పి,పూలమాలలు వేసి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సులోచన శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మాజీ మంత్రి హరీష్ రావు సహకారంతో,వార్డు బీఆర్ ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, ప్రజలందరి దీవేనలతో వార్డు కౌన్సిలర్ గా ఐదేండ్లు పాటు సేవ చేసే భాగ్యం కల్పించినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. హరీష్ రావు సహకారం, తాజా మాజీ మునిసిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో వార్డును అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేశానన్నారు. పదవి ఉన్నా లేకున్నా ప్రజల సేవలోనే ఉంటానని, రాబోయే రోజుల్లో పార్టీ తీసుకునే కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ పార్టీ నాయకులు గూడ సత్తిరెడ్డి, మెడిశెట్టి శ్రీనివాస్, పుల్లూరు యాదయ్య, రాజయ్య, బాగి కనకయ్య, నాయిని మధుసూదన్ రెడ్డి, మార్క వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఉసురు పోసుకోవద్దు



**చిన్నకోదూరు, మే15, (ప్రజాజ్యోతి):-**ఆరుగాలం పండించిన పంటను కొనకుండా కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెట్టి ఉసురు పోసుకుంటుందని మెట్పల్లి సర్పంచ్ ధర్మపేట తిరుపతిరెడ్డి మండిపడ్డారు. అన్నం పెట్టే రైతన్నను ఇబ్బందులు పెడితే ప్రభుత్వాలు తుడుచుకు పెట్టకపోతాయని విమర్శించారు. మండల కేంద్రంలోని అల్లిపూర్ సొసైటీలో గత 45 రోజులుగా కొనుగోళ్ళు లేక పొద్దుతిరుగుడు పంట వేసిన రైతన్నలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పొలం పనులలో నిత్యం బిజీగా ఉండే రైతన్న మా పంట కొనాలంటూ రోడ్డుకే పరిస్థితి ఎందుకు వచ్చిందంటూ ప్రశ్నించారు. రైతు ప్రభుత్వం అంటూ చెప్పుకునే రాష్ట్ర ప్రభుత్వం రైతులను ప్రతి విషయంలో ఇబ్బందులకు గురిచేస్తుందని, పండించిన పంటను కొనుగోలు చేయకుండా రైతులను నానా అవస్థలకు గురి చేయటం మహా పాపమన్నారు. రోజుల తరబడి కొనుగోలు కేంద్రంలో పేరుకుపోయిన పంటను కొనుగోలు చేయకపోతే రెండు మూడు రోజుల్లో రైతు మహా ధర్నా చేపట్టడం జరుగుతుందని రైతుల పక్షాన హెచ్చరిస్తున్నామన్నారు.

## అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ మరమ్మతులతో 13వ వార్డులో సమస్య పరిష్కారానికి చర్యలు



**పరిగి, మే 15 (ప్రజాజ్యోతి):** పరిగి మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులోని ఖాన్ కాలనీలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉండడంతో కాలనీవాసులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన వార్డు కౌన్సిలర్ మీర్ సమీనా తాహేర్ అలీ స్పందించారు. సమస్యను పరిశీలించిన అనంతరం అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ మరమ్మతు పనులను చేపట్టించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మీర్ సమీనా తాహేర్ అలీ మాట్లాడుతూ కాలనీలో పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా మున్సిపల్ సిబ్బందితో సమన్వయం చేసుకొని సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు. డ్రైనేజీ మరమ్మతులతో కాలనీవాసులకు ఉపశమనం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కైసర్, మాజీద్, అమాన్‌తో పాటు కాలనీవాసులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇటుక బట్టీలో పనిచేస్తున్న కార్మికులకు షీ టీం అవగాహన కార్యక్రమం





**కుల్కచర్ల మండలం మే15(ప్రజాజ్యోతి) :** వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, పరిగి డీఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు శుక్రవారం కుల్కచర్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంరెడ్డిపల్లి శివారులో ఉన్న ఇటుక బట్టీలో పరిగి సబ్‌డివిజన్ షీ టీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. షీ టీం ఇంచార్జ్ నర్సిములు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలపై జరుగుతున్న నేరాలు, నిర్భయ చట్టం, పోక్సో చట్టం, డయల్-100, షీ టీం హెల్ప్‌లైన్ 181, సీసీ కెమెరాల ప్రాధాన్యతపై వివరించారు. అలాగే బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, కమ్యూనిటీ పోలీసింగ్, మానవ అక్రమ రవాణా నివారణపై అవగాహన కల్పించారు. ఇక మద్యపాన నిషేధం, బ్యాంకింగ్ ఆన్‌లైన్ మోసాలు, గంజాయి నిర్మూలన, డ్రగ్స్ నిషేధం, సైబర్ నేరాల నివారణతో పాటు సైబర్ హెల్ప్‌లైన్ 1930 వినియోగంపై కార్మికులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో షీ టీం సభ్యులు సావిత్రి, శోభతో పాటు ఇటుక బట్టీ కార్మికులు పాల్గొన్నారు.

## ఇంధన ధరల పెంపుపై భారీ నిరసన

- పెంచిన ధరలను వెంటనే తగ్గించాలి
- ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి :** ఎల్.బి.నగర్ చౌరస్తాలో పెట్రోల్, డీజిల్ ధరల పెంపును వ్యతిరేకిస్తూ ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ఇంధన ధరలను పెంచి సామాన్య ప్రజలపై భారాన్ని మోపుతోందని ఆయన విమర్శించారు. ప్రజల సమస్యలపై ఎప్పటికీ మా పోరాటం ఉంటుందని భవిష్యత్తులో కూడా ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, నాయకులు, మహిళా ప్రతినిధులు, యువ నాయకులు, కార్యకర్తలు మరియు పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దవఖానకు తరలిస్తుండగా 108లో ప్రసవం తల్లిబిడ్డా క్షేమం



**ఇబ్రహీంపట్నం మే 15 ప్రజాజ్యోతి :** గర్భిణీని దవఖానకు తరలిస్తుండగా 108లో ప్రసవించగా తల్లిబిడ్డా క్షేమంగా ఉన్నారు. ఇబ్రహీంపట్నం మండలం చర్లపటేల్ గూడ గ్రామానికి చెందిన గర్భిణి సుష్మకు పురిటి నొప్పులు రావడంతో, కుటుంబ సభ్యులు 108కు సమాచారం అందించారు. సిబ్బంది వెంటనే స్పందించి వనస్థలిపురం ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా, మార్గమధ్యంలో శేరిగూడ సమీపంలో అంబులెన్స్ లోనే ప్రసవించగా పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉన్నట్లు అంబులెన్స్ సిబ్బంది చెప్పారు. అనంతరం వైద్యం కోసం వనస్థలిపురం ఏరియా ఆసుపత్రిలో చేర్పించారు. 108 సిబ్బంది ఈఎంటి భాస్కర్, నవీనును స్థానికులు అభినందించారు.

## పేదింటి ఆడపిల్ల వివాహానికి ఉప్పల ట్రస్టు ద్వారా చేయూత



**తలకొండపల్లి,మే15 (ప్రజాజ్యోతి) :** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని పాతకోటతాండలో నిరుపేద కుటుంబానికి చెందిన సభావత్ దేవు యొక్క కూతురి వివాహానికి మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గ్రామ బీఆర్ఎస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకుని తక్షణ సహాయంగా 100 కే.జీల బియ్యాన్ని శుక్రవారం గ్రామ బీఆర్ఎస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సహాయం పొందిన నిరుపేద కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ధర్మ నాయక్,ఉప సర్పంచ్ గోపి నాయక్,మాజీ సర్పంచ్ జీర్యా,యూత్ ప్రెసిడెంట్ శీను,వార్డు సభ్యులు జమ్మి పాండు,ఎస్.దుర్గేష్ యస్.లాలు,కే.జయేందర్ గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## తాండూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జ్ఞానోత్సవం ఘనంగా నిర్వహణ






**వికారాబాద్ ప్రతినిధి, మే 15(ప్రజాజ్యోతి):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాలు తాండూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఉత్సాహభరితంగా కొనసాగాయి. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఐదవ రోజు "మన గ్రంథాలయం -- జ్ఞానోత్సవం" అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ గీతా పట్నాయక్ సూచనల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు గ్రంథాలయాల ప్రాముఖ్యతపై విస్తృతంగా అవగాహన కల్పించారు. పుస్తక పఠనం వల్ల వ్యక్తిత్వ వికాసం, జ్ఞానాభివృద్ధి ఎలా సాధ్యమవుతుందో వివరించారు. అలాగే డిజిటల్ లైబ్రరీ వినియోగంపై కూడా విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ, గ్రంథాలయం విద్యార్థుల జ్ఞాన వికాసానికి మూలస్థంభమని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి ప్రతిరోజూ పుస్తకాలు చదివే అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ నారాయణరావు కళాశాల గ్రంథాలయానికి పుస్తకాలను బహుకరించి అభినందనలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎస్. లక్ష్మణ్, ఏఓ సులేమాన్ అహ్మద్, కన్వీనర్ భుఖ్య బాబు, అకాడమిక్ కోఆర్డినేటర్ ఎస్. మహేందర్ రెడ్డి, సంగమేశ్వర్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ సీహెచ్ కిషన్, సెరిఫా మరియం, కళావతి, బోధ నేతర సిబ్బంది హరి ప్రసాద్, అమర్, రవికుమార్, ఆశప్ప, వెంకటయ్య, ప్రభాకర్, రవి, ఎల్లప్ప, అనంతరాములు హాజరయ్యారు.

## వికారాబాద్‌లో ఘనంగా 'లైబ్రరీ డే' నిర్వహణ





- విద్యార్థులకు ప్రేరణగా గ్రంథాలయాలు
- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి

**వికారాబాద్ ప్రతినిధి, మే 15(ప్రజాజ్యోతి):** వికారాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయం ఆధ్వర్యంలో ఎడ్యుకేషన్ వీక్ సందర్భంగా శుక్రవారం (15 మే 2026) "లైబ్రరీ డే" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రజాపాలన--ప్రగతి నివేదిక కార్యక్రమాల భాగంగా నిర్వహించిన ఈ వేడుకలో గ్రంథాలయాల ప్రాముఖ్యతను సమాజానికి చాటిచెప్పారు. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు సేరి రాజేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకా దేవి, మండల విద్యాధికారి యన్. బాబు సింగ్ విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా సేరి రాజేష్ రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, విద్యార్థులు, ఉద్యోగార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ప్రభుత్వం గ్రంథాలయాల అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకా దేవి మాట్లాడుతూ గ్రంథాలయంలో చదవడం ద్వారా మానసిక ప్రశాంతతతో పాటు ఏకాగ్రత పెరుగుతుందని, విద్యార్థుల లక్ష్యసాధన సులభమవుతుందని అన్నారు. విద్యార్థుల కోసం ప్రభుత్వ పాఠ్యపుస్తకాలను అందుబాటులో ఉంచేందుకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి. సురేష్ బాబు మాట్లాడుతూ 1959 నుంచి గ్రంథాలయం సాధించిన ప్రగతిని వివరించారు. సిబ్బంది కొరత ఉన్నప్పటికీ మెరుగైన వసతులు కల్పించేందుకు కృషి కొనసాగుతోందన్నారు. ఈ సందర్భంగా పోటీ పరీక్షల్లో విజయం సాధించిన 13 మందిని సన్మానించారు. తరచుగా గ్రంథాలయాన్ని వినియోగిస్తున్న పాఠకులను కూడా అభినందించారు. విజేతలు తమ అనుభవాలను పంచుకుంటూ గ్రంథాలయం విజయానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది అరవింద్, స్రవంతి, సరిత, సుమారు 100 మంది విద్యార్థులు, ఉద్యోగార్థులు, పాఠకులు హాజరయ్యారు.

## దేవాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తా





- తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డిలి
- సంగమేశ్వర దేవస్థానానికి నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే

**యాలాల్ మే 15 ప్రజాజ్యోతి :** యాలాల మండలంలోని సంగంకుర్దు ప్రసిద్ధ సంగమేశ్వర దేవస్థాన అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. గ్రామ ప్రజలకు, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని ఆయన తెలిపారు. సంగమేశ్వర దేవస్థానానికి వెళ్లే భక్తులు గతంలో రహదారి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారని, ముఖ్యంగా వర్షాకాలంలో రాకపోకలు చాలా కష్టంగా మారేవని స్థానిక ప్రజలు తెలిపారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని సుమారు రూ. 2.38 కోట్ల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలే కాకుండా గ్రామాల అభివృద్ధికి ప్రతీకలుగా నిలుస్తాయని అన్నారు. సంగమేశ్వర దేవస్థానానికి ప్రతి సంవత్సరం పెద్ద సంఖ్యలో భక్తులు వస్తుంటారని, వారికి మెరుగైన రవాణా సౌకర్యాలు, తాగునీరు,విద్యుత్, విశ్రాంతి కేంద్రాలు వంటి మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దేవాలయ పరిసర ప్రాంతాలను మరింత అభివృద్ధి చేసి భక్తులకు అనుకూల వాతావరణం కల్పిస్తామని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు కూడా ఈ సీసీ రోడ్డు పూర్తవడంతో దేవాలయానికి చేరుకోవడం సులభమైందని, భక్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అభివృద్ధి పనులు చేపట్టిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహిపాల్ సంగంకుర్దు, సర్పంచ్ సుధలక్ష్మి, కొకట్ సర్పంచ్ రాజేందర్ రెడ్డి,తాండూరు మార్కెట్ కమిటీ చేర్మెన్ పట్లోళ్ల నర్సిములు యాలాల పీఏసీఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నర్సిరెడ్డి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు భీమయ్య, సంగంకుర్దు మాజీ సర్పంచ్ హన్మంత్ ముదిరాజ్ మాజీ జిల్లా అధ్యక్షులు అక్బర్ బాబా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.

## పొద్దుతిరుగుడు కొనుగోలు చేయాలంటూ చిన్నారెడ్డికి వినతి





**తలకొండపల్లి,మే15 (ప్రజాజ్యోతి) :** రంగారెడ్డి జిల్లాలోని తలకొండపల్లి మండలంలో రైతులు అత్యధిక పొద్దుతిరుగుడు పంటను పండించడం జరుగుతుంది. ఈ వార్షిక సంవత్సరంలో మండలంలో పొద్దుతిరుగుడు పంట కొనుగోళ్లు నిలిచిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనలో చెందుతున్నారని ఏఎంసీ చైర్మన్ యాట గీతనరసింహ,తలకొండపల్లి పిఏసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డిలు అన్నారు. మండలంలో కేంద్ర ప్రభుత్వం పొద్దుతిరుగుడు కొనుగోలు చేయాల్సిన కోటా పూర్తయిందని మిగిలిన పొద్దుతిరుగుడు పంటను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలంటూ శుక్రవారం ప్రగతిభవన్లో రైతులతో కలిసి ఏఎంసి చైర్మన్ యాట గీతనరసింహా, పిఏసీఎస్ తలకొండపల్లి చైర్మన్ గట్ల కేశవరెడ్డిలు రాష్ట్ర ప్రణాళిక సంఘ ఉపాధ్యక్షులు జి.చిన్నా రెడ్డికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ పొద్దుతిరుగుడు కొనుగోలు చేయకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నట్లు వినతి పత్రంలో పేర్కొన్నారు. గత 2021 సంవత్సరం నుండి రాష్ట్ర ప్రభుత్వం పొద్దుతిరుగుడు కొనుగోలుకు తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ పీఏసిఎస్ కు అనుమతులు ఇచ్చి పొద్దుతిరుగుడు కొనుగోలు చేసిందని వారు గుర్తు చేశారు. తలకొండపల్లి మండలంలో అత్యధిక పొద్దుతిరుగుడు పంటను రైతులు వేస్తారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఈ వార్షిక సంవత్సరం నేషనల్ కోఆపరేటివ్ కన్స్యూమర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎన్.సీ.సీ.ఎఫ్) ద్వారా 164 మెట్రిక్ టన్నులు పొద్దుతిరుగుడు కొనుగోలు చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం పొద్దుతిరుగుడు కొనుగోలు చేయవలసిన వాటా అయిపోయిందని వారు పేర్కొన్నారు. గత సంవత్సరం కేంద్ర ప్రభుత్వం కోటా పూర్తైన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కొనుగోళ్లు చేపట్టిందన్నరు. కానీ ఈసారి మాత్రం రోజులు గడుస్తున్నా కొనుగోళ్లపై స్పందన లేకపోవడం పట్ల రైతుల ఆందోళన చెందుతున్నారని అన్నారు. రంగారెడ్డి జిల్లాలోనే అత్యధికంగా తలకొండపల్లిలో పొద్దుతిరుగుడు పంటను పండిస్తారని పీఏసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి పేర్కొన్నారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం అకాల వర్షాలు పడుతున్న సందర్భంగా వెంటనే 2000మెట్రిక్ టన్నుల పొద్దుతిరుగుడు కొనుగోలుకు అనుమతి ఇచ్చి రైతులకు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ గీత నరసింహా,పీఏసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ,దేవుని పడకల్ సర్పంచ్ కానుగుల అనిత మల్లేష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మిట్టపల్లి అంజయ్య గుప్త, శ్యాంసుందర్ రెడ్డి నాయకులు నిరంజన్, జగ్గారెడ్డి, తిరుపతయ్య, సాయిల్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు హక్కు కోల్పోకుండా వెంటనే వెరిఫికేషన్ చేయించుకోండి

- కౌన్సిలర్ మీర్ సమీనా తాహేర్ అలీ




**పరిగి, ప్రజాజ్యోతి, మే 15 :** పరిగి పట్టణ ప్రజలు "సర్" (ఓటరు సమగ్ర సర్వే) ప్రక్రియలో భాగంగా తమ ఓటరు వివరాలను తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని మున్సిపల్ కౌన్సిలర్ మీర్ సమీనా తాహేర్ అలీ కోరారు. ఈ మేరకు గురువారం ఉదయం 9:30 గంటలకు ఎంఆర్వో కార్యాలయం నుంచి జీపీవో (వీఆర్వో) అధికారులు, బీఎల్ఓ సిబ్బంది పరిగి పట్టణంలోని మహమ్మదీయ మసీదు ఖాన్ కాలనీ లోని అప్సర్ నివాసంలో సాయంత్రం 5 వరకు ఓటర్ ఐడి వెరిఫికేషన్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు తమ వద్ద ఉన్న 2002 సంవత్సరపు ఓటర్ కార్డులు, ప్రస్తుత ఓటర్ ఐడీ కార్డులను వెంట తీసుకుని వచ్చి ధృవీకరణ ప్రక్రియ పూర్తి చేసుకోవాలని సూచించారు. నిర్లక్ష్యం చేస్తే ఓటు హక్కు కోల్పోయే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ ఓటరు హక్కును పరిరక్షించుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## అనుమతులు తక్కువ... నిర్మాణాలు ఎక్కువ..!

- వికారాబాద్‌లో పంట పొలాల్లో అక్రమ నిర్మాణాల జోరు
- ప్రభుత్వ ఆదాయానికి గండి



**వికారాబాద్ ప్రతినిధి, మే15(ప్రజా జ్యోతి) :** వికారాబాద్ మండల పరిధిలోని గ్రామాల్లో పంట పొలాలను నిర్మాణ స్థలాలుగా మార్చే అక్రమ కార్యకలాపాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. ప్రభుత్వ అనుమతులు లేకుండానే నిర్మా ణాలు చేపడుతూ, ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండి కొడుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. మండ లంలోని గొట్టిముక్కల గ్రామం (మాదారం) రెవెన్యూ పరిధి లోని సర్వే నంబర్ 76లో ఈ అక్రమాలు బహిరంగంగానే కొనసాగుతున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. వివరాల ప్రకారం, 18 గుంటల భూమిలో ఫార్మ్‌హౌస్ నిర్మాణం జరుగుతున్నప్పటికీ, భూ యజమాని కేవలం 5 గుంటలకే నాన్-అగ్రికల్చరల్ (నాల) కన్వర్షన్ చేయించుకున్నట్లు తెలు స్తోంది. దీంతో మిగతా భూమిపై నిర్మాణాలు సాగిస్తూ ప్రభు త్వానికి చెల్లించాల్సిన పన్నులను ఎగవేస్తున్నారని ఆరోప ణలు ఉన్నాయి. అంతేకాకుండా, నిర్మాణాలు జరిగిన భూమిపైనే 'రైతు భరోసా' పథకం కింద ప్రభుత్వం నుండి లబ్ది పొందుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ అక్రమాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, పూర్తి స్థాయిలో నాల కన్వర్షన్ చేయించుకొని సరైన అనుమతులు పొందా లని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో పంచా యతీ రాజ్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయంపై మండల రెవెన్యూ తో పాటు పంచాయతీ అధికారులు సమగ్ర విచారణ జరిపి, అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## సామాన్యుల పాలిట శాపంగా మోదీ సర్కార్ నిర్ణయాలు.!

- మూలిగే నక్కపై తాటిపండు పడిన చందంగా ఇంధన ధరల పెంపు......
- దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వ అవసరం గుర్తుకొస్తుందన్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి....



**ఇబ్రహీంపట్నం మే 15 ప్రజాజ్యోతి :** పేదల సంక్షేమం మరిచి, అడుగడుగునా ఆర్థికంగా అణిచివేసే విధంగానే పదేళ్ల మోదీ పాలన ఉందని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి విమర్శించారు. మత విద్వేషాలు, జాతీయవాదంతో ఎన్నికల్లో నెగ్గి.... తర్వాత పేదలపాలిటశాపంగా మారారని ఆరోపించారు. బంగారం కొనుగోలు ఆపేయాలని, ఖర్చులు తగ్గించాలని, వాహనాలు వాడవద్దంటూ జాతిని కోరుతున్న ప్రధాని.... దీనికి కారణం ఎవరో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 3దశాబ్దాల క్రితం ఆర్థిక సంక్షోభ పరిస్థితుల్లో పీవీ, మన్మోహన్ సింగ్ తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలే నేడు దేశాన్ని నడిపిస్తున్నాయని.... సరైన నిర్ణయాలు తీసుకోవటంలో మోదీ సర్కార్ వైఫల్యమే నేటి ఆర్థిక విపత్తులకు కారణమన్నారు. ఐదు రాష్ట్రాల్లో ఎన్నికల వేళ మౌనంగా ఉండి, పూర్తైన వెంటనే పెట్రోల్, డీజిల్ ధరల్ని పెంచటం ప్రజలను వంచించటమేనని విమర్శించారు. దేశంలో నేడు నెలకొన్న పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వ అవసరాన్ని గుర్తుచేస్తుందని చెప్పారు. యూపీఏ హయాంలో తెచ్చిన ఉపాధిహామీ పథకంలాంటి వాటిని నిర్వీర్యం చేసి, రాష్ట్రాలపై ఇప్పటికే పెనుభారం మోపటమే కాకుండా, పేద ప్రజల సంక్షేమాన్ని విస్మరించి, కార్పొరేట్లకు వంతపాడుతున్నారని ఆరోపించారు. దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ ఉంటేనే ప్రజలకు సరైన పాలన అందుతుందని మల్ రెడ్డి తెలిపారు.

# రవీంద్రభారతిలో భూపతిపూర్ విద్యార్థినులకు ఘన సన్మానం

రాయికల్, మే 15 (ప్రజా జ్యోతి)
హైదరాబాద్‌లోని వేదికగా బహుజన తరగతి ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలకు చెందిన ప్రభుత్వ పాఠశాలల పదో తరగతి ప్రతిభావంతుల సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మండల స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన



విద్యార్థులను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మండలం భూపతిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు న్యాతగిరి సంజన, అయేషా మహవీన్ విశేష ప్రతిభ కనబరిచి సన్మానం పొందారు. న్యాతగిరి సంజన పదో తరగతిలో 568 మార్కులు సాధించి మండల స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా గౌరవ నాగర్‌కర్నూలు పార్లమెంట్ సభ్యులు విద్యార్థినులతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యు.వి. రమణీని శాలువాతో సన్మానించి ప్రశంసా పత్రం అందజేశారు. ప్రధానోపాధ్యాయురాలు యు.వి. రమణీ మాట్లాడుతూ విద్యార్థుల విజయానికి కృషి చేసిన పాఠశాల ఉపాధ్యాయులందరికీ అభినందనలు తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు పట్టుదలతో చదివితే ఉన్నత విజయాలు సాధించవచ్చని ఆమె పేర్కొన్నారు. ఈ సన్మానం విద్యార్థుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతుందని ఆమె అన్నారు.

# జగిత్యాల దివ్యాంగుల సదరం క్యాంప్‌ను సందర్శించిన జిల్లా కమిటీ : సమస్యల పరిష్కారానికి హామీ

జగిత్యాల టౌన్, మే15 (ప్రజాజ్యోతి):
జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న దివ్యాంగుల సదరం,యుడిఐడి సర్టిఫికేట్ క్యాంపును జిల్లా దివ్యాంగుల కమిటీ ప్రతినిధులు శుక్రవారం సందర్శించారు. క్యాంపు నిర్వహణ తీరును, అక్కడికి వచ్చిన దివ్యాంగులకు కల్పించిన సౌకర్యాలను వారు పరిశీలించారు.



ఈ సందర్భంగా సర్టిఫికేట్ల జారీ ప్రక్రియలో జిల్లాలోని దివ్యాంగులు ఎదుర్కొంటున్న పలు సాంకేతిక, ఇతర సమస్యలను జిల్లా ఆర్ఎంవో డా. గీతిక, యుడిఐడి/సదరం ఇంచార్జ్ కుమార్ ల దృష్టికి కమిటీ సభ్యులు తీసుకువెళ్లారు. దీనిపై అధికారులు సానుకూలంగా స్పందిస్తూ, త్వరలోనే జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులతో సమన్వయం చేసుకుని యుడిఐడి స్లాట్లు, ఇతర పెండింగ్ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.
ఈ సందర్భన కార్యక్రమంలో జిల్లా దివ్యాంగ కమిటీ సభ్యులు అబ్దుల్ అజీజ్, జిల్లా దివ్యాంగ నాయకులు అజ్గర్ మహమ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి :

## బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మెంగని మనోహర్

ముస్తాబాద్, మే 15 ( ప్రజా జ్యోతి ):
పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను కేంద్ర ప్రభుత్వం వెంటనే తగ్గించాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మెంగని మనోహర్ డిమాండ్ చేశారు. లీటర్ పెట్రోల్, డీజిల్‌పై రూ.3 ధర పెంపును ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ ధరల పెంపుతో సామాన్యులు, మధ్యతరగతి ప్రజలపై




భారీ ఆర్థిక భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వం ప్రజలపై నిరంతరం భారం మోపుతూ తన నిజస్వరూపాన్ని బయటపెడుతోందని ఆయన విమర్శించారు. ఇటీవల జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగిసిన వెంటనే ధరలు పెంచడం వెనుక ప్రభుత్వ అసలు ఉద్దేశాలు ప్రజలకు అర్థమవుతున్నాయని అన్నారు.
పెరుగుతున్న ఇంధన ధరల ప్రభావంతో రవాణా ఖర్చులు, నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరిగి ప్రజల జీవనం మరింత కష్టమవుతోందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని బీఆర్ఎస్ పార్టీ తరపున మెంగని మనోహర్ డిమాండ్ చేశారు.

# కాళేశ్వరం ఆలయ డైరెక్టర్ నీ పరామర్శించిన డీసీసీ కార్యదర్శి

రామగిరి, మే 15 (ప్రజాజ్యోతి) :
కాళేశ్వర దేవస్థాన డైరెక్టర్ కాటం సత్యం గత రెండు రోజులుగా జ్వరంతో అనారోగ్యానికి గురైన విషయం తెలుసుకున్న పెద్దపల్లి డిసిసి ప్రధాన కార్యదర్శి, కార్యదర్శి తోట చంద్రయ్య, బుద్ధార్తి బుచ్చయ్య పటేల్ , రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ధైర్యం చెబుతూ ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పార్టీ బలోపేతం కోసం కాటం సత్యం చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గంట వెంకట రమణారెడ్డి, మాజీ ఎంపీటీసీ ముస్త్యాల శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోత్కూరి అవినాష్ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్లు సిద్దం మురళి, ప్రవీణ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాటి సతీష్ గౌడ్, మోత్కూరి వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# రాయికల్‌లో రెచ్చిపోతున్న అక్రమ ఇసుక దందా

- 'మన ఇసుక' యాప్ ఉన్నా ఆగని ఇసుక మాఫియా
- అధికారుల అండతో జోరుగా సాగుతున్న అక్రమ ఇసుక *రవాణా
- గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఇసుక మాఫియా అరాచకం

రాయికల్, మే 15 (ప్రజా జ్యోతి)
ప్రభుత్వం ఎన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నప్పటికీ పల్లెల్లో అక్రమ ఇసుక రవాణా దందా ఆగడం లేదు. ఎన్ని నిబంధనలు అమలు చేస్తున్నప్పటికీ ఇసుక అక్రమ వ్యాపారులు తమ వ్యాపారాన్ని జోరుగా కొనసాగిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టడానికి 'మన ఇసుక' అనే యాప్ ను అందుబాటులోకి తెచ్చిన విషయం తెలిసిందే. దీని ద్వారానే ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకున్న వారికే ఇసుక అందించాలని అధికారులకు ఆదేశాలు సైతం జారీ చేసింది. అయినప్పటికీ రాయికల్ మండల అధికారులు అవేం తమకు పట్టవన్నట్లు ప్రవర్తిస్తూ ఇటు అధికారులు, అటు అక్రమ ఇసుక వ్యాపారులు ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేస్తూ అక్రమ ఇసుక రవాణాను ప్రోత్సహిస్తున్నట్లు తెలుస్తోంది. దీనికి తోడు స్థానిక అధికారుల సంపూర్ణ సహకారం ఉండడంతో రాయికల్ అక్రమ ఇసుక రవాణా జోరుగా సాగుతోంది.

### గోదావరి తీర గ్రామాల్లో యథేచ్ఛగా ఇసుక తవ్వకాలు...

రాయికల్ మండలంలోని గోదావరి పరి వాహక ప్రాంతాలైన ఇటిక్యాల కొత్తపేట, మూటపెల్లి,



చింతలూరు గ్రామాల నుండి ఈ ఇసుక అక్రమ జోరుగా సాగుతోంది. ఇంత జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా మైనింగ్, రెవెన్యూ శాఖ అధికారులు అసలు తమకు ఏమి పట్టనట్లే వ్యవహరిస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. అక్రమ ఇసుక వ్యాపారానికి ఎవరూ కూడా అడ్డు పడకుండా అధికారులకు ఇసుక వ్యాపారాలు భారీగా ముడుపులు ముట్టజె ప్పుతున్నట్లు తెలుస్తోంది. కొందరు ఇసుక రవాణా చేసే ట్రాక్టర్ల ఓనర్లతోని కుమ్మక్కై రాత్రి వేళలో వందల ట్రాక్టర్ల ద్వారా తరలిస్తూ వ్యాపారాలు భారీగా డబ్బులు దండుకుంటున్నారు. ఇసుక వ్యాపారాన్ని అడ్డు కోవాల్సిన అధికారులే మామూళ్ల మత్తుల పడి చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు.

### వీడీసీ పేరుతో సాగుతున్న అక్రమ టెండర్ల



వ్యవహారం... గ్రామాల్లో అభివృద్ధి పేరిట గ్రామ అభివృద్ధి కమిటీ (వీడీసీ)ల ఆధ్వర్యంలో జోరుగా అక్రమ వ్యాపారాలకు అనధికార టెండర్లు నిర్వహిస్తూనే ఉన్నారు. అక్రమ వేలం పాటలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులకు ప్రభుత్వం సూచించినప్పటికీ ఎక్కడ కూడా అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవడం లేదు. అంతేకాకుండా అక్రమ టెండర్లను కొంతమంది స్థానిక అధికారులే ప్రోత్సహిస్తున్నట్లు మండలంలో జోరుగా చర్చ జరుగుతోంది. వాగుల నుండి ఇసుకను తవ్వుకోవడం, ఇసుక డంపులను వేలం వేయడంలో వీడీసీ కీలక పాత్ర పోషిస్తుండడం గమనార్హం.

### ఇతర మండలాలకు విస్తరిస్తున్న అక్రమ ఇసుక రవాణా...

రాయికల్ మండలంలో అక్రమ ఇసుక రవాణాకు అడ్డు చెప్పేవారు లేకపోవడంతో ఈ వ్యాపారం అక్రమ వ్యాపారులకు కాసులు తెచ్చిపెడుతోంది. రాయికల్ మండలం లోనే కాకుండా జగిత్యాల, మెట్ పల్లి, కోరుట్ల, మల్లాపూర్ ప్రాంతాలకు సైతం ఇక్కడి నుండి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. ప్రస్తుతం ఇసుకకు డిమాండ్ పెరగడంతో రోజుకు వందల సంఖ్యలో ట్రాక్టర్ ట్రిప్పుల ద్వారా ఇసుకను తరలిస్తున్నారు. ఎక్కడికక్కడ తనిఖీలు చేసి అక్రమ ఇసుక రవాణాను అరికట్టాల్సిన అధికారులు సైతం తమకు ఎలాంటి సంబంధం లేదన్నట్లు వ్యవహరి స్తుండడం శోచనీయం.

### ప్రజల ఆగ్రహానికి గురవుతున్న అధికార యంత్రాంగం...

మండలంలో అక్రమంగా ఇసుక రవాణా యథేచ్ఛగా కొన సాగుతున్నా సంబంధిత శాఖ అధికారులు మాత్రం పట్టిం చుకోవడం లేదు. ప్రధానంగా ఇసుక వ్యాపారులు అక్రమంగా ఇసుకను మండల సరిహద్దుల మీదుగా దాటిస్తున్నప్పటికీ సంబంధిత శాఖల అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. వాహనాల తనిఖీ చేపట్టి అక్రమ ఇసుక రవాణాను అరికట్టాల్సి ఉంది. కానీ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు మరింత దృష్టి సారించి అక్రమ ఇసుకను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# హైదరాబాద్ స్థాయిలో స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు

## జిల్లా గ్రంథాలయం ద్వారా నిరుద్యోగ యువతకు ప్రత్యేక శిక్షణ

కరీంనగర్ బ్యూరో,మే 15 (ప్రజా జ్యోతి )
హైదరాబాద్ స్థాయిలోనే కరీంనగర్ జిల్లాలో యువతకు స్కిల్ డెవలప్‌మెంట్, ఉద్యోగ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థను కేంద్రంగా చేసుకుని ప్రభుత్వ ఉద్యోగాల





సాధనకు అవసరమైన అన్ని రకాల శిక్షణ అందించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం కరీంనగర్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గ్రంథాలయ దినోత్సవాన్ని నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ఆర్డీవో మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో విద్యారంగానికి అవసరమైన మౌలిక వసతులు, వనరులు సమృద్ధిగా ఉన్నాయని తెలిపారు. ఉద్యోగ శిక్షణ కోసం యువత హైదరాబాద్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా జిల్లాలోనే ఉన్నత స్థాయి శిక్షణ కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖలతో సమన్వయం చేసుకుని గ్రంథాలయ సంస్థ ద్వారా ప్రత్యేక కోచింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు.
నిరుద్యోగ యువత, విద్యార్థులు జిల్లా గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించిన కలెక్టర్, పుస్తక పఠనం ద్వారా జ్ఞానం, వ్యక్తిత్వ వికాసం పెరుగుతుందని అన్నారు. యువతలో రీడింగ్ కల్చర్ మరింత పెరగాల్సిన అవసరం ఉందన్నారు.
మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయ అభివృద్ధికి నగరపాలక సంస్థ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. స్మార్ట్ సిటీ నిధులతో రూ.7 కోట్ల వ్యయంతో నిర్మించిన జిల్లా గ్రంథాలయ నూతన భవనం సిద్ధమైందని, త్వరలోనే ప్రారంభిస్తామని వెల్లడించారు.
సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాలు జ్ఞానం, విజ్ఞానం, వ్యక్తిత్వ వికాసానికి కేంద్రాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకుని పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.
గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ మాట్లాడుతూ చదువు మనిషి జీవితాన్ని మార్చగల శక్తి అని అన్నారు. గ్రంథాలయం నాలెడ్జ్ హబ్‌లా పనిచేస్తోందని, విద్యార్థులు, నిరుద్యోగులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.
అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ పుస్తక పఠనం ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని సూచించారు. తాను విద్యార్థి దశలో ప్రతిరోజూ పుస్తకాలు చదివేదాన్నని, వాటి ద్వారా ఎంతో జ్ఞానం పెరిగిందని తెలిపారు.

# కోరుట్ల ప్రజల ఆదరణతో 14వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సాధన హాస్పిటల్

కోరుట్ల, మే 15 ప్రజాజ్యోతి
కోరుట్ల పట్టణంలో వైద్య సేవల రంగంలో విశ్వసనీయతకు ప్రతీకగా నిలిచిన సాధన మెటర్నిటీ & జనరల్ హాస్పిటల్ విజయవంతంగా 13 సంవత్సరాలు పూర్తి చేసుకుని 14వ సంవత్సరంలోకి అడుగుపెట్టింది. ఈ సందర్భంగా హాస్పిటల్ యాజమాన్యం కోరుట్ల పట్టణ ప్రజలకు, పరిసర గ్రామాల ప్రజలకు, బంధుమిత్రులకు మరియు శ్రేయోభిలాషులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది.గత 13 సంవత్సరాలుగా నిరంతర వైద్య సేవలందిస్తూ అనేక కుటుంబాల విశ్వాసాన్ని సంపాదించిన సాధన హాస్పిటల్, ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, మహిళల ఆరోగ్య సమస్యల పరిష్కారంలో ప్రత్యేక గుర్తింపు పొందింది. 24 గంటల అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉంచి ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడంలో ముందంజలో నిలిచింది.హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ కె. అనూరాధ జగదీశ్వర్ మాట్లాడుతూ, ప్రజల ఆశీస్సులు, నమ్మకం, సహకారం వల్లే సాధన హాస్పిటల్ ఈ స్థాయికి చేరుకుంది. వైద్య సేవను వృత్తిగా కాకుండా సేవాభావంతో కొనసాగిస్తున్నాము.




భవిష్యత్తులో మరింత ఆధునిక వైద్య సదుపాయాలతో ప్రజలకు సేవలందించేందుకు కృషి చేస్తాము అని తెలిపారు.
అలాగే డాక్టర్ కె. జగదీశ్వర్ మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన వైద్య సేవలు అందించడం తమ ప్రధాన లక్ష్యమని, ప్రజల ఆరోగ్యం కోసం ఎప్పటికప్పుడు మెరుగైన వైద్య విధానాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.కోరుట్ల బస్టాండ్ ఇన్‌గేట్ ఎదురుగా ఉన్న సాధన హాస్పిటల్‌లో ప్రసూతి సేవలు, మహిళల ఆరోగ్య పరీక్షలు, అత్యవసర చికిత్సలు, సాధారణ వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉంటున్నాయి. పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల ప్రజలు కూడా ఈ హాస్పిటల్ సేవలను విస్తృతంగా వినియోగించుకుంటున్నారు.
ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, సామాజికవేత్తలు, వ్యాపారవేత్తలు మరియు రోగులు హాస్పిటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.



# పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం.

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.

కొనరావుపేట, మే.15(ప్రజాజ్యోతి)
పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు..
కొనరావుపేట మండలం అజ్మీరాతండా గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో కొనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, మండల అధ్యక్షులు ఫిరోజ్ పాషా, మాజీ జెడ్పీటీసి లు బండ నరసయ్య యాదవ్, గొట్టే రుక్మిణి, ఉప సర్పంచ్ మానుక సత్యం, ఎఎంసి డైరెక్టర్లు బాసెట్టి నాగరాజు గుప్తా, అజీమ్ పాషా, నాయకులు బాలరాజు, సదానందం,తదితరులు పాల్గొన్నారు,

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ జన్మదిన వేడుకల

శంకరపట్నం: మే 15( ప్రజా జ్యోతి)
కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో బిఆర్ఎస్ నాయకుల మానకొండూరు మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ రసమయి బాలకిషన్ 60వ జన్మదిన వేడుకలు మే 15న ఘనంగా జరిగాయి.
రసమయి బాలకిషన్ 1965 మే 15న సిద్దిపేట జిల్లా రావూరుకుల గ్రామంలో జన్మించారు. గాయకుడు, కవి, ఉద్యమకారుడిగా తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. తెలంగాణ ధూంధాం వ్యవస్థాపకుడిగా, రాష్ట్ర సాంస్కృతిక శాఖ చైర్మన్‌గా సేవలందించారు.
ఈ సందర్భంగా , మానకొండూరు నియోజకవర్గాల్లో శంకరపట్నం



లో బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు కేక్ కటింగ్, చేసి ఈ కార్యక్రమాలు నిర్వహించారు. పలువురు ప్రముఖులు, కళాకారులు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలిపారు.2014-2023 వరకు మానకొండూరు ఎమ్మెల్యేగా పనిచేసిన బాలకిషన్, తెలంగాణ ఉద్యమ సమయంలో జానపద పాటలతో ప్రజలను చైతన్యపరిచారు.రసమయి అనే జానపద బృందం పేరు తన ఇంటి పేరుగా మార్చుకున్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పలువురు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు ఫోన్ ద్వారా రసమయికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంట మైపాల్ మాజీ జెడ్పిటిసి లింగంపల్లి శ్రీనివాసరెడ్డి సంజీవరెడ్డి సర్పంచులు ఉప సర్పంచ్ టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర కుమ్మరుల సంఘం మంథని నియోజకవర్గ కన్వీనర్‌గా మామిడి అనిల్ ప్రజాపతి

రామగిరి, మే 15 (ప్రజాజ్యోతి) :
పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండలం జూలపల్లి గ్రామానికి చెందిన మామిడి అనిల్ ప్రజాపతిని తెలంగాణ రాష్ట్ర కుమ్మరుల సంఘం జిల్లా కమిటీ మంథని నియోజకవర్గ కన్వీనర్‌గా నియమించింది. సమాజం పట్ల, ముఖ్యంగా కుమ్మరుల సంక్షేమం పట్ల ఆయనకు ఉన్న అవగాహన, సేవా దృక్పథం, సంఘ బలోపేతానికి చేస్తున్న కృషిని పరిగణనలోకి తీసుకొని రాష్ట్ర ముఖ్య నాయకుల ఏకాభిప్రాయంతో ఈ నియామకం చేపట్టినట్లు సంఘ ప్రతినిధులు తెలిపారు.



ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ కుమ్మరుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన, సామాజిక–ఆర్థిక అభివృద్ధి కోసం మామిడి అనిల్ ప్రజాపతి నిబద్ధతతో పనిచేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. సంఘం సిద్ధాంతాలు, నియమ నిబంధనలకు కట్టుబడి కుమ్మరులను సంస్థాగతంగా ఐక్యపరుస్తూ చైతన్యవంతులను చేయాలని కోరారు. ఈ కమిటీ పదవీకాలం రెండు సంవత్సరాల పాటు కొనసాగుతుందని వెల్లడించారు. నియామకంపై మామిడి అనిల్ ప్రజాపతి హర్షం వ్యక్తం చేస్తూ తనపై నమ్మకం ఉంచిన సంఘ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కుమ్మరుల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# గౌడ సంఘం మండల అధ్యక్షునిగా గైనీ

ఇల్లంతకుంట మే 15(ప్రజజ్యోతి)



రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల సర్వాయి పాపన్న మోకుదేబ గౌడ సంఘం మండల అధ్యక్షుడిగా సోమారంపేట గ్రామానికి చెందిన గైనీనర్సయ్య గౌడ్ నీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ నియమించారు ఈ సందర్భంగా నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షునికి కృతజ్ఞతలు తెలియజేస్తూ మండలంలోని గౌడ కుల సమస్యలపై పోరాటం చేస్తానని అందరికీ అందుబాటులో ఉండి సంఘాన్ని బలోపేతం చేస్తానని తెలిపారు

# సత్తుపల్లి గ్రీన్,క్లీన్ సిటీగా ఉండాలి: మంత్రి తుమ్మల



**సత్తుపల్లి మే15(ప్రజాజ్యోతి)** సత్తుపల్లి పట్టణం క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా ఉండాలని మునిసిపల్ చైర్పర్సన్ రెహనా కమల్, వైస్ చైర్పర్సన్ బొంతు సుమలత లకు తెలియజేశారు. శుక్రవారం పట్టణంలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు స్వగృహానికి,తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన రాజకీయ ఘట్టం 40 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన ఇంటికి వచ్చారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, నాయకులు మున్సిపల్ పాలకవర్గం ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్తుపల్లి పట్టణం రాష్ట్రానికి ఈ నియోజకవర్గ ఆదర్శమని, పట్టణం ఎల్లప్పుడు పరిశుభ్రంగా,నీట్ గా ఉండాలని వారికి తెలియజేశారు. డివైడర్ లో మొక్కలు నీటుగా ఉండాలని,రోడ్లు వెడల్పు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని,వెడల్పు కార్యక్రమంలో కొంత నష్టము జరిగినా, ఆ రోడ్లో నివాసం ఉంటున్న ఇళ్ల స్థలాలకు డిమాండ్ పెరుగుతుందని, రోడ్లు వెడల్పుగా ఉంటే రవాణా మార్గం మెరుగు పడుతుందని,ఈ విషయంపై దృష్టి సారించాలని తుమ్మల వారికి తెలిపారు. రాజకీయాల్లో అవకాశం అరుదుగా వస్తుందని, వచ్చిన అవకాశాన్ని పట్టణాభివృద్ధి పథంలో తీసుకెళ్తే, పది కాలాలు పాటు ప్రజలు అభివృద్ధి గురించి చెప్పుకుంటారని, మున్సిపాలిటీలో పారదర్శకమైన పాలన అందించాలని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కొత్తూరు ఉపసర్పంచ్ గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,గోపాల్ రావు,టోపీ శ్రీను,వినుకొండ కృష్ణ,కొప్పుల నరేందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు,తుమ్మల అభిమానులు ఉన్నారు.

### పట్టణాన్ని సమస్యలేని
# మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం: కమల్ పాషా





**సత్తుపల్లి మే15(ప్రజా జ్యోతి)** పట్టణాన్ని సమస్యలేని మున్సిపాలిటీగా తీర్చిదిద్దామని సీనియర్ కాంగ్రెస్ నాయకులు కమల్ పాషా అన్నారు. శుక్రవారం పట్టణంలోని పలు వార్డులలో నీటి సమస్య ఏర్పడటంతో, తెల్లవారుజామునుండే ఆయన జెసిబి సహాయంతో నీటి పైపులైన్లను సరి చేస్తూ, ఎక్కడైనా నీటి ఇబ్బంది ఉంటే వెంటనే స్పందించి, పనులను త్వరితగతిన పూర్తి చేస్తున్నారు. ఎండాకాల దృష్ట్యా ప్రజలకు ఎటువంటి సమస్య లేకుండా ఉండాలని,మంచి నీటి కొరత లేకుండా ఉండాలని, వార్డులలో పర్యటిస్తూ సమస్యలు తెలుసుకుంటూ, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నారు. మున్సిపాలిటీ లో ఎటువంటి సమస్య లేకుండా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహ, వాటి కౌన్సిలర్లు ఉన్నారు.

### రెండవ ఆర్థిక సంఘ సమీక్షా
# సమావేశానికి హాజరైన రంజిత్ కుమార్



**కారేపల్లి, మే 15, ప్రజా జ్యోతి:** సూర్యాపేట కలెక్టరేట్ కార్యాలయంలో తూర్పు తెలంగాణ స్థానిక సంస్థల ప్రాంతీయ సదస్సుకు తెలంగాణ రాష్ట్ర రెండవ ఆర్థిక సంఘ సమీక్ష సమావేశం గౌరవ తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంఘ చైర్మన్ శ్రీ సిరిసిల్ల రాజయ్య ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ యొక్క సదస్సుకు ఆర్థిక సంఘ కమిషన్ తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషనర్ ఐఏఎస్ కాత్యాయని దేవి ఖమ్మం జిల్లా డిప్యూటీ సీఈఓ, డిపిఓ, సింగరేణి మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు గాదెపాడు సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్ హాజరైనారు. ఈ యొక్క వర్క్ షాప్ లో రాష్ట్ర రెండవ ఆర్థిక సంగం నిధులని ఏ విధంగా స్థానిక సంస్థలకి అందజేయాలి, స్థానిక సంస్థలు సొంతంగా నిధులను ఏ విధంగా గ్రామపంచాయతీలు సమకూర్చుకోవాలని దానిపై తెలంగాణ రాష్ట్ర రెండవ ఆర్థిక సంఘ చైర్మన్ శ్రీ సిరిసిల్ల రాజయ్య వివరించడం జరిగింది. సింగరేణి మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు భూక్య రంజిత్ కుమార్ సింగరేణి మండలం లోని 41 పంచాయతీలో ఉన్నటువంటి సమస్యలు, గ్రామ పంచాయతీలు ఏ విధంగా సొంతంగా నిధులను సమకూర్చుకోగలవు అనే అభిప్రాయాన్ని రాష్ట్ర రెండవ ఆర్థిక సంఘం చైర్మన్ కి, కమిషనర్ కి సంఘం మెంబర్లకు మండల సమస్యలన్నీ వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.

# పూర్తిగాని డ్రైనేజీ పనులు

– రోడ్ పైకి వస్తున్న మురుగునీరు

– దోమల, ఈగలతో ఆగమాగం అవుతున్న మండల ప్రజలు

– వెంటనే డ్రైనేజీ పనులు పూర్తి చేయించాలని ఆర్ అండ్ సూపరిండెంట్ని కలిసిన సర్పంచ్ మర్రి సంధ్యమల్లారెడ్డి, ఉపసర్పంచ్ శివారెడ్డి



**అశ్వాపురం, మే 15, ప్రజా జ్యోతి** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మొండికుంటలో మెయిన్ రోడ్డు ఇరువైపులా డ్రైనేజీ పనుల అసంపూర్తిగా వదిలేయడంతో మురుగునీరు రోడ్లపైకి వచ్చి నిలుస్తున్నదని . దీనికి తోడు పారిశుధ్య పనులు చేయడం కుదరకపోవడంతో దోమల బెడద ఎక్కువయింది. ఇప్పటికే నానా ఇబ్బందులు పడుతున్న ప్రజలు.వచ్చేది వానకాలం కావడంతో వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. సంబంధిత డ్రైనేజీ గుత్తేదారు పనులను మధ్యలోనే ఆపేయడంతో గ్రామస్థులు అవస్థలు పాలవుతున్నారు . అసంపూర్తిగా నిలిచిన డ్రైనేజీ పనులపై ఎన్నిసార్లు సంబంధిత అధికారులకు గుత్తేదరుని ఫిర్యాదు చేసిన నిమ్మకి నీరెత్తినట్లుగా వస్తున్నారని. వాపోతున్న మండుకుంటవాసులు వెంటనే డ్రైనేజీ పనులు పూర్తి చేయించాలని కోరుతూ మొండికుంట గ్రామపంచాయతీ సర్పంచ్ మర్రి సంధ్యమల్లారెడ్డి మరియు ఉపసర్పంచ్ శివారెడ్డి ఆర్ అండ్ బి సూపరిండెంట్ ని కలిసి మెమొరండం అందజేశారు.కార్యక్రమంలో గ్రామ ప్రజలు,పెద్దలు పాల్గొన్నారు.

### ప్రశాంతంగా ఇంటర్మీడియట్ పబ్లిక్
# అడ్వాన్స్డ్ సప్లమెంటరీ పరీక్షలు నిర్వహణ

– ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వర్లు

**కొత్తగూడెం కలెక్టరేట్, మే 15 ,(ప్రజాజ్యోతి)** జిల్లాలో శుక్రవారం నిర్వహించిన ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మొత్తం 26 పరీక్షా కేంద్రాలలో గణిత శాస్త్రం పేపర్-1ఎ, బోటనీ పేపర్-1, రాజకీయ శాస్త్రం పేపర్-1 పరీక్షలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. పరీక్షలకు జనరల్ విభాగంలో 2971 మంది, వొకేషనల్ విభాగంలో 217 మంది అభ్యర్థులు కలిపి మొత్తం 3188 మంది కేటాయించగా, అందులో 3037 మంది హాజరయ్యారని తెలిపారు. జనరల్ విభాగంలో 132 మంది, వొకేషనల్ విభాగంలో 19 మంది కలిపి మొత్తం 151 మంది అభ్యర్థులు గైర్హాజరైనట్లు వెల్లడించారు.పరీక్షల సందర్భంగా ఎటువంటి మాల్ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని తెలిపారు. నేడు జరిగే పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

# ఫోక్సో నిందితుడిని కాపాడుతున్న కేంద్ర ప్రభుత్వం

– బండి సంజయ్‌ను వెంటనే భర్తరఫ్ చేయాలి

– బండి సాయి భగీరథను వెంటనే అరెస్టు చేయాలి – గుమ్మడి సందీప్, గూగులోతు తేజ నాయక్



**కారేపల్లి, మే 15, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి సెంటర్ల లో శుక్రవారం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కొడుకు భగీరదను వెంటనే అరెస్టు చేయాలని మాస్ లైన్ ప్రజాపంథా సింగరేణి మండల కార్యదర్శి గుమ్మడి సందీప్, డివిజన్ కార్యవర్గ సభ్యుడు గుగులోత్ తేజ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనర్ బాలికకు బలవంతంగా డ్రగ్స్ తాగిపించి అత్యాచారం చేశాడని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ పై హైదరాబాద్ పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ లో పోక్సో కేసు నమోదు అయింది. ఈ కేసుపై పోలీసులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయం. ఫోక్సో నిందితుడిని కాపాడడంలో కేంద్ర ప్రభుత్వం అనేక అవస్థలు పడుతున్నది. పోక్సో కేసు నమోదైతే వెంటనే అమ్మాయి వాయిస్ ను జడ్జి ముందు రికార్డు చేయాలని, నేరారోపణ ఎదుర్కొంటున్న నిందితుడిని వెంటనే అరెస్టు చేసి విచారించాలని అన్నారు. గతంలో భగీరథ చదువుకుంటున్న కాలేజీలో విద్యార్థుల్ని ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ చేశాడని భౌతిక దాడులకు పాల్పడ్డాడని పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చాయి. అటువంటి ఘటనకు సంబంధించిన వీడియోలు ఫోటోలు సాక్షాధారలుగా పెద్ద ఎత్తున వచ్చాయి. ఇప్పుడు మైనర్ బాలికను హత్యాచారం చేశాడని కేసు నమోదు అయింది. ఈ కేసు నుండి తప్పించుకోవడం కోసం బండి సాయిభగీరథ కరీంనగర్ లో సదరు బాలికపై హనీ ట్రాప్ చేసిందని కేసు పెట్టాడు. ఆరోపణలను చట్టం ముందు ధైర్యంగా ఎదుర్కోవడం చేతకాక ఇలాంటి కౌంటర్ కేసులు పెట్టడం దుర్మార్గం, బండి సంజయ్ అతని కుమారుడు భగీరథ తన ఆర్థిక, రాజకీయ, అంగ బలాన్ని ఉపయోగించి ఈ కేసును ఎలా అయినా మాఫీ చేయాలని తీవ్రమైన ప్రయత్నం చేస్తున్నారు.రాష్ట్ర పోలీస్ లు భగీరథను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. బాధిత మైనర్ బాలికకు రాష్ట్ర ప్రభుత్వం భద్రత ఇవ్వాలని, కేసును నిష్పక్షపాతంగా విచారణ చేయాలని డిమాండ్ చేసారు . కేంద్ర ప్రభుత్వం హోంశాఖ సహాయ మంత్రి గా ఉన్న బండి సంజయ్ ను వెంటనే భర్తరఫ్ చేయాలి. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా మరింతగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాస్ లైన్ నాయకులు సత్తిరెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# జేవియర్ కాలేజ్ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు

– విద్యార్థుల భవిష్యత్తుకు ఆదర్శంగా జేవియర్ కాలేజ్ డాక్టర్ కొచ్చర్ల



**సత్తుపల్లి మే15(ప్రజా జ్యోతి)** సత్తుపల్లి జేవిఆర్ కళాశాల గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను కళాశాల ప్రిన్సిపల్ గోపి ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ హాజరై, అనంతరం వారు మాట్లాడుతూ, 1976లో ముఖ్యమంత్రి జలగం వెంగళరావు పేరు మీదుగా,ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో ప్రారంభమై, కాకతీయ యూనివర్సిటీ పరిధిలో కొనసాగుతూ వేల మంది విద్యార్థులను ఉద్యోగులుగా,సైంటిస్టులుగా, రాజకీయ నాయకులుగా, క్రీడాకారులుగా వివిధ రంగాల్లో ఉన్నత స్థాయికి తీర్చిదిద్దింది,దినదినం అభివృద్ధి చెందుతూ న్యాక్ గుర్తింపుపొందడంతోపాటు,అటానమస్ హోదా పొందింది.ఈ సందర్భంలో గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను నిర్వహించడం కోసం 15 మే 26న జేవియర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గోపి అధ్యక్షతన జరిగిన సమావేశంలో. గోపి అనేక ప్రతిపాదనలను సమావేశం ముందు ఉంచారు.ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు అనేక సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. విస్తృత స్థాయి సమావేశం నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది. కళాశాల అభివృద్ధి కోసం 2011లో మట్టా దయానంద్ అధ్యక్షతన,దారా కృష్ణారావు జనరల్ సెక్రెటరీగా 21 మంది పూర్వ విద్యార్థులతో ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ రిజిస్టర్ అయినది.ఉడతనేని అప్పారావు, కూకలకుంట రవి, గాదె నరసింహ రెడ్డి, జి సోమిరెడ్డి, చిత్తలూరి ప్రసాద్, పి.రామ నరసింహారావు,అల్లు అనిత,డాక్టర్ కొచ్చర్ల శ్రీనివాసరావు,జంగా సత్యనారాయణ, ఎస్.కె.లాల్ మహమ్మద్ వంటి ఎగ్జిక్యూటివ్ బాడీతో 2011 నుండి అనేక అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకోసం సమావేశాలు నిర్వహిస్తూ వస్తున్నారు. అదే తరహాలో ఈరోజు భవిష్యత్తు కార్యచరణ గురించి సలహాలు, సూచనలు అందించడం జరిగింది. కళాశాల సిబ్బంది ఎగ్జిక్యూటివ్ సభ్యులు హాజరు హాజరయ్యారు.

# రైతుల సమస్యలపై తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన

– సీపీఐ పార్టీ, ఏఐకేఎస్ రైతు సంఘం ఆధ్వర్యంలో

– ధాన్యం కొనుగోలు కేంద్రంలో కింటాకి 10 కేజీల తరుగు తీస్తూ రైతులను మోసం చేస్తున్నారు

– కమటం వెంకటేశ్వర్రావు సీపీఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు



**అశ్వాపురం, మే 15, ప్రజాజ్యోతి పత్రిక :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు (కోపరేటివ్ సొసైటీలకు) ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, కింటాకి 10 కేజీలు తరుగు తీస్తున్నారు అని ప్రజల వాపుతున్నారని డిమాండ్ చేస్తూ శుక్రవారం అశ్వాపురం మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ పార్టీ,ఆ×ఖా. రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో లిసిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు లికమటం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పిలుపుమేరకు ఈనెల 14 15 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా ప్రాథమిక వ్యవసాయక సహకార సంఘాలకు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ ధర్నాలు, తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునివ్వడం జరిగిందని. ఈ పిలుపులో భాగంగా. శుక్రవారం అశ్వాపురం మండలంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించకుండా నామినేటెడ్ పాలక మండలాలను నియ మించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని. వెంటనే రాష్ట్రంలోని 908. సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని. నామినేటెడ్ పాలక మండలనీ. నియమించాలని. గత నెలలో రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాన్ని. ఉపసంహరించుకోవాలని. ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి సహకార సంఘంలో 13 మంది సభ్యుల పేర్లను ఇవాళ పాలక పార్టీ కాంగ్రెస్ సభ్యులను అధ్యక్ష డైరెక్టర్ పదవులలో నామినేట్ చేసుకోవాలని చూస్తుందని. అన్ని ప్రాంతాల నుంచి సేకరించాలని లేనియెడల ఇది రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. నామినేటెడ్ వ్యవస్థకు పూర్తిస్థాయి చట్టబద్ధత లేదని రాజ్యాంగంలోని ఆర్టికల్.243,ఎ. ప్రకారం ప్రాథమిక సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించి. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని అలాగే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ఆ ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులకు మేలు చేసే విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం చూడాలని లేనియెడల ప్రజా ఉద్యమాలు చేపడతామని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో. సిపిఐ పార్టీ మండల కార్యదర్శి ఆంతనేని సురేష్,ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్, నెల్లిపాక సొసైటీ వైస్ చైర్మన్, కమటం సురేష్,ఏఐటీయూసీ మండల గౌరవ అధ్యక్షులు, జక్కుల రామచంద్రరావు,సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శిలు, మేలపుర సురేందర్ రెడ్డి, రాయపూడి రాజేష్, కొండపర్తి ప్రసాద్, ముత్తబోయిన వెంకటేశ్వర్లు,ఈనపల్లి పవన్ సాయి, మురళి,జూ×ఆ×ఖా. నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై సంచరిస్తున్న మూగజీవాలు

– వాహనదారులకు పెరుగుతున్న ప్రాణహాని – యజమానులపై చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్



**పాల్వంచ, మే 15, ప్రజాజ్యోతి:** పాల్వంచ పరిధిలోని నాగారం కాలనీ వద్ద జాతీయ రహదారిపై ఆవులు, గేదెలు గుంపులుగా సంచరిస్తుండటం వాహనదారులకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తోంది. వేసవి కాలం కావడంతో పశువులకు మేత, నీటి కోసం పాల వ్యాపారస్తులు మరియు యజమానులు వాటిని రోడ్లపై వదిలేస్తుండటంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ప్రత్యేకంగా జాతీయ రహదారిపై వేగంగా ప్రయాణించే వాహనాలు ఈ మూగజీవాలను ఢీకొనే ప్రమాదం ఎప్పటికప్పుడు పొంచి ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పగటి వేళల్లోనే కాకుండా రాత్రి సమయాల్లో చీకట్లో రోడ్లపై కనిపించని గేదెలు, ఆవుల కారణంగా ప్రమాదాల ముప్పు మరింత పెరుగుతోందని వాహనదారులు చెబుతున్నారు. జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న గ్రామాలకు చెందిన కొందరు తమ పశువులను నిర్లక్ష్యంగా రోడ్లపై వదిలేస్తుండటంతో తరచూ రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. ఇప్పటికే పలుచోట్ల వాహనాలు పశువులను ఢీకొన్న ఘటనలు నమోదవుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పెద్దగా పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు గ్రామ కార్యదర్శులు, పంచాయతీ అధికారులు మరియు పోలీసు శాఖ సంయుక్తంగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. రోడ్లపై పశువులను వదిలే యజమానులకు నోటీసులు జారీ చేసి, అవసరమైతే జరిమానాలు విధించాలని డిమాండ్ చేస్తున్నారు.మూగజీవాల సంచారం వల్ల అమాయకుల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నా బాధ్యులు నిర్లక్ష్య ధోరణి వీడకపోవడం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

# గ్రంధాలయాలు విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు




**టేకులపల్లి,మే15,ప్రజాజ్యోతి:** గ్రంధాలయాలు విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తాయని మండల వెటర్నరీ డాక్టర్ అనిల్ పేర్కొన్నారు.విద్యా వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం గ్రంథాలయ జ్ఞానోత్సవాన్ని నిర్వహించారు. టేకులపల్లి గ్రంథపాలకుడు ఆర్ నాగన్న ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల వెటర్నరీ డాక్టర్ అనిల్ కుమార్ పాల్గొన్ని,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు గ్రంధాలయాలను బాగా ఉపయోగించుకోవాలని కోరారు.గ్రూప్ వన్,గ్రూప్ టు ప్రిపరేషన్ అయ్యే విద్యార్థులకు కాంపిటేటివ్ ప్రిపేర్ అయ్యే విద్యార్థులకు గ్రంథాలయంలో అప్డేట్ పుస్తకాలు పుస్తకాలు ఉన్నాయి. హైదరాబాద్, ఖమ్మం,కొత్తగూడెం వెళ్లకంటే మన ఊరిలోని గ్రంథాలయంలో మనకి కావాల్సిన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి అని ఆయన తెలిపారు.గ్రంథాలయ సేవలను ఉపయోగించుకోవాల్సిం దిగా కోరారు.ఉప సర్పంచ్ వసంతమ్మ మాట్లాడుతూ గ్రంథాలయంలో ప్రతి ఒక్కరు ఉపయోగపడే పుస్తకాలు ఉన్నాయని ముఖ్యంగా పోటీ పరీక్షలకు ప్రిపేరయ్యే విద్యార్థులు గ్రంథాలయంలో మీకు కావాల్సిన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని ఆమె తెలిపారు. గ్రంథాలయానికి తప్పకుండా రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోళ్లలో వేగం పెంచాలి

–రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోండి కలెక్టర్ దేపాక్ తివారి

వికారాబాద్ ప్రతినిధి, మే 15(ప్రజా జ్యోతి): జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దేపాక్ తివారి మిల్లర్లను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ చాంబర్‌లో మిల్లర్లు, అధికారులతో నిర్వహించిన సమీక్ష



సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని తక్షణమే స్వీకరించేందుకు అవసరమైన హమాలిలను సమృద్ధిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా మిల్లింగ్ ప్రక్రియను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం నిల్వలు పేరుకుపోకుండా మిల్లర్లు పరస్పర సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ధాన్యం రవాణా, హమాలి, నిల్వ, మిల్లింగ్ వంటి ప్రతి దశలో ఆలస్యం జరగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులకు చెల్లింపులు త్వరితగతిన వారి ఖాతాల్లో జమ అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్న కలెక్టర్, వరి కొనుగోలు ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి మిల్లులో సంబంధిత అధికారులు పర్యవేక్షణ కొనసాగిస్తారని, మిల్లర్లు తమకు కేటాయించిన లక్ష్యాలను తప్పకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ శాఖ కూడా పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటాచారి, అడిషనల్ ఎస్‌పి రాము నాయక్, డిఆర్డిఎ శ్రీనివాస్, డిఎస్పీలు, పౌర సరఫరాల శాఖ, మార్కెటింగ్ శాఖ అధికారులు మోహన్ కృష్ణ, సుదర్శన్, మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## 2 న ఆదిలాబాద్ కు సిఎం రేవంత్ రెడ్డి రాక

సీయం సభను విజయవంతం చేయండి

ఆదిలాబాద్ నియోజక వర్గం ఇంచార్జీ కంది శ్రీనివాస రెడ్డి

ఆదిలాబాద్ బ్యూరో, మే 15, (ప్రజా జ్యోతి): తెలంగాణ ఆవిర్భావ దినోత్స వం జూన్ 2న తెలంగాణ రా ష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదిలాబాద్ కు రానున్నారని, ఈ సందర్భంగా జరిగే భారీ బ హిరంగ సభలో పాల్గొననున్నా రని,ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివా స రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన తన క్యాంపు కార్యాల యంలో తన సతీమణి కంది మౌనా శ్రీనివాస రెడ్డితో కలిసి మీడియాతో మాట్లాడారు. రెం



డో విడత ఇందిరమ్మ ఇండ్ల కా ర్యక్రమాన్ని ఇక్కడ నుండే మొ దలు పెడతారని అన్నారు. ఆ యనతో పాటు గృహనిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీని వాస రెడ్డి , జిల్లా ఇంచార్జి మం త్రి జూపల్లి కృష్ణారావు ఇతర మంత్రులు హాజరు కానున్నార ని తెలిపారు. పార్టీ నాయకు లు కార్యకర్తలతో పాటు పెద్ద ఎత్తున ప్రజలు ఈ బహిరంగ జభకు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పా ర్టీ నాయకులు కార్యకర్తలు త దితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం కొత్త పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహం

**తెలంగాణ రైజింగ్‌తో త్రీ ట్రిలియన్ ఎకానమీ లక్ష్యం**

**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**

**తొగర్ పల్లిలో కేజేఎస్ యూనిట్-IIకి శ్రీకారం**

**కేజేఎస్ ఫుడ్ ఇండస్ట్రీకి భూమి పూజ చేసిన మంత్రులు శ్రీధర్ బాబు, దామోదర్ రాజనర్సింహ**

**వెనుకబడిన ప్రాంతాల్లో పరిశ్రమలు రావాలి**

**వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ**

**1500 మంది మహిళలకు ఉపాధి**

**టిజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల రెడ్డి**

**సంగారెడ్డి జిల్లాకు కేంద్ర సంస్థలు తీసుకువచ్చాం**

**టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**

ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్: రాష్ట్ర ప్రభుత్వాలు కొత్త పరిశ్రమల స్థాపనకు పూర్తి ప్రోత్సాహాన్నిస్తున్నాయని, తెలంగాణ రైజింగ్‌తో త్రీ ట్రిలియన్ ఎకానమీ కోసం తాము పనిచేస్తు న్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వ్యాఖ్యానించారు. జహీరాబాద్ లాంటి ప్రాంతంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు కోసం తాము కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. శుక్రవారం కొండాపూర్ మండలం తొగర్‌పల్లిలో మంత్రులు శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహలు పర్యటించారు. రూ.650 కోట్ల పెట్టుబడితో 44



ఎకరాల్లో భారీ ఫుడ్ ఇండస్ట్రీ కేజేఎస్ ఇండియా యూనిట్ II కు మంత్రులు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో టిజిఐఐసి చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పాల్గొన్నారు. 1500 మంది స్థానిక మహిళలకు ఉపాధి కల్పనే లక్ష్యంగా కేజేఎస్ యూనిట్–IIకి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతు... తొగర్‌పల్లిలో ఇంత





పెద్ద పరిశ్రమ రావడానికి టిజిఐఐసి చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి కారణమని చెప్పుకొచ్చారు. 1500 మంది మహిళలకు ఈ పరిశ్రమతో ఉపాధి లభిస్తుందని తెలిపారు. ఈ పరిశ్రమ పూర్తిగా కాలుష్య రహితమని అన్నారు. ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి కల్పించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. రాబోయే కాలంలో అంతర్జాతీయ కారిడార్‌లో ఓ ఇండస్ట్రీ నెలకొల్పుతామని వెల్లడించారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అంతర్జాతీయ సదస్సులో పాల్గొని పరిశ్రమల కోసం పెట్టుబడులను ఆకర్శిస్తున్నామని చెప్పుకొచ్చారు. స్థానిక యువతకు ఉపాధే లక్ష్యంగా తాము పనిచేస్తున్నామని తెలిపారు. రాబోయే కాలంలో 2047 నాటికి దేశ జాతీయ ఉత్పత్తిలో 10 శాతం ఉత్పత్తి పెంచేలా తాము పనిచేస్తున్నామని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. అంతకుముందు మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ... ఉమ్మడి రాష్ట్రంలోనే మొదట పరిశ్రమలు సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో ఏర్పడ్డాయని మంత్రి దామోదర రాజనర్సింహ వ్యాఖ్యానించారు. మంత్రి శ్రీధర్‌బాబుకి పరిశ్రమల శాఖ తగినవిధంగా సెట్ అవుతుందని తెలిపారు. మెదక్ ప్రజలు చాలా అదృష్టవంతులని చెప్పుకొచ్చారు. వెనుకబడ్డ ప్రాంతాల్లో పరిశ్రమలు వస్తే ఆ ప్రాంత ప్రజలకు ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమలు ఏర్పాటుచేసి ఉద్యోగ, ఉపాధిని కల్పించే విధంగా కంపెనీలను ఏర్పాటు చేస్తే రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుం దన్నారు.

పరిశ్రమల ఏర్పాటుకు కావాల్సిన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. జిల్లాలో ఇంత పెద్ద పరిశ్రమ ఏర్పాటు చేసిన కేజేఎస్ ఇండియా డైరెక్టర్లు గిరీష్ జైన్, సిపి. రాంకా మంత్రి అభినందించారు. అనంతరం జగ్గారెడ్డి మాట్లాడుతూ... మంత్రి శ్రీధర్ బాబు ఈ పరిశ్రమ ఏర్పాటు కోసం సహకరించారని తెలిపారు. 1500 మంది మహిళలకు ఈ పరిశ్రమతో ఉపాధి లభిస్తుందని అన్నారు. సంగారెడ్డి జిల్లాకు బీహెచ్‌ఈఎల్, ఓడిఎఫ్, బీడీఎల్ లాంటి కేంద్ర సంస్థలను తీసుకువచ్చామని జగ్గారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజేఎస్ డైరెక్టర్లు గిరీష్ జైన్, సిపి. రాంకా, కార్పొరేషన్ చైర్మన్లు నిర్మల జగ్గారెడ్డి, గిరిధర్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు, సురేష్ షెట్కర్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి, టీజీఐఐసి ఎండి శశాంక్, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ పరితోష్ పంకజ్, స్థానిక ప్రజా ప్రతినిధులు, కంపెనీ సిబ్బంది, పాల్గొన్నారు.

## బండి భగీరథ ఫోక్సో కేసు

మొదటిపేజీ తరువాయి..

మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా బాలల సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బాలిక, ఆమె కుటుంబ వివరాలు బయటపెట్టిన వారిపై చర్యలు తీసుకునేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే పలు ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ అకౌంట్లను గుర్తించి సంబంధిత యూఆర్‌ఎల్‌లను ఉన్నతాధికారులకు పంపించారు. ఖాతాలను నిర్వహిస్తున్న వ్యక్తులను గుర్తించి చర్యలు తీసుకునేందుకు రంగంలోకి దిగారు. బాధితురాలి గోప్యతకు భంగం కలిగిస్తే శిక్ష తప్పదంటూ పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. సోషల్ మీడియాలో ఇలాంటి పోస్టులను షేర్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ప్రధాని పొదుపు సూత్రంలో సుప్రీం

మొదటిపేజీ తరువాయి..

వీలును బట్టి ఎలాగైనా పాల్గొనవచ్చని పేర్కొంది. ఈ మేరకు సుప్రీం కోర్టు రిజిస్ట్రీ సర్క్యులర్ జారీ చేసింది. కొత్త ఏర్పాట్ల ప్రకారం.. ఇంధనం పొదుపులో భాగంగా న్యాయమూర్తులు కూడా కార్ పూలింగ్ ను ప్రోత్సహించాలని ఏకగ్రీవంగా తీర్మానించినట్లు సుప్రీం కోర్టు వెల్లడించింది. రోజువారీ కార్యకలాపాలకు ఎటువంటి ఆటంకం లేకుండా చూసుకోవడంతో పాటు ప్రతి రిజిస్ట్రీ లేదా సెక్షన్‌లోని 50 శాతం సిబ్బందికి వారానికి గరిష్ఠంగా రెండు రోజులు వర్క్–ఫ్రం–హోమ్‌కు అనుమతించాలని సూచించింది. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు పెరుగుతుండటంతో ఇంధనాన్ని పొదుపుగా వినియోగించుకోవాలని, అనవసర ఖర్చులు తగ్గించుకోవాలని ప్రధాని మోదీ ఇటీవల పిలుపునిచ్చారు. ఈ క్రమంలో ఇప్పటికే పలువురు ముఖ్యమంత్రులు, ప్రముఖులు భద్రతా శ్రేణిలో వాహనాలను తగ్గించుకుంటున్నారు.

### ముగ్గురు పోలీస్ అధికారుల సస్పెన్షన్

కోల్‌కతా,మే15(ప్రజాజ్యోతి): దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిన ఆర్జీ కర్ మెడికల్ కాలేజీలో విద్యార్థిని అత్యాచారం, హత్య కేసులో విధినిర్వహణల్లో నిర్లక్ష్యం వహించిన ముగ్గురు అధికారులపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి వేటు వేశారు. ఆ ముగ్గురినీ సస్పెండ్ చేస్తున్నట్టు ప్రకటించారు. వీరిలో అప్పటి కోల్‌కతా పోలీస్ కమిషనర్ వినీత్ గోయెల్, అభిషేక్ గుప్తా, మనోజ్ మఖోపాధ్యాయ్ ఉన్నారు. కోల్‌కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ అండ్ హాస్పటల్‌లోని 31 ఏళ్ల పోస్ట్ గ్రాడ్యుయేట్ ట్రైనీ డాక్టర్ 2024 ఆగస్టులో అత్యాచారం, హత్యకు గురైంది. ఈ ఘటన సంచలనమైంది. వైద్యులు, విద్యార్థులు, పౌర సమాజం నిరనసలకు దిగారు. ఈ ఘటనలో నిందితులను శిక్షించి న్యాయం చేయాలని, పనిప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, ఆసుపత్రి అధికారులు, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఈ ఘటనకు బాధ్యత వహించాలని డిమాండ్లు వెల్లువెత్తాయి. సాక్ష్యాలను తారుమారు చేయడం, పోలీసు చర్యలో జరుగుతున్న జ్యాపం, సంస్థాగతమైన నిర్లక్ష్యంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కోర్టు ఆదేశాలతో ఈ కేసును సీబీఐ చేపట్టింది. పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో ఈ ఘటనను బీజేపీ ప్రధానంగా ప్రస్తావించింది. ఆర్జీ కర్ బాధితురాలికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చింది. బాధితురాలి తల్లికి రత్న దేబ్‌నాథ్‌కు పానిహతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి టిక్కెట్ కూడా ఇచ్చింది.

## ధరల పెంపుపై భగ్గుమన్న కాంగ్రెస్


మొదటిపేజీ తరువాయి..

చేసింది. పెట్రోల్, డీజిల్, సీఎన్‌జీ ధరల పెంపును ఇటీవల ముగిసిన అసెంబ్లీ ఎన్నికలకు ముడిపెట్టింది. ఎన్నికలు ముగిసిన వెంటనే మోదీ తన వసూళ్లు ప్రారంభించారంటూ ఆరోపించింది. ఎన్నికల తర్వాత ఇంధన ధరలు పెరుగుతాయన్నది ఊహించినదే అంటూ తృణమూల్ కాంగ్రెస్ దుయ్యబట్టింది. ప్రజలపై భారాన్ని తగ్గించేందుకు పెట్రోల్, డీజిల్‌పై విలువ ఆధారిత పన్ను తగ్గిస్తుందా అంటూ పశ్చిమబెంగాల్‌లో కొత్తగా కొలువుదీరిన భాజపా నేతృత్వంలోని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. కేంద్రం ఇంధన ధరలు పెంచడంపై సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ వ్యంగ్యంగా స్పందించారు. 'మీరు ముందుకుసాగాలంటే.. సైకిల్ ఒక్కటే ఆప్షన్' అని ఎక్స్‌లో పోస్టు పెట్టారు. దీనికి సైకిల్ తొక్కుతూ ఉన్న క్యారికేచర్‌ను పంచుకున్నారు. 'సైకిల్ పైనే ప్రయాణం కొనసాగిస్తామని ఇదివరకే చెప్పాం' అని దానికి ఆయన క్యాప్షన్ పెట్టారు.

## నీట్ పేపర్ లీక్ సూత్రధారి కులకర్ణి

మొదటిపేజీ తరువాయి..

నిందితుడు పేపర్ లీక్ కుట్రకు పాల్పడినట్లు సీబీఐ అధికారులు ఆరోపిస్తున్నారు. మహారాష్ట్రలోని పుణెలో తన నివాసంలో ఎంపిక చేసిన విద్యార్థులకు ప్రత్యేక కోచింగ్ తరగతులను కులకర్ణి నిర్వహించినట్లు సీబీఐ అధికారులు తెలిపారు. మనీషా సహాయంతో పలువురు విద్యార్థులను సమీకరించి వారికి రహస్యంగా కోచింగ్ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నీట్ ప్రశ్నపత్రాలను లీక్ చేసినట్లు ఆరోపించారు. ఈ తరగతుల్లోనే ప్రశ్నలు, సరైన జవాబులను విద్యార్థులకు చెప్పారని అధికారులు



తెలిపారు. ఆ ప్రశ్నలు మే 3న నిర్వహించిన అసలు నీట్ యూజీ 2026 ప్రశ్నపత్రాల్లో వచ్చాయని వెల్లడించారు. దీంతో మే 14న మనీషాను అరెస్టు చేయగా.. తాజాగా కులకర్ణిని అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించి జైపూర్, గురుగ్రామ్, నాసిక్, పుణె, అహల్యానగర్ ప్రాంతాల్లో ఇప్పటివరకు ఏడుగురిని సీబీఐ అరెస్టు చేసింది. వారిలో ఐదుగురిని ఇప్పటికే కోర్టులో హాజరుపర్చగా.. ఏడు రోజులపాటు పోలీసు కస్టడీకి అప్పగించింది. గురువారం అరెస్టయిన మిగిలిన ఇద్దరు నిందితులను ట్రాన్సిట్ రిమాండ్ నిమిత్తం పుణెలోని కోర్టులో హాజరుపరిచారు. తదుపరి విచారణ కోసం ఆ ఇద్దరినీ ఢిల్లీకి తరలించనున్నారు.

## నీట్ పరీక్ష కొత్త షెడ్యూల్ విడుదల

మొదటిపేజీ తరువాయి..

అధికారిక మార్గాల్లో వచ్చే సమాచారాన్నే విశ్వసించాలని విద్యార్థులను ఎన్‌టీఏ కోరింది. హాల్‌టికెట్, ఇతరత్రా వివరాలను త్వరలోనే వెల్లడించనుంది. దేశవ్యాప్తంగా వైద్య కళాశాలల్లో ఎంబీబీఎస్, బీడీఎస్ తదితర కోర్సుల్లో ప్రవేశాల కోసం మే 3వ తేదీన జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష–యూజీని (నీట్–యూజీ) నిర్వహించిన సంగతి తెలిసిందే. దేశంలోని 551 నగరాలు, విదేశాల్లోని 14 నగరాల్లో ఈ పరీక్ష జరిగింది. అయితే, ఈ పరీక్ష ప్రశ్నపత్రాలు కొన్నిచోట్ల లీకయ్యాయని వచ్చిన ఆరోపణల నేపథ్యంలో నాటి పరీక్షను రద్దు చేస్తున్నట్లు ఎన్‌టీఏ ప్రకటించింది. దీంతో దేశవ్యాప్తంగా ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న 23 లక్షల మంది మళ్లీ పరీక్ష రాయాల్సిన పరిస్థితి ఏర్పడింది. కాగా.. రీఎగ్జామినేషన్‌కు మరోసారి దరఖాస్తు చేసుకోనక్కర్లేదని, ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని ఎన్‌టీఏ స్పష్టం చేసింది. ఇదిలాఉండగా.. నీట్ పేపర్ లీక్‌పై సీబీఐ దర్యాప్తు కొనసాగుతోంది. ఇప్పటికే పలువురు కీలక నిందితులను అరెస్ట్ చేసి విచారిస్తున్నారు. రాజస్థాన్‌లోని సికార్‌లో ఈ లీకేజీ వ్యవహారం బయటపడింది. సుమారు 410 ప్రశ్నలతో ఒక గెస్ పేపర్ పరీక్షకు ముందే విద్యార్థులకు అందగా.. అందులోని 120 కెమిస్ట్రీ ప్రశ్నలు పరీక్షలో వచ్చాయనే ఆరోపణలొచ్చాయి. ప్రశ్నల క్రమంతో పాటు ఆప్షన్లు కూడా ఒకే వరుసలో ఉండటంతో లీక్ జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధరించారు. మహారాష్ట్రలోని నాసిక్ నుంచి ప్రశ్నపత్నం లీక్ అయి ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. అక్కడి నుంచి రాజస్థాన్, హరియాణా, జమ్మూకశ్మీర్, కేరళ సహా పలు రాష్ట్రాలకు చేరినట్లు దర్యాప్తులో తేలింది. ఈ పేపర్ కోసం విద్యార్థుల నుంచి రూ.5 లక్షల వరకు వసూలు చేసినట్లు సమాచారం. నీట్ పేపర్ లీక్ వ్యవహారం సంచలనం సృష్టించింది. దాంతో మే 3న నిర్వహించిన పరీక్షను రద్దు చేసి, మళ్లీ జూన్ 21న ఈ పరీక్షను నిర్వహించనున్నట్లు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ శుక్రవారం వెల్లడించింది. ఈ నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మీడియాతో మాట్లాడారు. వచ్చే ఏడాది నుంచి నీట్ పరీక్ష ఆన్‌లైన్‌లో నిర్వహిస్తామని వెల్లడించారు. జూన్ 21న నీట్ రీఎగ్జామ్ తేదీ ఖరారైంది. నీట్ ప్రశ్నపత్రం లీక్ ఆరోపణలపై విచారణకు ఆదేశించాం.

## ఆత్మహత్యలు కావు.. వ్యవస్థలు చేసిన హత్యలు

మొదటిపేజీ తరువాయి..

చేశారు. పరీక్షల కుంభకోణాలు, అవినీతి కారణంగా విద్యార్థుల భవిష్యత్తు నాశనమవుతోందని ఆరోపించారు. సోషల్ మీడియా వేదికగా రాహుల్ గాంధీ పోస్టు పెట్టారు. లఖింపూర్ ఖేరీకి చెందిన 22 ఏళ్ల హృతిక్ మిశ్రా చివరిసారిగా 'నేను ఇకపై పోటీ పరీక్షలు రాయను' అని చెప్పిన మాటలను ప్రస్తావిస్తూ రాహుల్ గాంధీ భావోద్వేగానికి గురయ్యారు. మూడోసారి నీట్ పరీక్ష రాస్తున్న హృతిక్, పరీక్ష రద్దు కావడంతో తీవ్ర మనోవేదనకు గురై ఆత్మహత్య చేసుకున్నాడని పేర్కొన్నారు. అలాగే ఉ నీజీలో కూడా నీట్ పరీక్ష రాసిన మరో విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడని గుర్తుచేశారు. ఈ ఘటనలు కేవలం ఆత్మహత్యలు కావని, అవినీతి వ్యవస్థ చేసిన హత్యలని రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పరీక్ష చేతిలో విద్యార్థులు ఓడిపోలేదు.. అవినీతి వ్యవస్థ చేతిలో బలయ్యారని అన్నారు. 2015 నుంచి 2026 వరకు దేశవ్యాప్తంగా 148 పరీక్షల కుంభకోణాలు వెలుగుచూశాయని ఆయన ఆరోపించారు. వాటిలో 87 పరీక్షలు రద్దయ్యాయని, దాదాపు 9 కోట్ల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రభావితమైందని పేర్కొన్నారు. ఈ 148 కుంభకోణాల్లో కేవలం ఒక్కరికే శిక్ష పడిందని, సీబీఐ 17 కేసులు, ఈడీ 11 కేసులు నమోదు చేసినప్పటికీ ఎవరూ బాధ్యత వహించలేదని విమర్శించారు. ప్రత్యేకంగా నీట్, ఏఐపీఎంటీ మరియు ఇతర వైద్య ప్రవేశ పరీక్షల్లోనే 15 కుంభకోణాలు జరిగాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ వ్యవహారాల్లో బాధ్యులైన అధికారులు, మంత్రులు రాజీనామా చేయకపోవడం అత్యంత సిగ్గుచేటని అన్నారు. కొందరిని తొలగించినట్లు చూపించి, తిరిగి ఉన్నత పదవుల్లో నియమిస్తున్నారని ఆరోపించారు. మోసానికి సహకరించే వారికి బహుమతులు లభిస్తుండగా, పరీక్షలు రాసే పిల్లలు ప్రాణాలు కోల్పోతున్నారు అంటూ కేంద్ర ప్రభుత్వంపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రధాని మోడీని ఉద్దేశించి, మీలో జవాబుదారీతనం మేల్కొనడానికి ఇంకా ఎంతమంది హృతిక్‌లు కావాలని ప్రశ్నించారు. విద్యార్థుల బాధ తన బాధ అని, వారి భవిష్యత్తును దోచుకున్న వారు తప్పకుండా సమాధానం చెప్పాల్సి ఉంటుందని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ఎంత కాలం పట్టినా సరే, ఎవరినీ వదిలిపెట్టం. ఈ యుద్ధాన్ని మనం కలిసి పోరాడదాం.. మనం గెలుస్తాం అంటూ ధైర్యాన్ని ఇచ్చారు.




Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967